ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 232, పేజీలు : 10+6 వెల : 6.50

విద్యార్థులకు ఐబి సిలబస్ 2లో

షెడ్యూలు ప్రకారమే రాష్ట్రంలో ఎన్నికలు: మంత్రి అమర్నాథ్ 6లో

## 33% 'నారీశక్తి'కి
# లోక్‌సభ ఆమోదం



### బిల్లుకు అనుకూలం - 454; వ్యతిరేకం - 2

- కొత్త పార్లమెంటులో పాసైన తొలి చరిత్రాత్మక బిల్లు
- ఎనిమిది గంటలుపైగా సాగిన సుదీర్ఘ చర్చ
- మూడు దశాబ్దాలుపైగా పెండింగ్‌లో మహిళా రిజర్వేషన్
- ఒబిసి కోటా కోసం విపక్షాల పట్టు
- ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరిన అమిత్‌షా
- ఇక రాజ్యసభ ముందుకు బిల్లు
- డీలిమిటేషన్ తర్వాతే 33% రిజర్వేషన్ అమలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** మూడుదశాబ్దాలుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లపై ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగసవరణ బిల్లుకు లోక్‌సభలో మెజార్టీ ఎంపిలు ఆమోదం తెలిపారు. నారిశక్తి వందన్ అధినియం 2023 పేరిట ప్రవేశపెట్టిన ఈబిల్లుపై చర్చలో సుమారు 60మందికిపైగా ఎంపిలు పాల్గొన్నారు. ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం ఈబిల్లును ఆమోదించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాప్రకటించారు. కొత్తపార్లమెంటు భవనంలోజరిగిన మొట్టమొదటి లోక్‌సభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు 454మంది ఎంపిలు అనుకూలంగాను ఇద్దరు మాత్రమే వ్యతిరేకంగాను ఓట్లువేసారు. దీనితో ఈ చరిత్రాత్మక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లయింది. ఈ బిల్లుపై మాన్యువల్ పద్దతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందించారు. ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్‌కుమార్‌సింగ్ సభ్యులందరికీ వివరించారు. బిల్లుకు మద్దతిస్తున్నట్లయితే ఎస్ అని ఆకుపచ్చ స్లిప్‌పై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపురంగు స్లిప్‌పై నో అని రాయాలని చెప్పారు. తర్వాత జరిగిన ఓటింగ్‌లో మొత్తం 454 మంది సభ్యులు బిల్లుకు మద్దతిచ్చారు. ఓటింగ్‌కు కొద్దిసేపటిముందే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోకి వచ్చారు. అంతకుముందు న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌లోక్‌సభలో బిల్లునుప్రవేశపెట్టారు. ఈ బిల్లుతోపాటే రాజ్యాంగసవరణ బిల్లును కూడాప్రవేశపెట్టి మంత్రి బిల్లు ఆవశ్యకతను వివరించారు. ప్రతిపక్షాల పరంగా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా గాంధీ ఈబిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు ఇస్తోందని, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ కలలు నేటికి సాకారం అయ్యాయని చెప్పారు. ఒబిసికేటగిరి మహిళలకు కూడా ఈ రిజర్వేషన్‌లో భాగం చేయాలని డిమాండ్ చేసారు. అంతకుముందు డిఎంకె నుంచి కణిమొజి, ఎన్సీపీనుంచి సుప్రియా సూలే, టిఎంసినుంచి ≫2

## నెరవేరిన రాజీవ్ కల
### - బిల్లుపై సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో బుధవారం చర్చ సాగింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ దీనిపై చర్చను మొదలుపెట్టి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ≫2

## ప్రభుత్వ ఉద్యోగులకు
# జిపిఎస్ అమలు

### పదవీ విరమణ నాటికి ఇంటిస్థలం కేటాయింపు
### రాష్ట్ర కేబినెట్ సంచలన నిర్ణయం
### జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం
### పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం
### బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇంటిస్థలం మంజూరు
### వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు ఓకే
### కురుపాం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే
### వైద్యరంగంలో జీరో వేకెన్సీ పాలసీ అమలు: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సంచలనాత్మక నిర్ణయాలను తీసుకుంది. సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం ఎపి కేబినేట్ ఇంచుమించు 50వరకు అజెండా అంశాలు ప్రధానంగా చర్చించి.పలు తీర్మానాలను ఆమోదించింది.ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎస్ అమలుతో పాటు పలువరాలు,సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన వారికి రూ.50వేలు,మెయిన్స్ ఉత్తీర్ణులైతే రూ.లక్ష వరకు ఇవ్వాలని నిర్ణయించారు.ఇందు కోసం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది.ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం కచ్చితంగా పెన్షన్ అమలు చేసే విధంగా జిపిఎస్‌ను కేబినేట్ ఆమోదించింది.ఈ విధానాన్ని అనుసరించి ఉద్యోగి పదవి విరమణ చేసే నాటికి ఇంటి స్థలం లేని వారికి తప్పనిసరిగా నివేశ స్థలం కేటాయింపును ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుంది.రిటైర్ట్ ఉద్యోగులకు,వారి పిల్లలు కుడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి



వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారు.పిల్లల చదువులు కుడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఉండి ప్రయోజనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలి ≫2

## ఆర్డీఎఫ్, మావోయిస్టులపై
# మరో యేడాది నిషేధం



సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణు

### గుంటూరు, వైజాగ్ జిజిహెచ్‌లలో 350 పోస్టుల భర్తీ
### రాష్ట్ర సమాచార మంత్రి చెల్లుబోయిన వేణు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంవలో ఆర్డీఎఫ్, కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టుపై మరో ఏడాదిపాటు నిషేదాన్ని విధించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్(వేణు) తెలిపారు. క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన,అత్యాధునీక వైద్యసేవలను అందించేందుకు వీలుగా గుంటూరు, విశాఖ ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు, గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టు కార్యక్రమాలను ప్రభుత్వం కంట్రోలు చేసిందన్నారు. ఆ సంస్థ రిక్రూట్‌మెంట్‌లు లేవన్నారు. ఆ పార్టీప్రభావం పూర్తిగా నియంత్రించేందుకు వీలుగా ఈ పార్టీపై నిషేదాన్ని పొడిగించామన్నారు. సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎపి స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) బిల్లుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు.

గుంటూరు,వైజాగ్ జిజిహెచ్‌లో 350 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు.గత ప్రభుత్వం విధానాల కారణంగా వైద్య,ఆరోగ్యసేవ రంగాల్లో సేవలు నిర్వీర్యం అయ్యాయన్నారు.ఆరోగ్యశ్రీతో పాటు పలు ప్రయోజనాలు రోగులకు అందలేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యరంగంలో పలు సంస్కరణలను తెచ్చిందన్నారు. ఇంటికి అతి సమీపంలో వైద్యసేవలను అందిస్తూ విలేజీక్లినిక్‌లు అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అంతే కాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటి ముంగిటకే వైద్య సేవలు మరింత విస్తృతం కానున్నాయన్నారు.53వేల ఉద్యోగాలను వైద్య,ఆరోగ్యశాఖలో ఇప్పటి వరకు ఇచ్చామన్నారు.ఒక్క ఖాళీలేకుండా నిర్ణయం తీసుకున్నామన్నారు.

కాకినాడ బల్క్ డ్రగ్ పార్కును నక్కపల్లిలో ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.కేంద్రం సూచించిన స్థలంలో ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు, ఎపిహైకోర్టులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ఆమోదం మంత్రివర్గంలో లభించిందన్నారు. ఎపి జీఎస్టీ ≫2

## దసరా నుంచే
# 'విశాఖ పాలన'
### స్పష్టం చేసిన సిఎం జగన్
### 'జమిలి'పై కేంద్రానికి మద్దతు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో పరిపాలనా రాజధాని అంశంపై సిఎం జగన్ స్పష్టత నిచ్చారు.దసరా నుంచి కార్యనిర్వహక రాజధాని వ్యవహారాలు అమలులోకి వస్తాయని వెల్లడించారు.ఈ సారి విజయదశమికి వైజాగ్‌నుంచి తన కార్యకలపాలు ఆరంభమవుతాయని తెలిపారు. విశాఖ నుంచి తన విధులు నిర్వహిస్తానని సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఇది ఎప్పుడనే అంశంపై సందిగ్ధత కొనసాగింది. బుధవారం తన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో సిఎం జగన్ మాట్లాడుతూ విశాఖనుంచి దసరానుంచి తన కార్యక్రమాలను నిర్వహిస్తానని స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి విశాఖలో కార్యాలయాల నిర్ధారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.వన్ నేషన్,వన్ ఎలక్షన్‌పై సిఎం జగన్ స్పందిస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రులను ఆదేశించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంపై సిఎం జగన్ మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా చంద్రబాబు అవినీతి స్కాంలపై చర్చిద్దామని స్పష్టం చేసారు.

అసెంబ్లీ సమావేశాలను అందరు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. జమిలీ ఎన్నికలు వచ్చినా పర్వాలేదు. అలాగైనా ఎన్నికలు వచ్చే ఏడాది ఉంటాయోమో, ఆదిశలో కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప,గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచివచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచి చొరవ ≫2




## నేటినుంచి
# అసెంబ్లీ


**విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతాయి.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి అయిదురోజుల పాటు ఈ సమావేశాలు జరుగనున్నాయి.ఈ సమావేశాలు నిర్ణయించాలనే విషయంపై బిఎసి సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ, శాసన మండలి ఉదయం తొమ్మిదిగంటలకే ప్రారంభమవుతాయి. జిపిఎస్‌తో సహా వివిధ కీలక బిల్లులపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.ఇప్పటికే ఈ సమావేశంలో ప్రతిపాదించి,ఆమోదించే అంశాలకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ≫2




## తిరుమలలో మరో
# చిరుత బందీ
### నడకదారిలో మళ్లీ ఎలుగుబంటి సంచారం

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహా స్వామి ఆలయం సమీపంలో బుధవారం ఉదయం మళ్లీ ఓ చిరుత బందీ అయ్యింది. ఇప్పటికే పట్టుబడిన ఐదు చిరుతల్లో రెండింటిని రెండు రోజుల క్రిందట వదలిపెట్టిన విషయం విదితమే. మరో మూడు చిరుతలు తిరుపతి ఎస్వీజూలో ఉన్నాయి. కాగా గత నెలలో తిరుమలకు వస్తున్న ఆరేళ్ల లక్షిత బాలికపై దాడిచేసి, దారుణంగా చంపితినిన ఘటనాస్థలిలోనే ఈ చిరుతను ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు బుధ ≫2

## చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై
# తీర్పు నేటికి వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబును తమకు అయిదురోజుల పాటు విచారించేందుకు తమ కస్టడీకి అప్పగించాలన్న సిఐడి పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 21వ తేది ఉదయం 11.30గంటలకు వెల్లడించనున్నది.ఈ కస్టడీ పిటిషన్‌పై బుధవారం ఎసిబి కోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబు, సిఐడి తరుపు న్యాయవాదులు సుదీర్ఘసమయం పాటు కోర్టులో తమ,తమ వాదనలు విన్పించారు. వాదనలు పూర్తయిన తరువాత తీర్పును గురువారం ప్రకటిస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించి అన్ని కీలకాధారాలున్నాయని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఎసిబి కోర్టులో వాదనలు విన్పించారు.ఈ కేసుతో ప్రమేయంఉన్న ప్రతి ఒక్కరిని మరింత విచారించాల్సి వుంది. ఈకేసులో రికవరీకంటే కుట్ర కోణాన్ని వెలికి తీయడం ముఖ్యం,ఇందుకు చంద్రబాబును కస్టడీలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వివరించారు.చంద్రబాబు తరపున సిద్దార్ద్ లూథ్రా, సిద్దార్ద్ అగర్వాల్‌లు కోర్టులో తమ వాదనలు విన్పించారు. చంద్రబాబును కోర్టులో హాజరు పరిచిన సెప్టెంబరు10న సీఐడీ కస్టడీ కోరలేదన్నారు.మరుసటి రోజు అంటే సెప్టెంబర్11న కస్టడీకి ≫2



చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్, ప్రజ్ఞాన్

## రేపు చందమామకు
# సూర్యోదయం
### మన రోవర్, ల్యాండర్‌లు నిద్ర లేస్తాయా?

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించిన చంద్రయాన్-3 సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనుందా?. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన శివశక్తి పాయింట్ వద్ద మన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మేల్కొంటాయా? అన్నది ఇప్పుడు ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో కీలక ఘట్టంగా మారింది. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగడంతోనే మనం అంతరిక్ష పరిశోధనలో సరికొత్త రికార్డు సాధించాం. ఒక లూనార్ డే అంటే 14 రోజుల పాటు జాబిల్లి దక్షిణ ధ్రువం మీద చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఎంతో విలువైన సమాచారాన్ని అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందజేశాయి. అయితే 14 రోజుల అనంతరం చంద్రునిపై చీకటి రోజు రావడంతో ల్యాండర్, రోవర్‌లను నిద్రావస్థలోకి చేర్చారు. మరో లూనార్‌డే అంటే 15 రోజుల చంద్రుడిపై చీకటి రోజు మరో కొన్ని గంటల్లో ముగియనుంది. శుక్రవారం ఈ ఆసక్తికర సంఘటనల కోసం ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రుని మీద నిద్రపోతున్న చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్‌ను, ప్రజ్ఞాన్ రోవర్‌ను మళ్లీ నిద్ర లేపేందుకు భారత అంతరిక్ష పరిశోశన సంస్థ ప్రయత్నించనుంది. దీనితో సెప్టెంబర్ 22న చంద్రునిపై సూర్యోదయం కోసం భారత శాస్త్రవేత్తలు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. మరో 14 రోజుల పాటు ఈ రెండు అన్నదమ్ముల వంటి పరికరాలు పనిచేస్తే అది ఒక సరికొత్త చరిత్ర కానుందగా, మరింత విలువైన సమాచారాన్ని భూకేంద్రాలకు అందించే అవకాశం ఉంది. అలా కాకుండా ఉంటే చంద్రుని దక్షిణ ధ్రువంపై మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు భారతరాయబారులుగా అక్కడే ఉండిపోతాయి. ≫2



మహిళాబిల్లు లోక్‌సభ ఆమోదం పొందడంతో పాట్నాలో బిజెపి మహిళా మోర్చా కార్యకర్తల ఆనందోత్సాహాలు



మహిళాబిల్లు ఆమోదంతో ఢిల్లీలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సంబరాల దృశ్యం

# లోక్‌సభ ఆమోదం

>> కాకోలిఘోష్ దస్తీదార్, తదితరులు ఈ బిల్లును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మాత్రమే ఇపుడు హడావిడిగా తీసుకువచ్చారని, 2014నుంచి అధికారంలో ఉన్న బిజెపి అప్పుడే ఎందుకు తీసుకురాలేకపోయిందని ప్రశ్నలు సంధించారు. అలాగే ఒబిసి కేటగిరీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ రూపొందించాలని డిమాండ్‌చేసారు. ప్రతిపక్ష మహిళా సభ్యులు సంధించిన విమర్శలకు కేంద్రమంత్రి స్మృతి ఇరాని జవాబిచ్చారు. యుపిఎ ప్రభుత్వం 2010లో ఈ బిల్లును ప్రవేశపెట్టినా విఫలం అయిందని, అయినా మాదే విజయం అని చెపుతుంటారని, ఈ బిల్లు ఎప్పుడు వచ్చినా ఆ బిల్లు మాదేనని కొందరు చెపుతుంటారని స్మృతి ఇరాని పేర్కొన్నారు. కులాలవారీగా కోటా డిమాండ్‌చేసిన కాంగ్రెస్ దేశాన్ని పక్కదోవ పట్టించాలనిచూస్తోందని అన్నారు.

బిల్లుపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా విపక్షాల ప్రశ్నలకు ధీటుగా స్పందించారు. గత ప్రభుత్వాలు అమలుచేయలేనిమహిళా రిజర్వేషన్ తమ ప్రభుత్వం అమలుచేస్తోందని, దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తమ ప్రభుత్వమే మహిళా రిజర్వేషన్, మహిళా సాధికారతకు పాటుపడుతోందని, బహుశా భవిష్యత్తులోకూడా మరే పార్టీ, ప్రభుత్వం కూడా చేయలేని కార్యాచరణ బిజెపి ప్రభుత్వం అమలుచేసిందన్నారు.

ఒబిసి కోటాపై స్పందిస్తూ సాక్షాత్తూ దేశప్రధాని నరేంద్రమోడీయే ఒబీసి అభ్యర్థి అని ఒబిసిలకు ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చినప్రాధాన్యం గతంలో మరే ఇతర పార్టీ కూడా ఇవ్వలేదని విపక్ష విమర్శలను తిప్పికొట్టారు. జెడియు, ఆర్జేడి, ఎస్పీ పార్టీలప్రతినిధులు కేవలం ఓటు బ్యాంకు స్వార్థం కోసమే ఈ బిల్లును తెచ్చారని, 2024 ఎన్నికలనుంచే ఎందుకు అమలుచేయరని ప్రశ్నించారు. మహిళా సంక్షేమపం, సాధికారతపై చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను తక్షణమే అమలులోకి తీసుకురావాలని వారు డిమాండ్‌చేసారు.

# నెరవేరిన రాజీవ్ కల

>> ఈ నారీ శక్తివందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సమర్ధిస్తోంది. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు. కానీ అది రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఆ తర్వాత మాజీ ప్రధాని పివి నరసింహారావు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లును అమల్లోకి తీసుకురాగలిగింది. దానిఫలితమే, స్థానికసంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిథ్యం వహించగలిగారు అని సోనియా గాంధీ తెలిపారు.

ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. అయితే కొన్ని ఆందోళనలు కూడా ఉన్నాయి. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంత కాలం వేచిచూడాలి. ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి. చట్టం సమర్థ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి అని సోనియాగాంధీ కోరారు.

# 'విశాఖ పాలన'

>> చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలుగుతున్నాం, ఉద్యోగుల సూచనలు, వారి తెలిపిన సవరణలకు అనుగుణంగా జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తామన్న పనులు 99శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.

చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు. మీరు చేయాల్సిందల్లా మనం చేసిన, చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన వ్యయంతో తట్టుకోవాలన్నారు. స్కామ్‌ల్లో జైలుకు వెళ్లిన వారి గురించి ప్రజలకు తెలుసునన్నారు. నేరం చేసి, దానికి కుడా రాజకీయ ప్రచారం కోసం వినియోగించుకోవాలని ఆలోచించే వారికి భంగపాటు తప్పదన్నారు.

# సూర్యోదయం

>> **నిద్ర లేచే శక్తి ఉందా?**
ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు మళ్లీ నిద్ర లేచి స్లీప్ మోడ్ నుంచి యాక్టివేట్ అవుతాయా అన్నది ఇప్పటికి ప్రశ్న. అయితే వాటి బ్యాటరీలు పూర్తిగా ఛార్జ్ చేసి ఉన్న కారణంగా అది జరిగే అవకాశం లేకపోలేదని కొందరు శాస్త్రవేత్తలు ఆకాంక్షిస్తున్నారు. బ్యాటరీ కూడా పూర్తిగా ఛార్జ్ చేసి ఉందని చెబుతున్నారు. ఇస్రో అనుకున్నట్లు ల్యాండర్, రోవర్ యాక్టివేట్ అయితే మన శాస్త్రవేత్తలు సృష్టించిన ఇస్రో భూకేంద్రాల పనితీరు ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించక మానదు. ఒకవేళ యాక్టివేట్ కాకుండా ఇవి రెండూ స్లీప్ మోడ్‌లోనే ఉంటే భవిష్యత్తులో అయినా అవి పనిచేసే అవకాశాలు ఉన్నాయా అన్నది మరో ప్రశ్న. చంద్రుడి మీదకు వెళ్లే ఇతర దేశాల రోవర్లు మన ప్రజ్ఞాన్ నుంచి ఏమైనా రహస్య సమాచారాన్ని సేకరిస్తాయా వంటి ప్రశ్నలు కూడా లేకపోలేదు. మొత్తంమీద ప్రస్తుతం చంద్రయాన్-3 పరిశోధన ఇంకా కొనసాగుతుందా, ఆగిపోతుందా అన్న దాని మీద విశేషమైన చర్చలు, నమ్మకాలు కొనసాగుతున్నాయి.

# అసెంబ్లీ

>> ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి . బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్ళస్థలం మంజూరుకు, వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు ఆమోదం, కురపం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయింపు తదితరంశాలపైన ఏపీ వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతుంది. చంద్రబాబుపై వచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఆరోపణలుపైన ఈ సమావేశంలో చర్చిస్తారు. తొలుత ఈ సమావేశాలకు దూరంగా ఉండాలనుకున్న టిడిపి సభ్యులు, సమావేశాలకు హాజరవ్వాలని టిడిపిఎల్‌పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# తీర్పు నేటికి వాయిదా

>> కోరుతూ మెమో ఎలా దాఖలు చేస్తారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. పాత అంశాలతో ఎలా కస్టడీకి అడుగుతున్నారన్నారు. ఈ కేసు న్యాయ స్థానం విచారణలో ఉండగా సీఐడీ అధికారులు రాష్ట్ర పరిధి దాటి ఏ విధంగా మీడియా సమావేశాలు పెడతారని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి ప్రకటించారు.




బుధవారం న్యూఢిల్లీలో జాతీయ మానవహక్కుల సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్
## అధికారిక కార్యక్రమాలు రద్దు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం మంత్రి మండలి సమావేశంలో సిఎం జగన్ కొంత అలసటగా కన్పించారు. అయినప్పటికి ఆయన ఉత్తేజంగా, ఉల్లాసంగా ఉండేందుకు కన్పించారు. అయితే జర్వం తీవ్రం కావడంతో ఆయనను వ్యక్తిగత సహాయక సిబ్బంది వైద్యులను పిలిపించి పరీక్షలు చేయించారు. దీంతో ఆయనకు వైద్యం అందించిన వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సిఎం జగన్‌కు సూచించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన అన్ని అపాయింట్‌మెంట్లును అధికారులు రద్దు చేసారు. ముఖ్యమంత్రి జ్వరం నుంచి కోలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు.

# చిరుత బందీ

>> వారం తెల్లవారుజామున పట్టుకోవడం విశేషం. ఇప్పటికే చిరుతల బారినుండి రక్షణకు కాలినడక భక్తులకు ఊతకర్రలు అందించిన విషయం కూడా తెలిసిందే. అటవీమార్గంలో చిరుత సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో చిరుత బందీ అయింది. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలోనే ఎలుగుబంటి సంచారాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. దీంతో ఇప్పుడు నడకమార్గంలో మళ్లీభక్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పుడు పట్టుబడిన చిరుత లక్షితను చంపిందా? అనే కోణంలో నమూనాలు పరిశీలించనున్నారు.

# యేడాది నిషేధం

>> చట్ట సవరణకు నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రివర్గ నిర్ణయాన్ని అనుసరించి తొమ్మిదిమంది జీవిత ఖైదీలకు క్షమాబిక్షపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. విశాఖలో అయిదు ఎకరాల స్థలంలో భారీ సమావేశ ప్రాంగణ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవినీతి కుంభకోణాలకు సంబంధించి సిఐడి నమోదు చేసిన కేసులు గమనిస్తే ఆయన ప్రజలను ఎంతగా మోసగించారో అర్థమవుతుందన్నారు. విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలనే నిర్ణయం ఎప్పుడో జరిగిందన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 237404
2nd Prize Rs.7000/- 79785
3rd Prize Rs.3500/-
01742 05942 10426 25182 58395
59006 68667 69106 85750 91004
4th Prize Rs.200/-
0779 0959 1543 2226 2475 2739 5210
5897 6105 8141
5th Prize Rs.100/-
0488 1306 1839 3702 4216 5697 6670
7053 7953 8357
6th Prize Rs.50/-
0002 1132 2572 4197 5892 7380 8572
0052 1174 2837 4239 5977 7481 8847
0096 1403 2843 4334 6010 7692 8866
0142 1478 2903 4347 6151 7728 8993
0251 1514 3015 4397 6244 7735 9138
0279 1530 3067 4575 6247 7767 9233
0435 1886 3107 5005 6410 7848 9443
0470 1985 3245 5321 6601 7928 9595
0475 1996 3520 5409 6642 7941 9736
0642 2152 3703 5462 6722 8034 9892
0698 2181 3709 5533 6868 8061
0711 2206 3719 5535 6950 8213
0833 2366 3850 5548 7238 8226
1043 2377 3898 5757 7261 8268
1079 2408 4119 5864 7325 8400

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 486321
2nd Prize Rs.7000/- 84244
3rd Prize Rs.3500/-
04734 09522 23627 33511 39277
48098 75081 81624 92738 95332
4th Prize Rs.200/-
0470 2112 4903 7395 7614 7681 7710
7907 8046 9752
5th Prize Rs.100/-
0289 0621 1193 7337 7594 7602 8390
8603 9761 9895
6th Prize Rs.50/-
0019 1612 3261 4658 6128 7565 8877
0027 1755 3265 4686 6172 7625 8920
0154 2030 3389 4809 6268 7637 9059
0216 2054 3401 5014 6303 7686 9118
0230 2121 3540 5043 6630 7770 9205
0279 2194 3692 5044 6750 7842 9292
0347 2545 3977 5167 6875 7856 9538
0705 2679 4076 5242 6876 8126 9649
0786 2726 4205 5703 7138 8231 9731
0809 2849 4223 5723 7185 8361 9966
1048 3074 4248 5828 7251 8530
1051 3133 4259 5865 7436 8540
1065 3140 4414 5972 7462 8661
1182 3185 4448 5993 7514 8704
1468 3199 4635 6121 7539 8718

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 631953
2nd Prize Rs.7000/- 30309
3rd Prize Rs.3500/-
08962 13221 31763 39351 43983
52844 62092 68989 79117 98538
4th Prize Rs.200/-
0814 0910 1375 1492 1797 1826 3933
5953 6020 9298
5th Prize Rs.100/-
0979 1705 2492 5021 5528 5979 6252
7237 7703 8797
6th Prize Rs.50/-
0007 1895 2773 4198 6001 6979 9040
0017 1958 2853 4364 6076 7214 9126
0049 1981 3141 4385 6133 7302 9166
0434 2189 3142 4408 6141 7335 9281
0469 2243 3157 5102 6148 7374 9291
0548 2340 3255 5195 6195 7607 9595
0669 2428 3367 5305 6307 7755 9682
0681 2491 3424 5450 6366 7823 9689
0686 2498 3722 5479 6401 7883 9918
1347 2530 3764 5500 6526 8449 9939
1467 2531 3776 5622 6536 8610
1670 2571 3782 5712 6677 8852
1811 2598 3825 5884 6789 8995
1854 2753 3862 5937 6900 9013
1877 2766 3879 5949 6951 9017

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 544138
2nd Prize Rs.7000/- 20599
3rd Prize Rs.3500/-
01247 02105 20202 23482 40610
42340 55854 62648 81901 89000
4th Prize Rs.200/-
1267 1310 2325 3394 3624 4203 4671
9035 9089 9853
5th Prize Rs.100/-
0630 0746 1812 2894 3212 4036 4453
5743 7341 9765
6th Prize Rs.50/-
0105 1476 2896 4001 5351 7398 8796
0117 1513 2966 4220 5475 7446 8885
0291 1605 3109 4528 5535 7465 8949
0324 1678 3201 4627 5581 7510 8984
0415 1687 3204 4629 5636 7528 9333
0475 1935 3275 4827 5731 7666 9380
0592 2140 3298 4838 5825 7727 9510
0623 2293 3335 4850 5844 7729 9683
0945 2382 3442 4899 6149 7868 9768
0949 2502 3600 4961 6374 7948 9835
1071 2542 3627 4985 6513 8035
1123 2638 3637 5009 6601 8044
1179 2749 3725 5066 6625 8362
1377 2770 3841 5076 6661 8419
1395 2862 3905 5088 6696 8652

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 767200
2nd Prize Rs.7000/- 00441
3rd Prize Rs.3500/-
12237 15242 27921 45697 53484
62467 72429 75835 94597 95583
4th Prize Rs.200/-
0019 0151 1919 2860 3053 3742 3814
7181 7635 9105
5th Prize Rs.100/-
0528 1438 2379 4136 5238 5466 5733
6625 7322 9666
6th Prize Rs.50/-
0035 1720 3178 4281 6182 7931 8769
0266 1747 3268 4305 6467 7953 8845
0296 1888 3272 4440 6539 7970 8856
0329 1940 3333 4495 6739 8046 9318
0345 1999 3538 4612 6810 8057 9381
0352 2081 3597 4644 6908 8062 9519
0456 2172 3754 4672 7045 8085 9536
0737 2268 3756 4782 7094 8139 9579
0771 2319 3778 4821 7211 8195 9625
0929 2373 3818 5101 7617 8263 9900
1084 2408 3876 5233 7661 8293
1289 2487 3997 5354 7708 8433
1335 2493 4022 5404 7783 8557
1441 2687 4147 5561 7832 8611
1502 2697 4268 5959 7868 8653

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 638162
2nd Prize Rs.7000/- 05631
3rd Prize Rs.3500/-
03977 24759 27894 30122 33106
43359 72091 74418 98810 99378
4th Prize Rs.200/-
0901 5691 6130 6251 7224 8133 8919
9615 9774 9956
5th Prize Rs.100/-
1079 3249 4337 4634 7031 7281 7663
8070 9210 9242
6th Prize Rs.50/-
0108 1181 2913 4647 6442 7788 9056
0267 1330 2925 4710 6509 7869 9180
0300 1549 2946 4757 6526 7884 9275
0498 1592 3187 4837 6636 8008 9334
0567 1671 3374 5056 6680 8219 9498
0635 1853 3477 5125 6819 8324 9644
0660 2123 3490 5450 6824 8469 9651
0681 2150 3508 5747 6845 8569 9697
0848 2234 3695 5754 7090 8663 9762
0858 2285 3853 5878 7138 8667 9854
0933 2356 3886 5949 7311 8668
0941 2636 4019 5957 7328 8696
0964 2672 4238 6062 7422 8750
0980 2802 4355 6137 7448 8857
1114 2877 4403 6415 7711 8936

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 457438
2nd Prize Rs.7000/- 83368
3rd Prize Rs.3500/-
17019 23968 25317 28245 63509
71159 77482 78021 78144 87734
4th Prize Rs.200/-
1243 1583 3108 3895 3951 7182 9064
9431 9490 9691
5th Prize Rs.100/-
0266 3300 3752 3906 5447 6399 7127
7470 8964 9347
6th Prize Rs.50/-
0277 2357 3528 4868 6268 7577 8923
0390 2364 3578 4882 6307 7752 8946
0852 2365 3613 5023 6352 8013 8974
1066 2391 3621 5172 6429 8022 8980
1112 2435 3709 5211 6439 8097 9044
1202 2503 3898 5243 6469 8107 9192
1239 2619 3999 5269 6637 8175 9375
1275 2727 4115 5371 6714 8226 9555
1287 2728 4133 5488 6715 8441 9847
1471 2828 4249 5692 6738 8487 9913
1518 2899 4455 5946 6927 8604
1643 3056 4495 5992 6952 8693
1807 3082 4616 6048 7209 8738
1942 3294 4643 6196 7465 8795
2006 3433 4834 6200 7467 8885

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 351505
2nd Prize Rs.7000/- 75889
3rd Prize Rs.3500/-
02287 02634 20843 26015 42161
55065 55258 75739 87805 96012
4th Prize Rs.200/-
2543 2577 6148 6815 6886 7072 7778
8276 8697 9392
5th Prize Rs.100/-
0493 1231 1375 1883 3297 5544 6040
6792 8111 9289
6th Prize Rs.50/-
0076 1295 2909 4358 6468 7982 9236
0194 1324 3053 4464 6495 8057 9334
0257 1559 3058 4591 6596 8095 9360
0377 1588 3079 4603 6746 8278 9515
0400 1620 3307 4736 6869 8282 9615
0620 1707 3446 4930 6974 8352 9729
0709 1752 3457 5034 7050 8382 9851
0844 1937 3534 5160 7139 8575 9882
0885 2056 3656 5235 7171 8602 9927
0913 2073 3799 5236 7207 8665 9968
0916 2279 3856 5441 7263 8897
0987 2520 3929 5632 7369 8906
1202 2597 4020 5687 7415 8923
1229 2729 4156 6002 7797 9177
1232 2832 4259 6180 7915 9178

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 174329
2nd Prize Rs.7000/- 62148
3rd Prize Rs.3500/-
05380 14096 19250 33418 49801
64460 67572 74748 76392 87201
4th Prize Rs.200/-
0477 2094 2528 2677 3622 4701 5112
6250 8096 9916
5th Prize Rs.100/-
3066 4425 4680 4920 5545 5644 5657
6706 9663 9998
6th Prize Rs.50/-
0005 1346 2730 3942 5289 6874 8474
0029 1423 2955 4206 5378 6991 8591
0074 1701 3075 4249 5625 7028 8902
0249 1710 3175 4276 5705 7155 8955
0274 1829 3327 4288 5775 7421 9191
0379 1847 3366 4320 5819 7444 9397
0390 2281 3374 4474 5844 7525 9516
0443 2334 3438 4517 5883 7640 9595
0530 2372 3544 4673 5907 8097 9616
0658 2403 3615 4699 6124 8160 9866
0685 2419 3692 4704 6225 8182
0941 2456 3754 4864 6275 8374
1255 2604 3865 4992 6295 8376
1260 2654 3889 5154 6645 8403
1292 2676 3910 5208 6735 8466

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 647112
2nd Prize Rs.7000/- 38700
3rd Prize Rs.3500/-
07323 12062 16646 52057 53203
63828 69694 75835 89946 94470
4th Prize Rs.200/-
1489 1561 4741 4909 6354 6507 7415
7601 8600 9206
5th Prize Rs.100/-
1754 2038 4027 4248 4457 4940 5196
5827 6159 8060
6th Prize Rs.50/-
0020 1588 3361 5009 6601 7557 8940
0100 1940 3394 5366 6765 7723 8946
0192 1972 3749 5488 6813 7899 9286
0224 1979 4043 5494 6849 7957 9314
0274 2043 4062 5648 6855 7991 9381
0286 2110 4198 5766 6924 8043 9389
0367 2147 4254 5849 6983 8116 9656
0470 2189 4424 5853 7010 8210 9679
0643 2402 4449 5948 7100 8249 9956
0672 2624 4509 6127 7131 8286 9962
0693 3019 4553 6248 7301 8572
0790 3158 4686 6276 7339 8658
0811 3221 4846 6283 7404 8701
0995 3225 4898 6293 7405 8815
1013 3323 4969 6298 7435 8841

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 863208
2nd Prize Rs.7000/- 96615
3rd Prize Rs.3500/-
17822 28913 39610 41304 52123
52838 63605 63789 85234 85667
4th Prize Rs.200/-
1651 1899 2967 3643 3970 6154 6332
8116 9008 9862
5th Prize Rs.100/-
1313 3602 4239 5002 5134 5796 6836
7931 9468 9735
6th Prize Rs.50/-
0021 1490 2927 5078 6452 7773 8898
0070 1498 3237 5153 6475 7925 9114
0118 1543 3466 5260 6482 8008 9490
0142 1685 3649 5278 6489 8091 9561
0303 1703 3708 5302 6636 8158 9720
0354 1738 3747 5320 6706 8182 9751
0414 2058 3763 5348 6714 8322 9772
0462 2091 3858 5389 6987 8464 9863
0468 2484 3914 5751 7139 8476 9879
0775 2515 3956 6027 7179 8500 9998
0893 2575 4361 6073 7398 8532
1001 2637 4562 6118 7462 8613
1124 2707 4583 6132 7469 8688
1249 2798 4726 6172 7701 8716
1438 2874 4769 6416 7721 8807

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 449967
2nd Prize Rs.7000/- 73763
3rd Prize Rs.3500/-
16363 27204 27985 38415 49698
51904 62296 73512 84541 95661
4th Prize Rs.200/-
1306 2017 3989 4087 5573 6220 8179
8488 9274 9834
5th Prize Rs.100/-
0733 1960 2763 3355 3769 5172 5483
5731 6824 9298
6th Prize Rs.50/-
0127 1079 2986 4435 5905 7758 9165
0172 1209 3088 4579 6133 7860 9170
0247 1766 3103 4739 6199 7865 9194
0452 1854 3240 4772 6205 7893 9325
0525 1911 3467 4873 6266 7930 9650
0571 1963 3569 4992 6268 8049 9718
0613 1976 3745 5079 6272 8150 9733
0655 2083 3836 5081 6336 8268 9805
0718 2233 3866 5274 6445 8308 9866
0883 2600 3978 5543 6546 8373 9914
0921 2613 3992 5589 6563 8379
0936 2620 4299 5675 6587 8566
0944 2645 4311 5685 6728 8972
1041 2780 4359 5722 7040 9133
1050 2819 4426 5806 7416 9155

# జిపిఎస్ అమలు

>> పింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకం. వారందరిస్తున్న సహకారంతోనే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. వారికి మనం అండగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సీపీఎస్‌ను రద్దు చేస్తానని వారికి వాగ్దానం చేసామన్నారు. ఈ విషయంలో ఎంతో కసరత్తు చేసాం. సీపీఎస్‌ను రద్దు చేసామన్నారు. ఇందుకు ప్రత్యామ్నయం జిపిఎస్‌ను తీసుకుని వచ్చామన్నారు. ఈ విధానాన్ని సిపిఎస్ ఉద్యోగసంఘాల నేతల ముందు ఉంచామన్నారు. వారి సూచనలను మేరకు జిపిఎస్‌లో పలు సవరణలు తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ చిరు ఉద్యోగులకు తాము తీసుకున్న ఈ నిర్ణయం వలన చిరుద్యోగులకు మంచి జరుగుతుందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం కేబినేట్‌లో కీలకామోదం లభించింది. 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మంచి జరుగుతుంది. వారి విషయంలో గతంలో పెట్టిన పరిమితులను తీసివేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలో విలీనం చేసారు, ఈ నిర్ణయానికి సంబంధించి కొన్ని సవరణలు చేసారు. సదరు సవరణ బిల్లును మంత్రిమండలి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో సంయుక్త సర్టిఫకేషన్ ఉండేలా చట్టసవరణ, ఇందులో చదువుతున్న విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్, ప్రైవేటు యూనివర్శిటీల్లో కుడా నాణ్యత ఉండేలా చర్యలు, ఈ మార్పు వలన పిల్లలకు మంచి జరుగుతుంది. ఇంతకు ముందు ఉన్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, కొత్తగా ఏర్పాటు చేసే విశ్వవిద్యాలయాలకు ప్రపంచంలోని టాప్ 100 విశ్వవిద్యాలయాలతో టై ఆఫ్ ఉండేలా చట్టసవరణ, దీని వలన జాయింట్ సర్టిఫికేషన్‌కు వీలు కలుగుతుంది. ఇప్పుడు నడుస్తున్న ప్రైవేటు కాలేజీలు యూనివర్శిటీలుగా మారితే వచ్చే అదనపు సీట్లలో 35శాతం సీట్లు కన్వీనర్ కోటాలోకి వస్తాయి. దీని కారణంగా విద్యార్థు మంచి ప్రయోజనం లభిస్తుంది. ఈ బిల్లుకు ఏపీ కేబినేట్ ఆమోద ముద్రవేసింది. కురపం ఇంజినీరింగ్ కాలేజీలో కచ్చితంగా 50శాతం సీట్లు గిరిజనులకు కేటాయించాలనే ప్రతిపాదన, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం మంత్రిమండలిలో ఆమోదం లభించింది. అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు చట్టసవరణకు ఆమోదం లభించింది. భూదాన్, గ్రామదాన్ చట్టసవరణ బిల్లుకు, దేవాదాయ చట్టసవరణకు బిల్లు కేబినేట్ ఆమోదించింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఈ నెల 30 నుంచి ఆరోగ్యశిబిరాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్‌ను అమలు చేయాలని నిర్ణయించారుమన రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు కమ్యూనికేషన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు వీలు చేకూరుతుంది. బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్లస్థలం మంజూరుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు చేయాలని ఎపి మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే దిశలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిమండలి సమావేశంలో సిఎం జగన్ కీలకంగా వ్యాఖ్యానించారు. వైద్యరంగం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా ఖాళీని గుర్తిస్తే వెంటనే భర్తీ చేయాలని నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. విద్యావిధానంలో మనం తీసుకుంటున్న మార్పులు పేద విద్యార్థులకు మంచి జరుగుతుందన్నారు. మంత్రి మండలి సమావేశంలో మరిన్ని బిల్లులకు ఆమోదం లభించింది.



సిఎం జగన్ సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమ దృశ్యం

# విద్యార్థులకు ఐబి సిలబస్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విద్యార్థులకు ఐబీ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. అంతర్జాతీయంగా మన రాష్ట్ర ప్రభుత్వ బడిపిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఐబీ సిలబస్ ప్రవేశంపై ఇప్పటికే మార్గదర్శక ప్రణాళిక తయారీకి సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టే నిర్ణయానికి ఈ రోజు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతర పరిణామాల్లో భాగంగా ఐబీ సంస్థతో సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమం జరిగింది, ఐబీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఏంఓయూ చేసుకుంది. ఎంవోయూపై ఐబీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మాట్ కాస్టెల్లో, ఏపీ మాట కాస్టెల్లో, ఏపీ విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ సంతకాలు చేసారు, సింగపూర్, వాషింగ్టన్ డీసీ, జెనీవా. యూకేల నుంచి వీడియె కాన్ఫరెన్స్‌లో ఐబి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**21-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
షష్ఠి మ.2.14; అనూరాధ మ.3.35
వర్జ్యం రా.9.10-10.46
దుర్ముహూర్తం ఉ.9.59-10.47
మరల మ.2.50-3.38
శుభ సమయం: ఉ.5.00-5.45
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** చెక్కులను అందుకుంటారు. ఆదర్శాలకు ప్రాముఖ్యతనిస్తారు. ఇష్టాగోష్టులు సాగిస్తారు.

**వృషభం:** ఆనందోత్సాహాలతో కాలం గడుపుతారు. పెండింగ్ బిల్స్ మంజూరు. లౌక్యంగా వ్యవహరించి లాభపడతారు.

**మిథునం:** దీర్ఘాలోచనలు సాగిస్తారు. ఫోన్ సంభాషణలు ఎక్కువగా సాగిస్తారు. అనుకూలమైన బదిలీ లభిస్తుంది.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వ్యాపారస్తులకు ఊరట లభిస్తుంది. నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు.

**సింహం:** నలుగురిని కలుపుకుని పనులు సానుకూలపరచుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** జమా ఖర్చులను సరిచూసుకుంటారు. వాహన యోగం. వస్తు భద్రత పట్ల జాగ్రత్త అవసరం.

**తుల:** మీకు ఇష్టం లేని పనుల నుండి తప్పుకుంటారు. చాకచక్యంతో వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. ప్రయోజనాలను పరిరక్షించుకుంటారు.

**ధనుస్సు:** అమ్మకాలకు సంబంధించిన చర్చలు ఊపందుకుంటాయి. రోజువారీ ప్రయాణాల్లో స్వల్ప ఒడుదుడుకులు.

**మకరం:** అందరూ వున్నా మిమ్మల్ని మీరు ఒంటరిగా భావిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా చురుగ్గా ఉంటారు.

**కుంభం:** ఆశించిన రుణాలు అందుకుంటారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం:** వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు. గృహోపకరణాలు అమ్మే వ్యాపారులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భద్రతలో మీకు తోడుగా!

### మాడ వీధుల్లో చిన్నారులు, వృద్ధులకు జియోట్యాగ్

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల వాహనసేవల వీక్షణకు విచ్చేస్తున్న చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం పోలీసుల సహకారంతో పిల్లలు, వృద్ధులకు ప్రత్యేకంగా చేతులకు జియో ట్యాగ్ వేస్తున్నారు. బుధవారం ఉదయం సింహ వాహనసేవలో మాఢవీధిలో ఉన్న పిల్లలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి పిల్లల చేతికి ట్యాగ్ వేసి దానిపై పిల్లల పేర్లు, తల్లిదండ్రుల వివరాలు, ఫోన్‌నంబర్ ఉండేలా చూస్తున్నారు. టిటిడికి పోలీసుసేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వివిధ ప్రదేశాల్లో భక్తులకు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులకు సేవలందిస్తున్నారు. అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు. శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో, రద్దీగా వుండే ప్రదేశాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ట్యాగ్‌లను కడుతున్నారు.

## బిగ్‌బాస్ షోపై తాజా పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** బిగ్‌బాస్ షో నిలుపుదల చేయాలని ఏపీ హైకోర్టులో దాఖలైన తాజా పిటిషన్ డిస్పోజ్ అయింది.ఇదే అంశంపై ఇప్పటికే రెండు పిటిషన్లు దాఖల య్యాయి. బిగ్‌బాస్-7 షోను నిలిపివేయాలని ఏపీ హైకోర్టులో ఈ ఏడాది జూలైలో పిటిషన్ దాఖ లైంది. ఈ పిటిషన్‌పై బిగ్‌బాస్ నిర్వాహకులకు,ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న చలనచిత్ర నటుడు అక్కినేని నాగార్జునకు ఏపీ హైకోర్టు నోటీసులు కుడా జారీ చేసింది.ఇప్పుడు అదే విషయంపై మరో ఫిల్ దాఖలైంది.తాజాగా దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.అయితే ఇప్పటికే దాఖలైన పిటిషన్లతోనే అనుబంధ పిటిషన్‌ను ఫిర్యాదుదారు వేసుకోవచ్చని న్యాయస్థానం సూచించింది.

బిగ్‌బాస్ షో నట్టింట్లో అశ్లీలతను సృష్టిస్తోందని ఆ షోను నిలిపివేయాలని పిటిషన్లు హైకోర్టు విచారణలో ఉన్నాయి.షోకు సంబంధించి ముందస్తుగా వీడియోలను పరిశీలించాలని పిటిషనర్లు కోరారు.సీపీఐ నారాయణ సైతం బిగ్‌బాస్‌షోపై తీవ్ర విమర్శలు చేసారు.ఈ రియాల్టీ షోపై హైకోర్టు కూడా గతంలో కీలకవ్యాఖ్యలు చేసింది. నిర్వహకులకు చురకలు వేసింది. నిర్వహకులకు నోటీసులు

## 'గోవిందకోటి'కి తొలిఅడుగు

### కోటి నామాలు రాసే పుస్తకాలు వితరణ



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంతోబాటు హిందూ సనాతన ధర్మం వ్యాప్తికి 'గోవిందకోటి' రాసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 25ఏళ్లలోపు యువత 'గోవిందకోటి' రాస్తే వారి కుటుంబంలో ఆరుమందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. ఇందుకు అవసరమైన కోటినామాలు రాసే పుస్తకాలను భక్తులకు అందించేందుకు బుధవారం ఉదయం తొలి అడుగు పడింది. తిరుపతిలోని వినాయకసాగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు గోవింద కోటి రాస్తున్నట్లుగా తీర్చిదిద్దారు. ఈ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఇక్కడ గోవిందకోటి నామాలు రాసే పుస్తకాలను భక్తులకు వితరణ చేశారు. అంతే గాక తిరుపతిలోని వినాయకసాగర్‌లో వినాయక మండపం చుట్టూ గోవిందకోటి నామం రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వకండి టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరిగే గరుడసేవకు అలంకరించే గొడుగులను చెన్నై నుండి తిరుమలకు తీసుకువచ్చే సమయంలో గొడుగుల ఊరేగింపులో భక్తులు కానుకలు ఇవ్వరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. బ్రహ్మోత్సవాల సమయంలో ఏటా తమిళనాడు చెన్నై నుండి గొడుగులు హిందూ సంస్థలు తీసుకురావడం పరిపాటి. ఈ గొడుగులు నేటి సాయంత్రం తిరుమలకు చేరుకుంటాయి.

# చంద్రబాబు అరెస్ట్‌ను బిజెపికి ముడి పెట్టడం సరికాదు



ఏలూరు నగరంలోఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును పంపిణీ చేస్తున్న పురందేశ్వరి

### ఆయుష్మాన్ భారత్ ఎపిలో అమలు కాకపోవడం దురదుష్టకరం

### ఏలూరు పర్యటనలో బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శలు

**ప్రభాతవార్త-ఏలూరు:** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడి అరెస్టును బిజెపికి ముడి పెట్టడం సరికాదని, చంద్రబాబు అరెస్టు విధానాన్ని బిజెపి ఆది నుండి ఖండిస్తూనే వుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న మద్యం పాలసీ అక్రమాలపై సిబిఐకి లేఖ రాస్తానన్నారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 73వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా పురందేశ్వరి బుధవారం ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఖండ్రికగూడెం ప్రాంతంలో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్రం అందుబాటులోనికి తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికి వెళ్లినా వైద్య సహాయం పొందవచ్చన్నారు. అలాగే ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. పేదలకు ఉపయోగకరంగా వుండే ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యంలో జరుగుతున్న కుంభకోణాన్ని వెలికితీయాల్సిన అవసరం వుందన్నారు. చంద్రబాబుపై బిజెపి కేసు పెట్టలేదని, అందువల్ల చంద్రబాబు అరెస్టును బిజెపికి ఆపాదించడం సరికాదన్నారు. పొత్తుల విషయం కేంద్ర అధిష్ఠానం దృష్టిలో వుందని, సహజంగా ఎన్నికలకు మూడు నెలల ముందే పొత్తులపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారిస్తుందని, పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి నేతలంతా కట్టుబడి వుంటామని స్పష్టం చేశారు.

ప్రధాని మోడీ జన్మదినం రోజు ప్రారంభించిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారికి లబ్ధి పొందే గొప్ప అవకాశం కలిగిందని, ఇందుకోసం మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రూ.13 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సకాలంలో ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వెళ్లే అనేక ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయడంలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి వుందని, పోలవరం ప్రాజెక్టు కేంద్రానికి అప్పగిస్తే నిర్వాసితులకు న్యాయం జరిగేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నప్పటికీ నివేదికల ఆధారంగా కేంద్రం ఎప్పటికప్పుడు సకాలంలో నిధులు విడుదలచేస్తూనే వుందని వివరించారు. కాగా రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఏలూరు జిల్లాకు వచ్చిన పురందేశ్వరికి కలపర్రు టోల్‌ప్లాజా వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మహిళా మోర్చారాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లాధ్యక్షుడు విక్రమ్ కిషోర్‌లతో పాటు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# కోడికత్తికేసు: ఎన్ఐఎ కోర్టులో వాదోపవాదాలు

## తదుపరి విచారణ 29కి వాయిదా



**జగదాంబ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** విశాఖపట్నంలోని ఎన్ఐఎ -ఎడిజె కోర్టులో బుధవారం కోడికత్తి కేసుపై విచారణ జరిగింది. విచాణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. అనంతరం జనుపల్లి శ్రీనివాసరావు వేసిన బెయిల్ పిటీషన్‌పై నేడు అనగా గురువారం వాదనలు వింటామని జడ్జి చెప్పినట్టు.. నిందితుడి తరుపు న్యాయవాది సలీం తెలిపారు. విచారణ అనంతరం నిందితుడు శ్రీనివాసరావు తరుపు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ 'కోడికత్తికేసు విచారణను ఈనెల29కి వాయిదా వేశారు. శ్రీనివాస్ బెయిల్ పిటిషన్‌పై జడ్జినేడు వాదనలువింటా మన్నారు. సిఎం జగన్ ఖచ్చితంగా కోర్టుకుహాజరుకావాలనీ, విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజు వైఎస్సార్సీపి నాయకులపై కూడా కేసునమోదయ్యిందన్నారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదన్నారు. న్యాయవాదిగా వైఎస్సార్సీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలనీ డిమాండ్ చేస్తున్నాననిస్పష్టం చేసారు. శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరినట్టు చెప్పారు. ప్రతివాదిగా ఉన్న ఎం జగన్‌నేరుగా కోర్టుకుహాజరుకాలేనంటున్నారని తెలపడంతో వీడియో మోడ్ ద్వారా విచారించాలని కోర్టును అభ్యర్థించానని న్యాయవాది సలీం అన్నారు.

**దళిత సంఘాల ఆగ్రహం:**

కోడికత్తికేసులో నిందితుడు దళితుడు కావడం వల్లఇబ్బంది పెడుతున్నారని దళిత సంఘం నేత బూసి వెంకటరావు అన్నారు. సుమారు ఐదు ఏల్లనుంచి కోర్టుకుహాజరుకావడానికి జగన్ తాత్సరం చేస్తున్నారన్నారు. మాకు న్యాయస్థానాలు మీద పర్తి నమ్మకం ఉందనీ, జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# వలంటీర్లు దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు

## రెండు వ్యవస్థలు రెండు కళ్లు: జగనన్నకు చెబుతాంలో ఎంఎల్ఎ



జగనన్నకు చెబుతాం కార్యక్రమాల్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** వాలంటీర్లు నాకు కనిపించే దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు ప్రభుత్వానికి రెండు వ్యవస్థలు రెండు కళ్లు అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు.జగనన్న పాలన వినూత్న పథకాలతో సంస్కరణలతో ముందుకు నడిపిస్తున్నానన్నారు.ప్రజల సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారానికి అధికారులతో 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారన్నారు.ఈ సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు తన కంటికి దేవుళ్లుగా కనబడుతున్నారని సచివాలయ ఉద్యోగులు వర ప్రసాదంగా భావిస్తున్నామని కరోనా కష్టకాలంలో వారందించిన సేవలు ఎలా అభివర్ణించేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంశల వర్షం కురిపించారు.

**క్షేత్ర స్థాయిలో పరిశీలనకే జగనన్నకు చెబుతాం:**

నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజల ఇళ్లకు ఆర్థిక సంపదను పంపిణీ చేసామని అలాగే ఇంకా ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోవటానికి క్షేత్ర స్థాయిలో ప్రజలు ఏం కోరుకుంటున్నారు.,తెలుసుకొని అక్కడికక్కడే వివరాలున మోదు చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు మండల స్థాయిలో సమస్యలకు సంబంధించి తెలుసుకొని పరిష్కరించేందుకు చక్కటి వేదికను జగనన్న ఏర్పాటు చేసారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 1902 కాల్ సెంట ర్లను సిఎం ఏర్పాటుచేసి ప్రజలకు న్యాయం అందుబాటులో ఉంచారన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం జగనన్న అనునిత్యం శ్రమిస్తున్నారని అందులో భాగంగానే గ్రామ సచివాలయాలు వాలటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి పేద ప్రజలపై తనకున్న ప్రేమను చాటుకున్నారని వివరించారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు మరువలేనిదని వాలంటీర్లు సేవలు మరువరానిదన్నారు. సచివాలయ సిబ్బంది కూడా ప్రజలతో ప్రేమగా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూరని మునుముందు కూడా వారు ఎంతో ప్రజా సేవ చేయాలని ప్రజా సేవ చేయటం ద్వారా మీరు మీకుటుంబసభ్యులు చల్లగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, ముత్యాల పార్థసారధి, నాని, కొల్లూరు హరి నాయుడు ఆర్‌డిఓ కె.యస్‌రామారావు,మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు శ్రీకాళహస్తి ఎంపిడిఓరపీఖాన్,రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

# ఇస్రోకు దండిగా నిధులిచ్చి ప్రోత్సాహించాలి :ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక బ్లాక్‌బస్టర్ సినిమా నిర్మాణానికయ్యే బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుతో చంద్రయాన్ 3 ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టి అంతరిక్షప్రయోగాల్లో భారత కీర్తి పతాకాన్ని ఎగరేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కు దండిగా నిధులు కేటాయించి ప్రోత్సాహించాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. భారత అంతరిక్షయాత్రలో మహోజ్వల ఘట్టం-చంద్రయాన్ విజయం అన్న అంశంపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతీ ఒక్కరూ అభినందనీయమన్నారు. భారత అంతరిక్ష కార్యక్రమాల కోసం కేవలం రెండు బిలియన్ డాలర్ల బడ్జెట్ మాత్రమే ఉందన్నారు. అదే అమెరికాకు చెందిన నాసాకు 62 బిలియన్ డాలర్ల బడ్జెట్ ఉందన్నారు. అంటే ఇస్రో బడ్జెట్ కంటే అది 31 రెట్లు అధికమన్నారు. అంతరిక్ష ప్రయోగాల బడ్జెట్‌కు కోతలాని ఆయన ప్రశ్నించారు.భారత అంతరిక్ష ప్రయోగాలలో అంగారక గ్రహంపై పరిశోధనల కోసం ఇస్రో చేపట్టిన మంగళయాన్ మిషన్ అత్యంత తక్కువ వ్యయంతో పూర్తయిందన్నారు. ఇంత తక్కువ వ్యయంతోనే ప్రపంచం అబ్బురపడే అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్న ఇస్రోకు దండిగా నిధులు సమకూర్చితే ఇంకా ఎలాంటి అద్భుతాలు సృష్టించగలదో నిరూపిస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలకు కేటాయించిన మొత్తంలో 8శాతం కోత పెట్టడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వైజ్ఞానిక మేధను చెరబట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీది విజయసాయి రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకమంది సైంటిస్టులను వేధింపులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల రంగంలో దేశం ఆశించింత పురోగతిని సాధించలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఆవిష్కరణలకు పేటెంట్లు తెస్తే డబ్బే డబ్బు అని ఆయన చెప్పారు. 1962నుంచి అంతరిక్ష పరిశోధలను తమ పార్టీ ఎంతో ప్రోత్సాహించిందని కాంగ్రెస్ చెబుతుంటే 2014 నుంచి మేము అందించిన సహకారంతోనే ఇస్రో ఇన్ని ఘన విజయాలు సాధించిందని బిజెపి చెప్పుకుంటోందన్నారు. వీళ్లద్దరి మధ్య అనేక వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికినట్లు చెప్పుకునే ముఖ్యమైన మూడో వ్యక్తి ఉన్నారని, ఆయన ఎపి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడని ఆయన వ్యాఖ్యానించారు. ఐటీ విప్లవం తీసుకువచ్చానని, కంప్యూటర్, సెల్‌ఫోన్‌ను తానే కనిపెట్టానని ఆయన ఇప్పటికే వందల సార్లు ప్రకటించుకున్నారన్నారు. ఆయన ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా ఆ పేటెంట్‌లను వినియోగించుకుంటున్న ఐటీ కంపెనీలు, కంప్యూటర్ తయారీ కంపెనీలు, సెల్‌ఫోన్ కంపెనీల నుంచి వేల కోట్ల రూపాయల రాయల్టీ కింద రాబట్టవచ్చని ఆయన కేంద్రానికి సూచించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఎక్కడున్నామని ఒక్కసారి అవలోకన చేసుకోవాలని అన్నారు. ఇస్రో స్థాపనకు కేవలం నాలుగేళ్ల ముందు ఏర్పాటైన నాసా ఇప్పటివరకు వేయికి పైగా అంతరిక్ష ప్రయోగాలు చేపడితే ఇస్రో కేవలం 200 మిషన్లు మాత్రమే పూర్తి చేయగలిగిందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే మనం మరిన్ని మిషన్లు చేపట్టాలని అప్పుడే అంతరిక్ష వాణిజ్యంలో మన దేశం ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. అంతరిక్ష వైజాఞనిక రంగంలో వలసలు నిలవరించాలన్నారు. దేశీయంగా పెరుగుతున్న అంతరిక్ష కార్యక్రమాల అవసరాలకు తగినట్లుగా మానవ వనరులను సమకూర్చుకోవాలంటే ఇలాంటి సంస్థలు దేశంలో మరిన్నింటిని స్థాపించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. దేశంలో ఉద్యోగ అవకాశాలు లేక ప్రతీ ఏటా వేలాది మంది ఇంజనీర్లు, సైంటిస్టులు పలు దేశాలకు వలసపోతున్నారన్నారు. వందలాది మంది ఐఐటి గ్రాడ్యుయేట్లు ఉద్యోగావకాశాలు కోసం అమెరికా వంటి దేశాలకు వలస పోతున్నారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ వలసలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆయన ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.




# సింహవాహనంపై 'యోగనరసింహుడు'

**తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి కన్నుల పండువగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం ఉదయం దేవదేవుడు అనంతతేజోమూర్తిగా యోగనరసింహుడి అలంకారంలో మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతులందుకున్న మలయప్ప ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులను కరుణించారు. సింహవాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు.

సింహం పరాక్రమానికి,ధైర్యానికి,తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహరూప దర్శనంతో అనేకశక్తులు చైతన్యవంతులవుతాయి. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహ కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు.

## ముత్యపుపందిరిపై కాళీయమర్దన కృష్ణుడు



**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకృష్ణుని అవతారమే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఏడుకొండల్లో ఆవిర్భవించిన స్వామిచల్లని దేవుడు. భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. తిరుమలలో స్వామివారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం రాత్రి మలయప్పస్వామి కాళీయమర్దన కృష్ణుడి అలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించారు. ముత్యాలు విలువైనవి.చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, సివిఎస్ఒ నరసింహ కిశోర్ పాల్గొన్నారు.

## తామర,తులసి గింజలతో స్నపన తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం మధ్యాహ్నం గోవిందుని ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. ఆలయంలోపల రంగ నాయకుల మండపంలో వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు, జీయంగార్లు ఉత్సవమూర్తులకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూప దీపనైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు సుగంధద్రవ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు వేదోక్తంగా జరిపించారు. అనంతరం రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలు, తామర, తులసి గింజల మాలలు ఉత్సవర్లకు అలంకరింప జేశారు. తమిళనాడు తిరుపూర్‌కు చెందిన రాజేందర్ ఈ మాలలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

### నేటి సాయంత్రం నుండి ఘాట్‌లో ద్విచక్రవాహనాలు బంద్

**తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శుక్రవారం రాత్రికి (రేపు)అత్యంత ప్రధానమైన గరుడసేవ నిర్వహిస్తారు.ఈ గరుడవాహనసేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి. ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నారు. గరుడసేవ రేపు రాత్రి జరగనుంది. ఈ ఏడాది గరుడసేవ రాత్రి 7గంటలకే ప్రారంభమవుతుంది. గరుడసేవను దృష్టిలో వుంచుకుని సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం కల్పించడంతోబాటు గరుడసేవ వీక్షించేలా చూస్తున్నారు. ఇందు కోసం గురువారం సాయంత్రం 6గంటల నుండి శనివారం ఉదయం 6గంటల వరకు తిరుమల- తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలను టిటిడి పూర్తిగా రద్దు చేసింది. ఎప్పటి లాగే భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. పెరటాసి మాసం కావడంతో... శుక్రవారం రాత్రికి గరుడసేవరోజు భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు, అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదనపు లడ్డూలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (A1) విభాగం
నం. 03/NPAI/2023/Vol-I/2023-24/DB-AEE ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 16.09.2023
పనిపేరు : విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్‌లో కొండకారికం మరియు గున్కలాం లే అవుట్‌ల వద్ద NPI ప్రోగ్రాం క్రింద గృహాల నిర్మాణ ఆరంభ పనులను, ప్రాధాన్య ప్రాతిపదికపై అభివృద్ధి, లే అవుట్‌లలో అదనపు మౌలిక పనులు మరియు మరమ్మతుల ఏర్పాటు. అంచనా విలువ : రూ.13,84,361/-. స్వీకరణకు చివరి తేది: 25.09.2023 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలకు http://tender.apeprocurement.gov.in ను 16.09.2023 మ.2.00గం. ఆపైన దర్శించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH) విజయనగరం.
DIPR.No. 10980/CL/Advt/1/1/2022-23 తేదీ: 20.09.2023

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
"e" Procurement Short Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023
Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023
Number of Works : 03, Value of Works : Rs.9.16 Crores
Tender Opening Dt: 20.09.2023, Closing Date : 29.09.2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I) Cell No.: 98483 08824.
For Commissioner

వార్త


మనసులో మాలిన్యం ఉన్నప్పుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం.

- యూంగ్

# 'నారీశక్తి'కి వందనం!

సామాజికంగా సమగ్రాభివృద్ధి సాధనకు రాజకీయ అధికారమే ఎంతో కీలకమని భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో స్పష్టం చేశారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళాశక్తిని రాజకీయ అధికారంవైపు ఎదగకుండా అడ్డుకోవడానికి కారణం పురుషాధిక్య భావజాలం అనేది వాస్తవం. ఎట్టకేలకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళాలోకం ఆకాంక్షను నెరవేరుస్తూ లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధి నియమ్' బిల్లును కేంద్రప్రభుత్వం మంగళ వారం లోక్‌సభలో ప్రవేశపెట్టి బుధవారం చర్చ అనంతరం ఆమోదింపచేసింది. బిల్లుకు వ్యతిరేకంగా కేవలం రెండు ఓట్లు మాత్రమే రాగా, అనుకూలంగా 454 ఓట్లు వచ్చాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో రెండోరోజు పార్లమెంటు నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలిరోజే కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషనకు సంబంధించి రాజ్యాంగం (128వ సవరణ బిల్లును 2023 దిగువసభలో ప్రవేశపెట్టారు. అంతకంటే ముందు సోమవారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్ర వేశారు. బిల్లుపై బుధవారం నుండి చర్చ ప్రారంభమైంది. గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటు నూతన భవనంలో లోక్‌సభ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లుగా ఇది రికార్డుకెక్కింది. పదిహేనేళ్లపాటు అమలులో ఉండే ఈ రిజర్వేషన్‌లో వెంటనే కాకుండా 2026లో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) తర్వాత అమలులోకి తేవాలని నిర్ణయించారు. అది పూర్తయి రిజర్వేషన్ అమలులోకి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అన్ని ఆటంకాలు దాటుకొని చట్ట ప్రకారం ఆమోదముద్రలు పడితే 2029లో పార్లమెంటులో ఈ రిజర్వేషన్ చట్టప్రకారం కోటా అమలు అయ్యే అవకాశం ఉంది. అయితే 2026 డీలిమిటేషన్ పూర్తయితే ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశాలున్నాయి. అయితే 2024 ఎన్నికల నుండే ఈ బిల్లును అమలు చేయాలని బుధవారం లోక్‌సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ అధికారాల్లో సగంపాలు ఇవ్వాలనే డిమాండ్ ఏనాటినుంచో ఉంది. అనేక చర్చలు, సుదీర్ఘ అధ్యయనాల తర్వాత 1996లో మొట్టమొదటిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లు పార్ల మెంటు ముందుకు వచ్చింది. దాదాపు రెండున్నర దశాబ్దాలకుపైగా అది రకరకాల ఆటంకాలను ఎదు ర్కొంటూ వ్యూహాలు, ప్రతివ్యూహాలతో అటకెక్కించారనే చెప్పొచ్చు. కొన్నిపార్టీలు ఈ రిజర్వేషన్లపై ప్రత్యక్షంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తుంటే మరికొన్ని పైకి మద్దతు తెలుపుతున్నట్లు చెబుతున్నా లోపాయికారీగా మోకాలడ్డుతూనే ఉన్నాయి. దేవగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి 11వ లోక్‌సభలో ఆ తర్వాత 1998 డిసెంబరులో అటల్‌బిహారీ వాజ్‌పేయి హయాంలో 12వ లోక్‌సభలో అనంతరం 1999 డిసెంబరులో వాజ్‌పేయి హయాంలోనే 13వ లోక్‌సభలో చర్చకు తెచ్చారు. 2008 మన్మోహన్ సింగ్ కాలంలో రాజ్యసభ ముం దుకువచ్చింది. తర్వాత దాన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. అయితే ఈ పాత బిల్లుకు 2014 లోనే కాలం చెల్లిందని న్యాయశాఖామంత్రి అర్జున్ మేఘ్వాల్ చెప్తున్నారు. దీన్ని విపక్ష సభ్యులు వ్యతిరేకించారు. ఆ వాదనను తోసిపుచ్చుతూ అందుకే ఇప్పుడు కొత్తగా 128వ రాజ్యాంగ సవరణ బిల్లు 2023ను కొత్త పేరుతో లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లు న్యాయశాఖమంత్రి వెల్ల డించారు. ఈబిల్లు చట్టరూపం దాలిస్తే ప్రస్తుతం 543 మంది సభ్యులున్న లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం 181కి చేరుతుంది. మూడింటరెండొంతులు మెజార్టీ స్పష్టంగా ఉన్నా ఇంతకాలం ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆ బిల్లువైపు చూడలేదనే చెప్పొచ్చు. మేనిఫెస్టోలో కూడా మహిళా రిజ ర్వేషన్ అమలు చేస్తామని కేంద్రపెద్దలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు.ఎట్టకేలకు ఇన్నాళ్లకు ఈ బిల్లును గట్టెక్కిం చేందుకు మోడీ ప్రభుత్వం నడుం కట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. వాస్తవంగా భారత దేశ ఎన్నికల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం క్రమక్రమంగా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతున్నది. మొన్న 2019 లోక్‌సభ ఎన్నికల్లో 67.2శాతం పురుష ఓటర్లు పోలింగ్‌లో పాల్గొ నగా మహిళలు దాదాపు అదే స్థాయిలో (67శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది.మహిళా ఓటర్లు నిర్ణయాత్మక పాత్రలో ఉన్నారనే విషయం ఎన్నో రాష్ట్రాల ఎన్నికల్లో స్పష్టమైంది. ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ 2016 తమిళనాడు ఎన్నికల్లో జయలలిత గెలవడానికి మహిళా ఓటర్లు మూలం. 2019సంవత్సరానికి ముందు దాదాపు మూడింటరెండు వంతులు రాష్ట్రాల్లో పురుషులకన్నా మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2019 నాటికి స్త్రీ పురుషులు సరిసమానంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇలామహిళల ఓటింగ్ శాతం యేడాదియేడాదికి పెరుగుతున్నా పదవుల విషయంలో మాత్రం పురోగతిలేదనే చెప్పొచ్చు. ఓట్ల శాతంలో నాలుగోవంతుకు కూడా చేరుకోలేదు. ఏదిఏమైనా ఈ మహిళా బిల్లు పూర్తిగా అమలులోకి వస్తే విధానాల రూపకల్ప నలోనూ నారీశక్తి భాగస్వామ్యానికి ప్రాధాన్యత లభిస్తుంది. ఈబిల్లును గతంలోలాగా కుంటిసాకులతో అటకెక్కించకుండా అన్నిపార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలిపి పట్టాలెక్కించాలి.

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

గురువు లేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనషి సమానం.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మహిళా బిల్లు ఆమోదం!

చట్టసభల్లో మహిళలకు 33శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు ఉద్దేశించిన రిజర్వేషన్ బిల్లుడ్రాఫ్టని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం అభినందనీయం. ఇక పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడమే తరువాయి. ఏళ్లనాటి కలనిజం కాబోతుందని ఆలోచించడానికి ధైర్యం చాలడం లేదు. ఎందుకంటే ఇదే రకం తంతు 26 ఏళ్లగా మళ్లీమళ్లీ జరుగుతూవచ్చింది. కాబట్టి బిల్లు అన్ని అవరోధాలను దాటి చట్టంగా రూపుదిద్దుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకథ విన్నప్పుడల్లా ఉట్టిమీద చేపల కూర కథ గుర్తుకు వస్తుంది. ఇంట్లో అందరూ పక్కా శాఖాహారులే. అయితే ఉట్టి మీద చేపలకూర మాయం అవుతుంది.ఎలానో అంతు పట్టదు. ఇదీ అంతే. పార్లమెంట్‌లో బిల్లు పాస్ కావడానికి అవసరమైన సంఖ్యాబలం ఎప్పుడూ ఉంటుంది. బలమైన అధికార, ప్రతిపక్షాలు ఇరువైపులా బిల్లుపట్ల సానుకూలంగా ఉంటాయి. కానీ ఒక్కసారి కూడా పాస్‌కాదు. 2010లోమాత్రం రాజ్యసభలో పాస్‌అయినా లోక్‌సభ మొహంచూడలేకపోయింది. వాస్తవానికి గట్టిగా అనుకుంటే ఇట్టే అమలులోకి రావాల్సిన చట్టం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చట్టం చుట్టంకాదు

స్కిల్ ఆర్థికనేరం రుజువైనందున ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు జైలు జీవితం గడుపుతున్నారు. తప్పు చేసిన వారుఎప్పటికైనా శిక్షనుఅనుభవించక తప్పదు.పదేపదే మేము అధికారంలోకి వస్తేఎవ్వరినీ వదలమంటూ వీధిరౌడీల్లా పరుష పదజాలం ఉపయోగిస్తూ, శాంతికి భంగం కలిగించే విధంగా ప్రజలను రెచ్చగొడుతూ,మాట్లాడే ఈ ద్వయం ప్లస్, రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్రం రెండుగా విడిపోయి చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పుడు జనాలునమ్మకంతో జగనన్నకు పట్టం కట్టారు. 40కిపైగా సంక్షేమ పథకాలతో పాలనను పరుగులు తీయిస్తూ ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా ఉన్నారు. వచ్చేఎన్నికల్లో కూడా సిఎం కావడం తథ్యం.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### బెల్టు షాపులను నియంత్రించాలి

రాష్ట్రంలోప్రతిగ్రామంలో మరీముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్యనే ప్రతి వైన్‌షాపులకు రెండు లక్షల రూపాయలను టెండర్ వేసిపొందడం జరిగింది. బెల్ట్‌షాపుల వలన వైన్స్ షాపులు గిరాకీతగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఉండే విధంగా బెల్ట్‌షాపులను రద్దు చేయాలి.

-ఆర్. రవీందర్, జనగాం

### ప్రపంచశాంతిని కోరుకోవాలి

శాంతి ఉన్న ప్రదేశం సకల సౌభాగ్యాలతో విలసిల్లుతుంటుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపైన అనేకసార్లు భారత దేశం తనవాణిగా వినిపించింది. వినిపిస్తూనే ఉంది. శతాబ్దాల కాలంక్రితం అలెగ్జాండర్‌లా దేశాలపైదండెత్తి సామ్రాజ్య విస్తరణ చేయాలనుకునే సంస్కృతి నుండి దేశాలు బయటపడ్డా ఇప్పటికీ చైనా, పాకిస్థాన్ లాంటి దేశాలు కక్షపూరిత ధోరణి కావచ్చు. ఐక్యరాజ్యసమితి ద్వారా అనేక మార్గదర్శ కాలు రూపొందించబడినా అగ్రరాజ్యాల బేఖాతరువలన అవి పూర్తిగాఅమలుకు నోచుకోవడంలేదు.ప్రస్తుతం ఆక్రమణ ధోరణి కంటే ఆధిపత్య ధోరణికి ప్రాధాన్యత పెరిగిపోయింది.చంద్రయానం, సూర్య యానంఅంటూ అంతరిక్షంలోకి దూసుకుపోతున్న ఈ కాలంలో కూడా సంకుచితమైన ఆలోచనలతో ప్రగతి నిరోధకంగా తయారైన యుద్ధకాంక్షకుగాని,ఉగ్రవాద చర్యలకు గాని పూనుకోకుండా శాంతిసంక్షేమంకోసంప్రజలందరూప్రపంచశాంతిని కోరుకోవాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఉపాధ్యాయులకు స్కూళ్లో తంబ్ వేయడం లేకపోతే ప్లాట్లు అమ్ముకోవడానికో, బీమాచేసుకోవడానికో వారంతా వెళ్లిపోతారంటూఉపాధ్యాయులపట్లఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాలతో మరింత ప్రమాదమని, స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించినా మెచ్చుకోరని, సిఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రం వాళ్ల దృష్టిలో పిచ్చోడని,మంచిని గమనించకపోతే ఎలాఅని, ఇంత అన్యాయంగా టీచర్లు ఉంటే ఎలాఅని, సమాజం ఎప్పుడు బాగుపడుతుందని టీచర్ల పిల్లలను మాత్రం ప్రైవేట్ స్కూల్‌లో చేర్పిస్తారని అన్నారు. మీడియాలో ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి వెంటనే ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కాలికేయుల పాలన పోవాలి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్రరాష్ట్రం వంటి తెలుగు రాష్ట్రాలను ఏలిన ఏముఖ్యమంత్రి కూడా పదవిలో లేనప్పుడు జైలుకెళ్లలేదు.అప్పటి పాలకులు ప్రతిపక్ష నాయకులను సమాన స్థాయిలో గౌరవించేవారు. నేటి విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత కక్షలో భాగంగా తాను 16 నెలలు రిమాండ్ ఖైదీగాజైలులో ఉన్నందున అదేతరహాలో కనీసం16 రోజులైనా చంద్రబాబునాయుడు జైలులోపెట్టాలని అధికార అహంతో జైలుకు పంపించారు.

-తిప్పినేని రామదాసప్పనాయుడు, మేడ్చల్

# ఆరు గ్యారంటీలతో అధికారం చేజిక్కేనా?

**తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.**

**శ్రీరామ్**

మరొక రెండు నెలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసేవే. కాబట్టి ఈ ఎన్నికలలో గెలుపుని అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ బిజెపిలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలని బిఆర్ఎస్ ముందుకెళుతుంటే కాంగ్రెస్, బిజెపిలు మొదటిసారి గెలిచి తెలంగాణలో పాగా వేయాలని రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన పార్టీగా గెలుపుని అందుకోవటంలో కాంగ్రెస్‌పార్టీ భంగపడింది. రెండో శాసనసభ ఎన్నికలలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని ఓడించడానికి ఐదు పార్టీలతో మహాకూటమి ఏర్పాటు వ్యూహం కూడా బెడిసి కొట్టి పరాజయం పాలైంది. కానీ మూడోసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో విజయతీరాలకు చేరడానికి తన రాజకీయ వ్యూహాన్ని కాంగ్రెస్ పార్టీ మార్చుకున్నట్లుగా కనిపిస్తుంది. బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడంతోపాటు తెలంగాణ సెంటిమెంటుని సంక్షేమ పథకాలతో ఓటర్లను తనవైపునకు తిప్పుకొని విజయం సాధించాలనే ఎత్తుగడలతో ముందుకెళుతున్నట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సంక్షేమం. దేశంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుపరిస్థితులు ఎదురైనప్పుడు గెలుపుకోసం ఇందిరాగాంధీ ఇచ్చిన గరీబ్‌హటావో నినాదంతోపాటు 20సూత్రాల ఆర్థిక పథకం కాంగ్రెస్‌ని ఒడ్డున పడేశాయి. కర్ణాటక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఐదు గ్యారంటీలు కీలకపాత్ర పోషించాయి.కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు కోసం ఒకవైపు ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి డిక్లరేషన్‌లను ప్రకటిస్తూ తుక్కుగూడ సభ నుండి మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం లాంటి ఆరు గ్యారంటీలను ప్రకటించారు. ఈ ఆరు గ్యారంటీల ద్వారా మహిళలు, రైతులు, వృద్ధులు, పేదలు, యువ ఓటర్లను ఆకర్షించాలనేది కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడగా కనిపిస్తుంది. ముఖ్యంగా మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా మహిళలకు ప్రతినెల 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం లాంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్‌లలో కాంగ్రెస్‌పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటలో ఇలాంటి హామీలతో మహిళా ఓట్లను ఆకర్షించగలిగాయి. అధికారంలోకి రాగలిగాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటియాభైలక్షల మహిళా ఓటర్లను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి గ్యారంటీ మహిళా ఓట్లను ఆకర్షించగలిగితే కాంగ్రెస్ విజయ అవకాశాలు మెరుగుపడతాయి. గృహజ్యోతి గ్యారంటీ ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ కూడా ఓటర్లపై ప్రభావం చూపెట్టబోతుంది. 2004లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతులకు ఉచిత విద్యుత్ హామీ నాడు కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చిన విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అలాగే ఇందిరమ్మ ఇండ్లు గ్యారంటీలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్లస్థలం ఇస్తామనే హామీ ఉద్యమకారులపై పడితే పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రయోజనాలు పొందని ఉద్యమకారులు కాంగ్రెస్ వైపునకి మొగ్గితే బిఆర్ఎస్‌కి రాజకీయంగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. తెలంగాణ ఇచ్చిన పార్టీ ఇమేజ్‌తోపాటు డిక్లరేషన్లు గ్యారంటీలు సంక్షేమ అజెండా కాంగ్రెస్




పార్టీని విజయతీరాలకు చేరుస్తుందని బలంగా విశ్వసిస్తుంది. 2019 లోక్‌సభ ఎన్నికల తరువాత వరుస ఓటమితో కుదేలైన కాంగ్రెస్ పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సాధించిన విజయంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే కర్ణాటక విజయంలో ఐదు గ్యారంటీలతోపాటు సిద్ధరామయ్య డికె శివకుమార్ జోడి, సునీల్ కనుగోల్ సెందిల్ ఎన్నికల వ్యూహాలు,రాహుల్ ప్రియాంక గాంధీల ప్రచారం బిజెపిపార్టీ పాలన అవినీతితోపాటు కాంగ్రెస్ పార్టీ కలిసి కట్టుగా పనిచేయడం కాంగ్రెస్ పార్టీకి విజయం దక్కేలా చేశాయి. కాంగ్రెస్‌పార్టీ విజయ పరంపర కర్ణాటక నుండి తెలంగాణ మీదుగా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల వరకు కొనసాగి 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి బలాన్ని పెంచుకుంటే తప్ప మళ్లీ కాంగ్రెస్‌కి పూర్వవైభవం దక్కదు. కాబట్టి కాంగ్రెస్ గెలిచి తీరాలని కాంగ్రెస్ అదినాయకత్వం భావిస్తుంది.కానీ తెలంగాణ రాష్ట్రంలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎదుర్కొని గెలిపించే నాయకత్వం ఎక్కడ అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2004లో 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డి శ్రీనివాసుల జోడి సమిష్టి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించిన విధంగానే ఇప్పుడు కాంగ్రెస్ సమిష్టిగా ఎన్నికలలో పోరాడి గెలవగలదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో చేరికలతో కాంగ్రెస్‌పార్టీ తన పూర్వపు బలాన్ని కొంత పెంచుకోగలిగినా అది ఖమ్మం, నల్గొండ మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలకే పరిమితమైందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ చేవెళ్ల లాంటి ఐదు లోక్‌సభ నియోజక వర్గాల పరిధిలోని దరిదాపు 35శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీకి గెలుపు అవకాశాలు లేవని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు తన నివేదికలో చెప్పినట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అంత సులభం కాదనే వారు లేకపోలేదు. గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. దాని కార్యక్రమాలు పెరిగినాయి. రాహుల్ గాంధీ జోడోయాత్ర తరువాత కాంగ్రెస్ పార్టీ కొంత నాయకత్వ సమస్య నుండి బయటపడగలిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ తన పాత సంప్రదాయ రాజకీయపద్ధతుల నుండి బయటపడకపోతే ఈతరం యువ ఓటర్లను ఆ పార్టీ చేరుకోలేకపోవచ్చు. దేశంలో మోడీని రాష్ట్రంలో కెసిఆర్‌ని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే కాంగ్రెస్ కూడా నూతన రాజకీయ వరవడిని అలవర్చుకోవాలి. డిక్లరేషన్లు, గ్యారంటీలు ప్రకటించడమే కాదు. వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి ఓట్ల రూపంలో మలిచే యంత్రాంగాన్ని కాంగ్రెస్ తయారు చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు సాధించగలుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి త్రిముఖపోటీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటు కాంగ్రెస్ ఇటు బిజెపిలో మధ్య చీలిపోతే సునాయాసంగా గెలుస్తామని బిఆర్ఎస్ భావిస్తున్న తరుణంలో గెలుపుకోసం కాంగ్రెస్ రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలే ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను మలుపు తిప్పుతాయనడంలో సందేహంలేదు. ఇక్కడ గెలిచిన పార్టీకి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కలుగుతుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ రణక్షేత్రాన్ని తలపించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.●

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

**రామ కిష్టయ్య సంగనభట్ల**

అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్యరాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి యేటా సెప్టెంబరు 21ని ప్రపంచశాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచ శాంతిదినాన్ని 1982 సెప్టెంబర్‌లో నిర్వహించారు. 2002లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజికాభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని, ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరువాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భవించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచయుద్ధాన్ని నివారించడంలో విఫలమగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్యసమితి స్థాపించ బడింది.ప్రతిసభ్య దేశమూ ఐ.రా.స సాధారణసభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐరాస చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐరాస సభ్యత్వం రావాలంటే ఐరాస భద్రతా సభ ఆమోదంపై ఐరాస సాధారణ సభ తీర్మానంజరగాలి. నియమాలప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హతకలిగిఉంటాయి. కాని ఐరాసా ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్యదేశాలకు (బెలారస్, భారతదేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు.అంతేకాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెక్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్నిదేశాలు కూడా మరికొన్ని ఐరాస సభ్యదేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐరాస సభ్యత్వం కలిగి లేవు.1945లో ఐరాస ఏర్పడినప్పుడు 51 మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదావారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమించింది. ఉదాహరణకు సోవియెట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది.ప్రస్తుతం 193దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. యుద్ధాలు జరగకుండా చూడడం,అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం,దేశాలమధ్య స్నేహసంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించేటట్లు చేయడం,సాంఘిక అభివృద్ధి సాధించి మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు.అయితే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయింది. ఐక్యరాజ్యసమితిలోని అగ్రరాజ్యాల ఆధిపత్యం కొనసాగుతుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్రరాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేకపోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీనపడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 76 ఏళ్లపాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ మానవాళిని కాపాడగలదని ఆశిద్దాం. ●

# కుల, చేతివృత్తులకు భరోసా విశ్వకర్మ యోజన

**డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల**

దేశంలోని కులవృత్తులను, చేతివృత్తులను బలోపేతం చేయడానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లాంటి ఒక బృహత్తరమైన పథకాన్ని విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రారంభించిన గురు-శిష్య పరంపరను లేదా చేతులు,పనిముట్లతో పనిచేసే చేతివృత్తులు, కళాకారులచే సాంప్రదాయ నైపుణ్యాల కుటుంబ ఆధారిత అభ్యాసాన్ని బలోపేతం చేయడం, పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న కొత్త కేంద్ర ప్రభుత్వ పథకం. దేశంలో పేద మధ్యతరగతి సంప్రదాయ చేతివృత్తి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారుస్తుందనే విధంగా ఉంది.భారతదేశంలోని ఈ చేతివృత్తులు, కళాకారులు, వ్యవసాయ కార్మికుల తర్వాత అతిపెద్ద ఉపాధి సమూహం. మనదేశంలో వ్యవసాయేతర రంగంలో 2030 నాటికి దాదాపు 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయని అంచనా. ఆ దిశగా సూక్ష్మ, చిన్నసంస్థల పాత్రను పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశంలో 200 మిలియన్లకుపైగా జీవనోపాధి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చేతివృత్తుల ఆర్థికవ్యవస్థతో ముడిపడి ఉంది. 50 శాతం కంటే ఎక్కువ మంది చేతివృత్తుల కళాకారులు మహిళలు, అట్టడుగు వర్గాలకు చెందినవారు ఉన్నారు. పనికి ఆహార పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఒక విప్లవాత్మకమైన విధానాన్ని తీసుకొచ్చి ఉపాధిని కల్పిస్తే, ఈ విశ్వకర్మ పథకం కూడా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేతి వృత్తులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక పరిపుష్టికి దోహదం చేసేలాఉంది. ఎందుకంటే మహాత్మాగాంధీ వంద రోజుల ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు జరిగి దేశంలో ఉన్న ప్రజలందరికి వేతన ఉపాధి అందించి దోహదపడింది. ఆ తరువాత దేశంలో అంతటి ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పథకంగా ఈ పథకం దాదాపు ముప్పైలక్షల కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగితే తప్పకుండా దేశ చేతివృత్తుల,హస్తకళల ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుస్తుంది. విశ్వకర్మ యోజన అనేది సాంప్రదాయక చేతిపనులు, నైపుణ్యాలలో నిమగ్నమై ఉన్న వ్యక్తులకు ఆర్థిక సహాయం అందించడానికి రూపొందించబడిన భారత ప్రభుత్వ దూరదృష్టితో కూడిన కార్యక్రమం. ఈ పథకం హస్తకళాకారులకు బలమైన మద్దతు వ్యవస్థను అందించడానికి, భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో కూడా దోహదపడుతుంది. చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం విశ్వకర్మ యోజన గొడుగు కింద, దేశవ్యాప్తంగా 18 చేతివృత్తుల కులాల సాధికారత కోసం 13వేల కోట్ల రూపాయల ప్రత్యేక కేటాయింపులను కేటాయించారు. ఈ యోజన ద్వారా దాదాపు 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ పథకం హస్తకళాకారులకు రూ. మూడు లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందచేస్తుంది. వారి కళాత్మక కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఆర్థిక పరిమితులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అనుకూలమైన వడ్డీ రేట్లతో దశలవారీ రుణ పంపిణీ ప్రారంభ దశలో ఈ పథకం చేతివృత్తుల వారికి ఐదుశాతం వడ్డీరేటుతో రూ.ఒక లక్షవరకు రుణాలను అందచేస్తుంది. ఈ వడ్డీరేటు ప్రస్తుత మార్కెట్ రేట్లకంటే గణనీయంగా తక్కువగా ఉంది.కళాకారులు అధిక వడ్డీఛార్జీల భారం లేకుండా క్రెడిట్‌ని పొందగలుగుతారు. తదుపరి దశలో ఈ పథకం ఐదు శాతం వడ్డీ



రేటును కొనసాగిస్తూ రూ. 2లక్షల వరకు క్రెడిట్ మద్దతును అందిస్తుంది. సమగ్ర నైపుణ్యం పెంపుదల వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఈ యోజన అధునాతన శిక్షణా కార్యక్రమాల ద్వారా చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంపొందించడంపై పనిచేసేలా ఉంది.ప్రధాన మంత్రి ఈ పథకం కింద సాంప్రదాయ కళాకారులకు సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి అమూల్యమైన అవకాశాన్ని అందుకుంటారని, ఈశిక్షణ వడ్రంగులు, టైలర్లు, బుట్టలు అల్లేవారు, క్షురకులు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరులు, మిఠాయిలు చేసేవారు, చెప్పులు కుట్టేవారు, ఇతరుల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి వారికి అధునాతన సాంకేతికతలు, జ్ఞానంతోసాధికారత కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని పెంపొందించడం ద్వారా ఉపాధి కల్పించడం దీని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం కింద వివిధ శిక్షణా కార్యక్రమాల మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దీనివల్ల చేతివృత్తిదారులు ఎలాంటి ఆర్థికభారం లేకుండా నాణ్యత శిక్షణ పొందగలుగుతారు. సాంప్రదాయ కళాకారుల ఆదాయాలను పెంచడం, సాంప్రదాయ కళలు, చేతిపనుల రంగంలో కొత్త ఉద్యోగాలు, అవకాశాలను సృష్టించడం, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, ప్రచారం చేయడం, అలాగే సాంప్రదాయ భారతీయ కళలని, చేతిపనులను ప్రపంచ మార్కెట్లో మరింత పోటీగా మార్చడం లక్ష్యాలుగా పెట్టుకొని పనిచేసే గ్రామీణ స్థాయిలో సాంప్రదాయ వృత్తులలో కొత్త అవకాశాలని సృష్టించవచ్చు. నేటి ఆధునిక కాలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి అవకాశాల కోసం ఎక్కువగా నగరాలకు వలస వస్తున్న ఈ తరుణంలో కులవృత్తులపై ఆధారపడిన వారికి ఇతర వృత్తులపై ఆధారపడకుండా సొంత వృత్తిని కొనసాగించడానికి దోహదపడుతుంది. అలాగే చేతివృత్తుల వారికి సులభంగా రుణాలు అందేలా చూడటం, నైపుణ్యాన్ని మెరుగుపరచడం అధునాతన సాంకేతికతలు, పరిజ్ఞానంతో కళాకారులను సన్నద్ధం చేయడం, ఆధునిక సాధనాలను కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం, డిజిటల్ లావాదేవీలను స్వీకరించడానికి చేతివృత్తుల వారిని ప్రోత్సహించడం, చేతివృత్తుల వారి చేతి పనులను సమర్థవంతంగా మార్కెటింగ్ చేయడంలో వారికి సహాయం చేయడం లాంటివి ఇందులో ప్రధానంగా ఉన్నా వారికి ఈఅంశాలపై పూర్తి అవగాహన కల్పించాలి. అప్పుడే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయి. ఈ పథకం పునాది కేంద్ర మద్దతుతో నిర్మించబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం దానిసమర్థవంతమైన అమలులో కీలకం. అందుకు రాష్ట్రప్రభుత్వాలు సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా 18 కులాలకు సంబంధించిన వారికి మూడులక్షల రూపాయలవరకు ఎటువంటి షూరిటీలేకుండా లోన్లు మంజూరు చేయడంవల్ల వారికి కొంత ఆర్థికంగా సహాయం చేసినట్లు అవుతుంది. అదేవిధంగా వారు కులవృత్తులలో నూతన ఉత్పత్తులను తయారు చేయడానికి కావలసిన శిక్షణను కూడా ఇవ్వడం వల్ల వారు కొంత ఆర్థికంగా ఎదిగి పేదరిక సూచి కంటే మెరుగైన స్థానంలోకి వెళ్లే అవకాశాలున్నాయి. విదేశీ ఉత్పత్తులు కాకుండా స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులకు ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం పలు కులవృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల నగదు ప్రకటిస్తున్నారు. కానీ లబ్ధిదారుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అదే విధంగా వారికిస్తున్న ఆర్థికసహాయం చాలాతక్కువ. ఏదిఏమైనా కులవృత్తులను ప్రోత్సహించడానికి దేశంలో ఉన్న పేద మధ్యతరగతి వెనుకబడిన బిసివర్గాలను సాంప్రదాయక కులవృత్తులపై ఆధారపడుతున్న వారిని ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం తప్పకుండా సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పిల్లలకు ఫుల్ ఫేర్



## రైల్వేకు రూ.2800 కోట్ల ఆదాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** రైళ్లలో చిన్నారుల ప్రయాణానికి సంబంధించి సవరించిన నిబంధనల కారణంగా భారతీయ రైల్వేకు రూ.2800 కోట్ల అదనపు ఆదాయం సమకూరింది. సవరించిన నిబంధనలు అమల్లోకి వచ్చి ఏడేళ్లు కాగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.560 కోట్ల వచ్చినట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ మేరకు ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సమాచారం ఇచ్చింది. రైళ్లలో ఒకప్పుడు 5-12 ఏళ్ల చిన్నారులకు సపరేట్ బెర్త్ ఎంచుకున్నా టిక్కెట్ ధరలో సగం మాత్రమే వసూలు చేసేవారు. 2016 మార్చి 31న కొత్త నిబంధనలను రైల్వే శాఖ ప్రకటించింది. సపరేట్ బెర్త్‌లను ఎంచుకుంటే పెద్దలకి పూర్తి టిక్కెట్ ధర వర్తిస్తుందని తెలిపింది. ఒకవేళ సపరేట్ బెర్త్ వద్దనుకుంటే హాఫ్ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ నిబంధనలు 2016 ఏప్రిల్ 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 2016-17 నుంచి 2022-23 వరకు వేర్వేరు ఆర్థిక సంవత్సరాల్లో రైల్వే శాఖకు ఎంత మొత్తం ఆదాయం సమకూరిందనే ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ సమాధానం ఇచ్చింది. గడచిన ఏడేళ్లలో ఫుల్ ఫేర్ చెల్లించి సపరేట్ బెర్త్/సీట్‌ను వినియోగించుకుని 10 కోట్ల చిన్నారులు ప్రయాణించినట్లు రైల్వే శాఖ తెలిపింది. 3.6 కోట్ల మంది మాత్రమే హాఫ్ టిక్కెట్ ధర చెల్లించినట్లు పేర్కొంది. అంటే రైళ్లలో ప్రయాణించే చిన్నారుల్లో 70శాతం మంది ఫుల్ టిక్కెట్ చెల్లించే ప్రయాణిస్తున్నట్లు వెల్లడైందని ఆర్‌టిఐ కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ పేర్కొన్నారు. దూర ప్రయాణాలు చేసే వారు సపరేట్ బెర్త్ వినియోగించుకుంటున్నారని, దీనివల్ల రైల్వేకు అదనపు ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.

## కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది

### భారత్‌పై ఆరోపణలకు అమెరికా నిపుణుల హెచ్చరిక

**ఒట్టావా, సెప్టెంబరు 20:** ఖలిస్తానీ సానుభూతిపరుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై పలు దేశాలు స్పందిస్తున్నాయి. అమెరికాలోని కొంతమంది నిపుణులు ట్రూడో తీరును తీవ్రంగా ఖండించారు. కెనడా చర్య సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. అటు ఈ వ్యవహారంపై స్పందించిన ఆస్ట్రేలియా భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరమని పేర్కొంది. భారత్, కెనడా మధ్య చోటు చేసుకున్న పరిణామాలపై వాషింగ్టన్‌లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ ఖలిస్తానీ ఉద్యమాన్ని లాభార్జనగా చూస్తున్న కొంత మంది చేతుల్లో ట్రూడో కీలుబొమ్మగా మారారు. ఖలిస్తానీ నేత హత్యలోకి భారత్‌ను లాగుతూ అతడు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఇది రాజకీయంగా ట్రూడోకు దీర్ఘకాలంలో లాభం చేకూరుస్తుందేమో గానీ, నాయకత్వ లక్షణం మాత్రం కాదు. ఈ వ్యవహారంలో అమెరికా నేతలు ఎట్టిపరిస్థితుల్లో జోక్యం చేసుకోకూడదని భావిస్తున్నాం. ఎందుకంటే కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది అని ట్రూడో తీరుపై మండిపడ్డారు. భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరం. అయితే ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మా భాగస్వామ్య పక్షాలతో కలిసి తాజా పరిణామాలను మేం సునిశితంగా పరిశీలిస్తున్నాం. మా ఆందోళనలనుభారత్‌తో కూడా పంచుకున్నాం. దీనిపై ఇంతకంటే మేం మాట్లాడలేం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ విలేకరులతో అన్నారు. అటు బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపి తన్మన్‌జీత్ సింగ్ కూడా దీనిపై ట్విటర్ వేదికగా స్పందించారు. కెనడా వ్యాఖ్యలు ఆందోళనకరం. దీనిపై యుకె ప్రభుత్వంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. న్యాయం జరగాలి అని పేర్కొన్నారు. ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్‌తీవ్రంగా ఖండించింది. ఇదే సమయంలో భారత రాయబారిపై కెనడా బహిష్కరణ వేటు వేయగా, బదులుగా భారత్ ఆ దేశ రాయబారిని బహిష్కరించింది. దీంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

## అప్పు చెల్లించలేదని చిరు వ్యాపారిని నగ్నంగా ఊరేగించిన కమిషన్ ఏజెంట్

**లక్నో, సెప్టెంబరు 20:** తీసుకున్న రుణం చెల్లించలేదని ఓ చిరు వ్యాపారిపై కొందరు వ్యక్తులు తమ ప్రతాపం చూపించారు. అతడిని తీవ్రంగా గాయపరిచి అనంతరం నగ్నంగా ఊరేగించారు. ఈ అమానవీయ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకొంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నోయిడాకు చెందిన ఒక వ్యక్తి వెల్లులి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వ్యాపరాంలో పెట్టుబడి కోసం నెల క్రితం మార్కెట్లో కమీషన్ ఏజెంట్ సుందర్ నుంచి రూ.5,600లను అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఏజెంట్ వచ్చి తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగాడు. ఆ చిరు వ్యాపారి తన వద్ద ఉన్న రూ.2,500లను అతడికి ఇచ్చాడు. మిగిలిన డబ్బు చెల్లించేందుకు కాస్త సమయం కావాలని అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఏజెంట్ మరికొందరితో కలిసి ఆ వ్యాపారిపై విరుచుకుపడ్డాడు. అతడిని గదిలో వేసి కర్రలతో చితకబాదారు. అంతటితో వారు ఊరుకోలేదు. బాధితుడి దుస్తులు తీసేసి మార్కెట్‌లో నగ్నంగా ఊరేగించారు. దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరస్గఆ మారింది. దీంతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తూ, కామెంట్లు పోస్టు చేశారు. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు ఏజెంట్ సుందర్‌తో పాటు మరొకరిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలియచేశారు.

## ప్రస్తుతం 81 మంది ఉన్నాం

### త్వరలో 181 అవుతాం

### బిజెపి ఎంపి హేమామాలిని



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాను మద్దతిస్తున్నట్లు బిజెపి ఎంపి హేమామాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళల కోసం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయంతో సెప్టెంబరు 19 చారిత్రాత్మక రోజుగా మారింది. నూతన పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ మొదటి బిల్లు త్వరలోనే ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నాం. ప్రస్తుతం 81 మంది మహిళా ఎంపిలున్నారు. ఈ బిల్లు తర్వాత మా సంఖ్య దాదాపు 181 అవుతుంది. దీంతో మహిళా ప్రాతినిథ్యం పెరుగుతుంది. మహిళలకు ఆకాశమే హద్దు. కాబట్టి మరింత ఉత్సాహంతో ప్రజా జీవితంలో పని చేసేందుకు వారు ముందుకురావాలి అంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కొత్త పార్లమెంట్ భవనంలో లోక్‌సభ మొదటి సమావేశంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడంతో పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతునిస్తున్నట్లు అగ్రనాయకురాలు సోనియాగాంధీ తెలిపారు. ప్రస్తుతం ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

## తక్షణమే అమలుకురావాలి

## ఒబిసి మహిళలకూ కల్పించాలి

## లోక్‌సభలో బిల్లుపై చర్చలో సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** లోక్‌సభలోప్రవేశపెట్టినమహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తున్నదని పార్టీ పార్లమెంటరీ విభాగం చీఫ్ సోనియాగాంధీ ప్రకటించారు. అయితే ఈ కోటాను తక్షణమే అమలుచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒబిసి మహిళలకు సైతం రిజర్వేషన్లు ఉండాలని రానున్న కొత్తచట్టంలో ఈ అంశాన్ని కూడా జోడించాలని ఆమె డిమాండ్‌చేసారు. ప్రతిపక్షం వైపునుంచి మహిళా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా మాట్లాడుతూ ఈ బిల్లును తీసుకురావడంలో జరిగిన జాప్యం వల్ల భారతీయ మహిళలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. దివంగత ప్రధాని తన భర్త రాజీవ్‌గాంధీ కన్నకలలు పాక్షికంగా మాత్రమే సాకారంఅయ్యాయన్నారు. ఈ బిల్లు పూర్తిగా ఆమోదం పొందితే తన భర్త కలలు సిద్ధించినట్లవుతుందని అన్నారు. బిల్లు ఆమోదించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే తమకు ఆందోళన కూడా ఉందని, గడచిన 13 ఏళ్లుగా భారతీయ మహిళలు రాజకీయ అవకాశాలకోసంఆశతో ఎదురుచూస్తున్నారని, ఇపుడు వారిని మరికొంతకాలం వేచి ఉండాలని చెపుతున్నారని, రెండు, నాలుగు, ఆరు, లేదా నిమిదేళ్లు ఇలా ఎంతకాలం అనికాంగ్రెస్ పార్లమెంటరీచీఫ్ ప్రశ్నించారు. భారతీయ మహిళల పట్ల ఈ వైఖరి సమంజసమేనా అని ఆమె ప్రశ్నించారు. ఈ బిల్లును వెంటనే అమలుకు తీసుకురావాలన్నది కాంగ్రెస్ పార్టీ డిమాండ్ అని పూర్తిగా అమలు చేయడంతోపాటు ఎస్సీ ఎస్టీ ఒబిసి మహిళల కలలు కూడా సాకారం అయ్యేటట్లు రిజర్వేషన్లలో పొందుపరచాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిల్లులో ఈరిజర్వేషన్లు 15 ఏళ్లపాటు కొనసాగుతాయని, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కొనసాగుతాయని, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపరిధిలోనే మహిళా రిజర్వేషన్లు ఉంటాయని అన్నారు. నారీశక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లును తక్షణమే అమలుకు తీసుకురావాలని, అన్ని అండ్డంకులను దాటేటట్లు చర్యలు చేపట్టి అమలుచేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు. పొగచూరిన పొయ్యిలుననఏన కిచెన్లనుంచి ప్రకాశవంతమైన స్టేడియంలవరకూ భారతీయ మహిళల ప్రయాణం సుదీర్ఘమైనదని అన్నారు. చివరకు తాము అనుకున్న లక్ష్యాలకు చేరారని సోనియా కొనియాడారు. భారతీయ మహిళలు సహనానికి ఓర్పునకు మారుపేరని సముద్రమంత విశాలమైన మనసు ఉన్నవారని ఆమె కొనియాడారు. తన సొంత ప్రయోజనాలకోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఎప్పుడూ తప్పులు చేయదని, హిమగిరుల వంటి సమున్నత స్థానం సాధించారని, సంక్లిష్టసమయాల్లో భారతీయ మహిళఇచ్చే నైతిక మద్దతు ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఒకమహిళ ఓర్పును సహనాన్ని అంచనావేయడం కష్టమని, అవిశ్రాంతంగా పనిచేస్తుందని, అలసట అనేది ఆమెకు తెలియదని సోనియా పేర్కొన్నారు. ఈ బిల్లుప్రవేశపెట్టిన రోజు తనకు ఎంతో కీలకమైన రోజని, తన జీవితభాగస్వామి రాజీవ్‌గాంధీ మొట్టమొదటిసారి రాజ్యాంగ సవరణను తెచ్చి మహిళలను ప్రోత్సహించే బిల్లును తెచ్చారని, ఫలితంగానే స్థానిక సంస్థల్లో మహిళల పాత్రపెరిగిందన్నారు. అయితే రాజ్యసభలో ఏడు ఓట్లతోనే వీగిపోయిందని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పివినరసింహారావు హయాంలో అది ఆమోదం పొం దిందన్నారు. ఈ బిల్లుసవరణ కారణంగానే నేడు దేశంలో 15 లక్షల ఎన్నికైన మహిళాప్రతినిధులు స్థానిక సంస్థల్లో ఉన్నారన్నారు. తొలుత సభాకార్యకలాపాలుప్రారంభం కాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ బుధవారం ఈ బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టారు. మహిళా సాధికారతకు నిర్దేశించిన ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా ఆమోదించాలనికోరారు. దీనితోపాటు రాజ్యాంగసవరణ బిల్లును కూడా లోక్‌సభలోప్రదేశపెట్టారు. కొత్తపార్లమెంటు భవనంలోప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లుకావడం విశేషం. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో ఈ రిజర్వేషన్లద్వారా 33శాతం అమలుకు వస్తుందని అన్నారు. జనాభా గణన, పునర్విభజన ప్రక్రియ పూర్తయినతర్వాతనుంచి ఈ రిజర్వేషన్లు అమలుకువస్తాయన్నారు.

## 'హిందుస్థాన్' ఆస్తులు జప్తుచేసిన ఇడి



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హిందూస్థాన్ ఇన్‌ఫ్రాకాన్‌కు సంబంధించిన 71.48 కోట్ల స్థిరాస్తులను జప్తుచేసింది. అవినీతికి సంబంధించిన కేసులో ఈడీ వెంటనే కంపెనీస్థిరాస్తులను స్తంభింపచేసింది. వ్యవసాయేతర భూములు, నివాసిత భవనాలు వంటివి కర్ణాటకలోని మైసూరు, బెంగళూరు నగరాల్లో ఉన్నట్లు ఈడీ ప్రకటన విడుదలచేసింది. దక్షిణ కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్రాంతంలోకూడా ఉన్నాయని ఈడీ వివరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పిన ఈడీ తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని వెల్లడించింది.

## సియాచిన్‌లో కూడా లేడీ నర్సులేనా?

### సైన్యంలో పురుషులను నర్సులుగా ఎందుకు నియమించరు: హైకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సైన్యంలో పురుష నర్సుల నియామకాలపై నిషేధం వెనుక ఉన్న హేతుబద్ధతను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. సాయుధ దళాలలో లింగ సమానత్వం గురించి మాట్లాడుతూ సియాచిన్‌లో మహిళా అధికారిని నియమించగలిగినప్పుడు ఒక పురుషుడిని కూడా సైన్యంలో నర్సుగా ఎందుకు నియమించకూడదని నిలదీసింది. సైన్యంలో కేవలం మహిళలకే నర్సులుగా అవకాశం కల్పించే మిలిటరీ నర్సింగ్ సర్వీస్ ఆర్డినెన్స్ 1943, మిలిటరీ నర్సింగ్ సర్వీస్ రూల్స్ 1944ను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్రశర్మ, జస్టిస్ సంజీవ్ నరులతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ సైన్యంలో ఈ సంప్రదాయం దీర్ఘకాలం నుంచి



కొనసాగుతోందని తెలిపారు. అయితే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పుడే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆమె అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ ప్రకటనకు మద్దతు తెలిపిన ధర్మాసనం అవును, పార్లమెంటులో ఒకవైపు మీరు మహిళలకు సాధికారత గురించి మాట్లాడుతున్నారు. మరోవైపు మీరు పురుషులు నర్సులుగా చేరలేరు అని చెబుతున్నారు. అయితే ఒక మహిళ అయితే సియాచిన్‌లో విధులు నిర్వర్తించినప్పుడు, పురుషుడిని నర్సుగా ఎందుకు నియమించకూడదు అని ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మహిళలు చేరేందుకు సుప్రీంకోర్టు అనుమతించిందని, లింగవివక్ష తగదని పదే పదే చెబుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని భాటి ధర్మాసనానికి తెలిపారు. ఇదిలా ఉండగా పిటిషన్ వేసిన ఇండియన్‌ప్రొఫెషనల్ నర్సుల సంఘం తరఫున న్యాయవాది అమిత్ జార్జ్ మాట్లాడుతూ ఇప్పుడు అన్ని ఆసుపత్రుల్లో పురుష నర్సులు ఉన్నారు. ఒక వర్గాన్ని మినహాయించే పద్ధతికి సైనిక వ్యవస్థలో కూడా చోటు లేదని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని అన్నారు. అనంతరం తదుపరి విచారణను నవంబరుకు వాయిదా వేసింది. అంతకుముందు ఈ విషయంలో కేంద్రం వైఖరిని తెలియచేయాలని ధర్మాసనం కోరింది. నర్సింగ్ శిక్షన పొంది, అర్హత కలిగిన అనేక వేల మంది పురుషులు దేశంలో ఉన్నారు. సైన్యం నర్సింగ్‌కార్ప్స్‌లో వారికి అవకాశం కల్పించకపోవడం అన్యాయం. రాజ్యాంగ విరుద్ధం ఇది వారి ఉపాధి, వృత్తిపరమైన పురోగతిని కోల్పోయేలా చేస్తోంది అని నర్సుల సంఘం తన అభ్యర్థనలో పేర్కొంది. దీని వల్ల సైన్యం, దేశం నిబద్ధత కలిగిన నిపుణుల సమూహాన్ని కూడా కోల్పోతోందని తెలిపింది.

## లోక్‌సభ ఎన్నికల కోసమే హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లు

### టిఎంసి కాకోలిఘోష్ దస్తీదార్, జెడియు రాజీవ్‌రంజన్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావిడిగా బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకురావడం కేవలం రాజకీయ జిమ్మిక్కులేనని, మహిళలపై ప్రేమతో కాదని, కేవలం రాజకీయ లబ్ధికోసమేనని టిఎంసి, జెడియులు విమర్శించాయి. లోక్‌సభలో ఈ చర్చపై జెడియు నేత రాజీవ్‌రంజన్‌సింగ్ మాట్లాడుతూ ఈ బిల్లు కేవలం ఓటుబ్యాంకు జిమ్మికు మాత్రమేనని అన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచేందుకు ఈ బిల్లును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము సిద్ధమేనని,మేం మద్దతిస్తున్నట్లు తెలిపారు. మహిళకు సంపూర్ణ సాధికారత చేకూరాలనే కోరుతున్నామన్నారు. 2024 ఎన్నికలంటే బిజెపికి భయం పట్టుకుందని, ఇండియా కూటమి ఆవిర్భావంనుంచీ కూడా భయం మొదలయిందని, అందుకనే మహిళా ఓటుబ్యాంకుకోసం బిజెపి ఈ జిమ్మిక్కులు చేస్తోందన్నారు. ఇదే బిల్లుపై టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ బిజెపి 2024 ఎన్నికలనుంచే అమలుచేయాలన్న చిత్తశుద్ధితో లేదని 2014లో ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదని, హడావిడిగా ఇప్పుడే తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ విమర్శించారు. కనీసం వచ్చేఏడాది జరిగే పార్లమెంటు ఎన్నికలనుంచి అయినా అమలుచేసే చిత్తశుద్ధి బిజెపిలో కనిపించడంలేదన్నారు. అందులోనూ ఈ బిల్లు షరతులతో కూడిన బిల్లుగా ఉందని, వివాదాస్పద నియోజకవర్గాలపునర్విభజన, జనాభా గణన తర్వాతనే అమలుచేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, దీనివల్ల భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో బలం తగ్గుతుందని, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు బలం పెరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. పునర్విభజన కసరత్తు బిజెపికి బలంచేకూర్చేందుకేనని, ఎందుకంటే పార్టీ ఎక్కువ మంది ఎంపిలను హిందీ బెల్ట్‌నుంచే పొందుతుందని ఆందోళన వ్యక్తంచేసారు. జనాభా నియంత్రణలో విఫలం అయిన రాష్ట్రాలనుంచే ఎక్కువమంది ఎంపిలు వస్తారని, ఈరాష్ట్రాలు ఇప్పటికీ మహిళా సాధికారతలో వెనుకబడే ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్; సిపిఐ వంటి పార్టీలు కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేసాయి. ప్రస్తుత బిల్లును ఆమోదించినప్పటికీ కూడా ప్రభుత్వ వైఖరి చూస్తుంటే 2034నాటికి మాత్రమే అమలవుతుందన్న ఆందోళన కాకోలి వ్యక్తంచేసారు.దేశం పేరు, నగరాల పేర్లు మార్చడానికి ఉన్న ప్రాధాన్యతలు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘనులపై చర్యలు తీసుకోవడంలో లేదని, బిజెపి మహిళా ఎంపిలు ఈ దిశగా ఎందుకు ఆలోచించడంలేదని, వారి దృక్పథం మారాలని కోరారు. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దేశప్రతిష్టను విశ్వవ్యాప్తంచేసిన రెజ్లర్లు జంతర్‌మంతర్‌లో ఆందోళన చేస్తే ఇప్పటికీ చర్యలు



లేవని, ఈ వేధింపులకు పాల్పడిన వ్యక్తి ఈరోజు మనమధ్య సభలో ఉన్నారని టిఎంసి ఎంపి విమర్శించారు. ఇదేనా మహిళలపట్ల మనకున్న గౌరవం, ఇదేనా మహిళా సంక్షేమానికి బిజెపి ఇచ్చే ప్రాధాన్యం అని కాకోలి ఘోష్‌ప్రశ్నించారు. హత్రాస్, ఉన్నావ్‌లలో మహిళలపై హత్యాచారాలుజరిగాయని, చిన్నారి ఆశీఫాను రాళ్లతో కొట్టిచంపారని, రజ్లర్లపైనా చేయిచేసుకున్నారని ఇదేనా మహిళలకిచ్చే గౌరవం అని ప్రశ్నించారు. మహిళా సాధికారతపై మాట్లాడుతున్న పార్టీ 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,దురదృష్టం ఏమిటంటే పార్టీపరంగా ఈ 16 రాష్ట్రాల్లో ఒక్కరు కూడా మహిళాముఖ్యమంత్రి లేరని గుర్తుచేసారు. మాపార్టీ అధినేత్రి మమతా బెనర్జీ మహిళలకు ముందే గుర్తింపు తెచ్చారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మారాష్ట్రంలో మహిళాప్రాతినిధ్యం ఉందన్నారు. రాజ్యసభలో 33శృతానికిపైగా ఉన్నామని, పార్లమెంటరీ విధానంతోనే మేం అమలుచేసామని టిఎంసి సుమారుగా 40శాతం మహిళ సభ్యులను కలిగి ఉందని అన్నారు. జాతీయ నేరరికార్డులబ్యూరో గణాంకాల్లోకూడా బెంగాల్‌లో అతితక్కువ నేరాలు మహిళలపై నమోదయ్యాయన్నారు. అదే ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా అత్యాచారంకేసులున్నాయని, 56వేలుగా నమోదయితే రాజస్థాన్‌లో 40వేలు,మహారాష్ట్రలో 39వేల కుపైగా కేసులునమోదయిన అంశాన్ని దస్తీదార్ గుర్తుచేసారు.


## మహిళా రిజర్వేషన్‌లో దక్షిణాదికి తక్కువ? ఉత్తరాదికి ఎక్కువా!

### చర్చకు దారితీసిన కుటుంబ నియంత్రణ వ్యవస్థ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు జనాభా గణన, శాస్త్రీయ పునర్విభజన లింకు పెట్టడంతో జనాభా గణన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదన్న వాదనలు వినవస్తున్నాయి.మహిళా రిజర్వేషన్‌పై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో పునర్విభజన జరిగిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సీట్లు మాత్రమే మహిళలకు అందుతాయని, ఎందుకంటే ఆ రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ చట్టబద్ధంగా కొనసాగుతోందని, అదే ఉత్తర భారత దేశంలో మహిళల జనాభా ఎక్కువ ఉన్నందున తమకు ఎక్కువ సీట్లు వస్తాయని, దక్షిణాదికి తక్కువ ప్రాతినిధ్యం వస్తుందన్న ఆందోళనలు పెరిగాయి. ప్రభుత్వం ఈ ఆందోళనను గమనించి అవసరమైన మేరకు చర్యలుతీసుకుంటుందని ఎంపిల్లోనే చర్చలు బయలుదేరాయి. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల అనంతరం నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రిజర్వేషన్లు అమలుచేస్తారు. ఇందుకు సంబంధించి డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలి. అన్ని పార్టీలప్రతినిదులతో కొనసాగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' మాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** పార్లమెంటు కొత్త భవనంలోకి ఎంపీలు అడుగుపెట్టిన సమయంలో వారికి భారత రాజ్యాంగ ప్రతులను అందించారు. అయితే అందులోని పీఠికలో



సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడం వివాదాస్పదమయ్యింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీతో పాటు ఇతర పార్టీల నేతలు తీవ్రంగా మండిపడ్డారు. వాటిని తొలగించడం రాజ్యాంగంపై దాడేనన్నారు. ఎంపీలకు ఇచ్చిన రాజ్యాంగ కొత్త కాపీల్లోని పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' పదాలు లేవు అని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే ముందు పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో ఆమె మాట్లాడారు. ఇదే విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ,' 1976లో చేసిన సవరణతో వాటిని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన విషయం మనకు తెలుసు. తాజాగా ఇచ్చిన ప్రతుల్లో ఇవి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చాలా తెలివిగా ఈ పనిచేసినట్లు అనిపిస్తోంది. ఇది ఆందోళన కలిగించే విషయం' అని అన్నారు. ఇక సిపిఎం నేత బినోయ్ విశ్వమ్ మాట్లాడుతూ ఆ పదాలను తొలగించడం నేరమన్నారు. ఒకసారి సవరణలు నోటిపై చేసిన తర్వాత పాత రాజ్యాంగాన్ని ప్రచురించకూడదని విపక్ష నేతలు స్పష్టం చేస్తున్నారు. రాజ్యాంగ ప్రతుల్లోని పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్‌వాల్ స్పందించారు. అవి రాజ్యాంగ పీఠిక 'ఒరిజినల్ పత్రాలు' అని పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో అవి లేవని, 1976లో చేసిన 42వ సవరణ ద్వారా వాటిని రాజ్యాంగ పీఠికలో చేర్చినట్లు గుర్తుచేశారు. అయితే తాజా కాపీలు అనుకోకుండా ఇచ్చారా? లేక ఉద్దేశపూర్వకంగానే అందించారా? అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు.

## కుర్మి సంఘాల నిరవధిక రైల్‌రోకో పిలుపు విరమణ



**ఝుర్‌గ్రామ్(బెంగాల్):** మూడురాష్ట్రాలపరిదిలో కుర్మి సంఘాలు చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాయి. పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈ కులానికి సంబంధించి రైల్‌రోకోకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనితో యధావిధిగా అనినన రైళ్లను కొనసాగిస్తామని తూర్పుకోస్తా రైల్వే వెల్లడించింది. కుర్మిసమాజ్ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించడంతో రైల్వే రాకపోకలు యధావిధిగాపునరుద్ధరిస్తామని ప్రకటించింది. ఆగ్నేయ రైల్వే, తూర్పుకోస్తా రైల్వే ప్రాంతాల్లోని అన్ని రూఇట్లలోను తాము రైళ్లను నడుపుతామని బెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో నిరవధిక రైల్‌రోకోకు కుర్మిసంఘాలు పిలుపు ఇవ్వడంతోముందుపాక్షికంగా మాత్రమే నిర్వహించాలని వెల్లడించాయి. ఈనెల 20వ తేదీనుంచి నిరవధి రైల్‌రోకో తప్పదని హెచ్చరించాయి. అంతకుముందు రద్దుచేసిన, రూట్లను బదలాయించిన అన్ని రైళ్లను తిరిగి యధావిదిగా పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మా సంఘాల సీనియర్ నాయకులను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని, సమిష్టి నిర్ణయంతో భవిష్యత్తు కార్యాచరణ ఈనెల 30న మళ్లీప్రకటిస్తామని అన్నారు. ఆదివాసి కుర్మిసమాజ్ నాయకుడు అజిత్ మహాతో మాట్లాడుతూ పూరూలియాలో జరిగే సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. తోతెమిక్ కుర్మివికాస్‌మోర్చా నాయకుడుశీతల్ ఓహ్‌దార్ మాట్లాడుతూ బుధవారం నుంచి తమ ఆందోళనను జార్ఖండ్‌లో మళ్లీ కొనసాగిస్తామని చెప్పారు. అయితే రైల్‌రోకోను మాత్రం కుర్మిసంఘాలు ఉపసంహరించుకున్నాయి. దీనివల్ల మూడు రాష్ట్రాల్లోని తొమ్మిది రైల్వే స్టేషన్లలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో కుర్మాలీ భాషను చేర్చాలని కుర్మికులస్తులను ఎస్టీజాబితాలోచేర్చాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. కుర్మితెగ ఎంపిలుతమ డిమాండ్‌ను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రస్తావించాలనికోరారు. నిరవధిక రైల్‌రోకోను మూరి, గోమోహ్, నిమిధ్, ఘాగ్రా స్టేషన్లలో నిర్వహించాలని, బెంగాల్‌లోని ఖేమాసులీ, కుస్తార్ స్టేషన్లే, హారిచందన్‌పూర్; జారైకేలా, ధన్‌పూర్ ఒడిశా రాష్ట్రంలోని స్టేషన్లలోను నిరవధిక రైల్‌రోకో నిర్వహించాలని ముందు నిర్ణయించారు.

# కాంగ్రెస్‌లోకి సినీ హీరో రాజా

**విజయవాడ,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుచలనచిత్ర కథానాయకుడు(ఆనంద్‌షో) రాజా కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా పీసీసీ రాష్ట్ర కార్యాలయంలో రాజా మీడియాతో మాట్లాడుతూ తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అభిమాని నన్నారు. సినిమా రంగంలో తనకు మంచి హిట్స్ ఉన్న ద ం ె ల స ఆధ్యాత్మిక జీవితంపై ఆశతో అటువైపు వెళ్ళానన్నారు. సినిమాలు మానేసి ఆధ్యాత్మిక జీవితంలో కొన సాగుతున్న తనను మణిపూర్ అల్లర్లు కలిచివేశాయ గురి చేసాయని తెలిపారు. ఈ అల్ల ర్లపై ఒక్కరు నోరు మెదపలేని భయానక స్థితిలో ఉండగా, భవిష్యత్తు ప్రధానిగా నిలిచే రాహుల్‌గాంధీ అత్యంత సాహసోపేతంగా ఈ ఘటనను ఖండించారన్నారు. రాహుల్ సాహసం,సెక్యులర్ భావాల పట్ల ఆయనకు ఉన్న నమ్మకం అనిర్వచనీయమన్నారు.రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలన్నీ సాహసోపేతం అన్నారు. అందరికి న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. విశాఖ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, సీబీఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ సన్నిహితుడు మురారి ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు,పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బుల్లా కిరణ్,ఏఐసీసీ సభ్యులు కొలనుకొండ శివాజీ,పార్టీ నాయకులు ఖాజా మొహిద్దీన్,వి.గుర్నాధం.డాక్టర్ జంధ్యాల శాస్త్రి,పాశం శంకర్,గౌస్,కుర్దీదా, అన్సారీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన చలనచిత్ర కథానాయకుడు ఓ మంచి కాఫీ లాంటి సినిమా ఆనంద్ ద్వారా ప్రసిద్ధుడు,పలు హిట్‌చిత్రాలను తన ఖాతాలో వేసుకున్న రాజా చిన్నచిత్రాల పట్ల పెద్ద నిర్మాతల చూపుతున్న వివక్షను ఖండించడం ద్వారా వార్తల్లోకి ఎక్కారు. సినిమాల్లో నటిస్తూనే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొన్న రాజా, తరువాత తెలుగు ఇండస్ట్రీలో మంచి అవకాశాలు వచ్చినా తిరస్కరించారు.సినిమాలు మానేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఆసక్తి చూపించారు. మణిపూర్‌లో స్త్రీ నగ్న ప్రదర్శన,ఆధ్యాత్మిక ఆలయాలపై దాడులను ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా కొంత కాలం నుంచి ఖండిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ ఆయన కాంగ్రెస్‌లో చేరారు.ఆయన రాకను పార్టీ శ్రేణులు ఆహ్వానించాయి.





పూజలందుకుంటున్న స్వామి, అమ్మవార్లు

# నెమలి వాహనంపై శివపుత్రుని తేజసం

**కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం సర్వాలంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి నెమలివాహనంపై అధిరోహించి భక్తులను అభయహస్తమిచ్చారు. ఉదయం ఉభయదారులు వరసి ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ది బుద్ది సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ది, బుద్ది సమేత గణనాథుడు నెమలివాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ఇన్‌ఛార్జి ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తిరిగే పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా విజయవాడ డివిజన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల రాకపోకలను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాఛల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే..

నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని రైళ్ల రద్దు ..

ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు, విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్లలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగానూ, ఇంకొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. 23 వరకు విజయవాడ-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 07978 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24 వరకు గుంటూరు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 17228 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 24 వరకు డోన్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. వీటితోపాటు.. కాచిగూడ- నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక రైళ్లను, విజయవాడ-గుంటూరు- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. వీటితోపాటు హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 07337/38 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 23 వరకు రద్దు చేశారు. బిట్రగుంట నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07977 ప్రత్యేక రైలును ఈ నెల 24 వరకు, బిట్రగుంట-చెన్నై-బిట్రగుంట మధ్య తిరిగే నెంబర్ 17237/38 ప్రత్యేక రైళ్లను ఈ నెల 22 వరకు రద్దు చేశారు. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక రైళ్లను, గుంటూరు నుంచి విశాఖట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 వరకు, విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 22, 23 తేదీల్లో, విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు రాయగడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 ఈ నెల 19 నుంచి 25 వరకు, మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 నుంచి 25 వరకు, డోర్నకల్-విజయవాడ-డోర్నకల్‌ల మధ్య తిరిగే నెంబర్ 07755/56 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు.

## నిరాహార దీక్షలో కుప్పకూలి మరణించిన టిడిపి నాయకురాలు చిక్కాల సత్యవతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్టులను నిర్బంధ జైలు ఘటనలను ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్రబాబుకు తోడుగా రిలే నిరాహార దీక్షల శిబిరంలో బుధవారం సాయంత్రం కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తెలుగేదశం పార్టీ నాయకులు హుటాహుటీన ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు స్థానికంగా ఉన్న వారు వెల్లడించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుల నేపథ్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరంలో సత్యవతి కీలక భూమిక పోషించారు. సత్యవతి మృతి పట్ల పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీలో మంచి మహిళా నాయకురాలును కోల్పోయామని వారి కుటుంబానికి తమ ప్రగాడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు.

# శివాలయ పునర్నిర్మాణం వేగవంతం చేయాలి

## చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పలు అనుబంధ ఆలయాలు,కైలాసగిరుల్లో వెలసి శిథిలావస్థకు చేరుకున్న ఆలయాల పునర్నిర్మాణానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత దశల వారిగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలకు సంబంధించి అవగాహన కల్గిన ఎఇఓ ధనపాల్ రావటంతో పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ కైలాసగిరిలో వెలసిన హర హర తీర్థంలో పురాతనమైన స్వామి అమ్మవార్ల ఆలయం శిధిలావస్తకు చేరుకున్నాయి. ఈ ఆలయం పునర్నిర్మాణానికి ఏడాది క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం రాజీవ్ నగర్, జగనన్న కాలనీలు వచ్చాయి. వేలాది కుటుంబాలు ఇక్కడ ఇళ్ళ నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకున్నారు. ఈ ప్రాంతాలు మరో ప్రపంచంగా మారాయి. హర హర తీర్థంలో చక్కటి ఆహ్లాదకర వాతావరణం. ఇక్కడ ఆలయాలను పునర్నిర్మాణానికి పూనుకున్నారు. ఇదో పర్యాటక కేంద్రంగా ఉంది. ఇక్కడ స్వామి ఆలయంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసే విధంగా పాలక మండలిలో



కూడా తీర్మానం చేసామన్నారు. ఇక్కడ రూ. 40లక్షల బడ్జెట్‌తో పునర్నిర్మాణం పనులు చేపట్టామ న్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు పరిశీలిస్తున్నట్లు వివరించారు. సంక్రాంతి లోపల పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఇక ఇంజనీరింగ్ అధికారులు పనుల నిర్వహణలో నాణ్యతను పాటించాలని సూచించారు. దేవాలయానికి సంబంధించిన పనులు ఎవరు చేస్తున్నా నాణ్యతలో రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పది కాలాల పాటు ఉండే దేవాలయాలు భక్తి భావం ఉట్టిపడేటట్లు చూడాలని సూచించారు. ఆయనతో పాటు పరిశీలనల్లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, బాలాజి, సుదర్శనం రెడ్డి, కామేశ్వరరావు,సుధాకర్ తదితరులు ఎపాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఉభయసభల్లో గళమెత్తనున్న టిడిపి నేతలు

## ప్రభుత్వ దుర్మార్గాలు, పాలకుల దోపిడీ, ప్రజా సమస్యలపై నిలదీస్తాం - టిడీఎల్పీ సమావేశంలో నేతలు

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ, మండలిలో టిడిపి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో వివరాలను పార్టీ నేతలు నిమ్మల రామనాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, బిటి నాయుడు వివరించారు.. నాలుగేళ్లుగా వైకాపా ప్రభుత్వంలో అసెంబ్లీ, శాసన మండలి జరుగుతున్న తీరుపై సమగ్రంగావిశ్లేషించామని, పవిత్రమైన చట్టసభను (అసెంబ్లీ) లోటస్ పాండ్ వైకాపా కార్లాయంగా మార్చేసిన పాలకుల వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇవాల్టి నుంచి ప్రారంభంకానునన అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన , టిడిపి అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుపై గళమెత్తాలని నిర్ణయం తీసుకున న్నట్టు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణను ఈ ప్రభుత్వం అపహాస్యంగా మార్చిందన్నారు. ప్రతిపక్షం ఏదైనా తీర్మానం ఇచ్చినపుడు దాన్ని ఆమోదించకపోవటం, ఒక వేళ ఆమోదించినా టిడిపి సభ్యులకు దానిపై మాట్లాడే అవకాశమివ్వకపోవటం చేస్తున్నారని అన్నారు. అధికార పక్షానికి 7,8 గంటలు సమయమిస్తూ, ప్రతిపక్షానికి మాత్రం కనీసం 10 నిముషాలు కూడ ఇవ్వటం లేదన్నారు.. ప్రతిపక్షానికి ఇచ్చే అరకొర సమయంలో టిడిపి సభ్యులు మాట్లాడుతున్నప్పుడు, మంత్రులు, వైసీపీ అడ్డుతగులు తున్నారని అన్నారు.. ప్రజాగళం అసెంబ్లీలో వినిపించకుండా ప్రతిపక్ష సభ్యులను అడ్డుకుంటున్న పాలకపక్ష తీరును నిలువరిస్తూ, గట్టిగా పోరాడాలని నిర్ణయించుకున్నామన్నారు. 38 కేసుల్లో నిందితుడు, 158 స్టేలు తెచ్చుకున్న జగన్‌రెడ్డి నీతినిజాయితీలకు మారుపేరైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకి పంపారన్నారు. ఈ వాస్తవాన్ని ప్రజలు కూడ గమనించారన్నారు. అసెంబ్లీ జరిగే 5 రోజులు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులుఎత్తివేయాలని డిమాండ్ ప్రధాన అజెండాగా టిడిపి అధికారపార్టీపై పోరాడుతుందని తెలిపారు.

## రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

### ఐటి మంత్రి గుడివాడ అమర్నాథ్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని, సీఎం జగన్ నేతృత్వంలో తమ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తోందనా న్నరు. ఒక వేళ కేంద్రం జమిలి ఎన్నికలు నిర్వహించిన అందుకు సైతం తమ పార్టీ సిద్దంగా ఉందన్నారు. సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల కున్న నమ్మకం, వారి పట్ల ఆయనకున్న విశ్వాసమే విజయం పట్ల తమలో ఈ దీమాను దృఢంగా ఉంచిందన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై తమకు రాజకీయ కక్ష సాధింపు ఉద్దేశమే లేదన్నారు. గత అసెంబ్లీలో విపక్షనేతగా ఉన్న సీఎం జగన్ పట్ల చంద్రబాబు, అయ్యన్న తదితరులు వ్యవహరించిన తీరు, అనేక రకాలు అవమాన పరిస్థితులను మనస్సులో పెట్టుకునే వాళ్ళమన్నారు. చంద్ర బాబును జైలులో పెట్టించే వాళ్ళమన్నారు. చంద్రబాబు తప్పు చేసారు. అందుకు సాక్ష్యాలు సీఐడీ చూపిస్తు ందన్నారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. అక్కడే నిర్ణయాలు జరుగుతాయన్నారు. విశాఖలో అక్టోబరు 23 నుంచి ముఖ్యమంత్రి కార్యకలాపాలు ప్రారంభమగు తాయన్నారు. ఏ కేసులోనైనా నేరాన్ని వ్యవస్ధలను మేనేజ్ చేస్తూ కొంత కాలం తప్పించుకో వచ్చునన్నారు. చంద్రబాబు 15 ఏళ్ళపైగా తనపై వచ్చిన నేరాభియోగాల్లో స్టేలు తెచ్చుకుని ముందుకు నడుస్తున్నాడన్నారు. ఇప్పుడు స్టే అవకాశం లేకపోవడంతో బావురుమంటు న్నారన్నారు. స్ధానికంగా చంద్రబాబుపై టీడీపీనే స్పందించదు. ఇక్కడ ఓటు లేని కొంతమందితో పక్క రాష్ట్రాల్లోల భారీ ఆందోళన జరిగినట్లు టీడీపీ బిల్డ్‌ఆప్‌లు ఇస్తోందన్నారు.



# 8మంది విద్యార్థినిల జడలు కత్తిరించిన టీచర్ సస్పెన్షన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కాకినాడ తిలక్‌వీధిలో ఉన్న సూర్యనారాయణపురం సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల జెడలను కత్తిరించిన ఉపాధ్యాయునిపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. విద్యార్థినీ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత వస్త్రధారణ విషయంలో శ్రద్ధ కనబరచాలని హెచ్చరిస్తున్న ఉపాధ్యాయుని ఆదేశాలు లెక్క చేయకుండా విద్యార్థులు జుట్టు విరబూచుకుని రావడంతో కోపోద్రక్తురాలైన ఉపాధ్యాయుని మంగాదేవి 8 మంది విద్యార్థుల జెడలను కత్తిరించి వేయడం వివాదానికి తావిచ్చింది. తల్లిదండ్రులు ఆందోళన చెందడంతో పాఠశాల విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి విద్యార్థిని విద్యార్థుల నుండి వాంగ్మూలం తీసుకున్నారు. మండల విద్యాశాఖాధికారి వన్ గణేష్ బాబు, ఎంఈఓ 2 విచారణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా విద్యాశాఖ డివైఈఓ శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఉపాధ్యాయుని మంగాదేవికి సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు.

## చిక్కాల సత్యవతి మృతి బాధాకరం - లోకేష్ సంతాపం

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడలో టిడిపి నిర్వహించిన రిలేదీక్షలో పాల్గొని అస్వస్థతకు గురైన నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి మృతి బాధాకరమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర ఇ నారా లోకేష్ సంతాపం తెలిపారు.. సత్యవతి మృతితో పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకురాలిని కోల్పోయిందన్నారు.. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.. సైకో జగన్ చేయించే అక్రమ అరెస్టులు చంద్రబాబును ఏమీచేయలేవని, నిజాయితీ, పారదర్శక పాలన ఆయనకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.

# నేను తిరిగొచ్చేలోపు 'చంద్రబాబు జైల్లో ఉండాలి' అన్న మాట నిజం కాదా?

## లండన్ నుంచి రాగానే గన్నవరంలో భూమిని ముద్దాడిన ఘటన వాస్తవమే కదా

## సిఎం జగన్‌కు టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య సూటి ప్రశ్న

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** లండన్ వెళ్లేముందు మీరేం చేస్తారో తెలియదు ..నేను తిరిగొచ్చేలోపు చంద్రబాబు జైల్లో ఉండాలి' అని అధికారులతో చెప్పిన మాట నిజం కాదా? సిఎం సారూ.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు.. బుధవారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిరాధారమైన కేసును అంటగట్టి చంద్రబాబును జైలుపాలు చేశారన్నారు. కాగా జగన్‌చెప్పినట్టే జరిగింది, ఏ నేరం చేయకపోయినా నిరాధారమైన కేసులు మోపి తప్పుడు సాక్ష్యాలు సృష్టించారన్నారు. చంద్రబాబుకు ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్ ప్రస్టేషన్ అధికమై ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా చంద్రబాబునురాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టటం చాలా అన్యాయం అన్నారు. ఈ ఘటనపై అనేక మంది బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి జగన్ తాత్కాలిక ఉపశమనాన్ని పొందారని అన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అంటే బహుశా ఇదే కాబోలు అని వ్యాఖ్యానించారు.. తాను 16 నెలలు జైల్లో ఉంటే చంద్రబాబును 16 రోజులైనా సెంట్రల్ జైల్లో ఉంచాలన్నదే జగన్ ధ్యేయం అన్నారు. లండన్ నుంచి గన్నవరం చేరుకుని భూమిని ముద్దాడిన విషయం వాస్తవం కాదా?



చంద్రబాబును జైల్లో పెట్టాలన్న లక్ష్యం నెరవేరుతుండటంతో జగన్ లండన్ నుంచి గన్నవరం వచ్చాక గన్నవరంలో విమానం దిగి భూమిని ముద్దుపెట్టుకున్నది నిజం కాదా అని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినవారిని కౌగిలించుకుని నోట్లో స్వీట్లు కుక్కటం జగన్ కు చంద్రబాబుపై ఎంత ద్వేషం ఉందో తెలుస్తోం దన్నారు.. జగన్ అరెస్టు అయినపుడు జగన్ చెడు గురించి ప్రజలు పుంఖాను పుంఖాలుగా చెప్పుకున్నారని, చంద్రబాబు అరెస్టు అయినపుడు సైబరాబాద్ కట్టించింది చంద్రబాబే, హైటెక్ సిటీని కట్టించింది ఈయనే... మెరుగైన రోడ్లు నిర్మించింది కూడ చంద్రబాబే అని గొప్పగా చెప్పుకుంటున్నారని అన్నారు. మహిళా మంత్రి రజనీ కూడ చంద్రబాబు నాటిన మొక్కను నేను... పెరిగి పెద్దై మీ ముందుకొచ్చానని జగన్‌తో చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు.. మీ కేబినేట్‌లో ఒక వెకిలి మహిళా మంత్రి చంద్రబాబును అరెస్టు చేస్తే పరపురుషుల నోట్లో స్వీట్లు కుక్కుతూ పైశాచిక ఆనందం పొందింది నిజం కాదా? అని అన్నారు. అవినీతి పరులను అరెస్టు చేస్తే అవినీతి బయటపడుతుందని, కానీ చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి బయట పడుతోందన్నారు. జగన్ ఆదేశాలను పాటించే ఒక టీం తయారైంది:

జగన్ ఆదేశాలను పాటించే టీం ఒకటి తయారైందని, వారు జగన్ ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుతో జగన్ అవినీతిని కప్పిపుచ్చుకోలేరని, జగన్ రూ.43 వేల కోట్లు కొట్టేశారని సిబిఐ చెప్పిందని, జగన్‌పై సిబిఐ కోర్టులో 11 కేసులు నడుస్తున్నాయన్నారు.. ప్రతిశుక్రవారం కోర్టు మెట్లు ఎక్కుతున్నారు కదా.. ఇంతటిఅవినీతి చరిత్ర కలిగిన జగన్ చంద్రబాబుపై కేసు పెట్టటం, అరెస్టు చేయటం బాధాకరమని అన్నారు. ఓడిపోతానని తెలిసే జగన్ ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

# వచ్చేవారం తెలుగు రాష్ట్రాల మీదుగా మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్?

## పెండేకల్లు-గుత్తిల మీదుగా - పిఎంఓ కార్యాలయం ఆదేశాలకై ఎదురు చూస్తున్న ద.మ.రైల్వే



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య వచ్చే వారం నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే జోన్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు సంబంధిత రైల్వే జోనల్ ఉన్నతాధికారులు తాత్కాలికంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలకు సంబం ధించిన వేళలను రూపొందించి రైల్వే బోర్డు పరిశీలన నిమిత్తం న్యూఢిల్లీకి పంపినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. ఈ నెల 24 లేదా 25 తేదీల్లో ఈ రైళ్లను ప్రారంభం కానుంది. పెండేకల్లు-గుత్తి మార్గం మీదుగా కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య 609.81 కిలోమీటర్ల దూరాన్ని, 8:30 గంటల్లో గమ్యస్థానాలకు చేరుకుంటుంది. బుధవారం మినహా వారంలో మిగిలిన 6 రోజుల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి ఉదయం 5:30 గంటలకు బయల్దేరి, మహబూబ్‌నగర్ 6:59/7:00, కర్నూలు సిటీ8:39/40, అనంతపురం 10:54/55, ధర్మవరం (క్రూ చేయింజ్)11:25/30, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి మధ్యాహ్నం 2:45 గంటలకు బయల్దేరి, ధర్మవరం (క్రూ చేయింజ్) 05:15/20, అనంతపురం సాయంత్రం 5:40/41, కర్నూలు సిటీ రాత్రి 7:50/51, మహబూబ్ నగర్ 09:39/40, కాచిగూడకు రాత్రి 11:15 గంటలకు చేరుకుంటుంది. ఈ మేరకు ప్రధానమంత్రికార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్‌రాగానే 24,25 తేదిల్లో రైలు పట్టాలు ఎక్కనుంది.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సౌదీ అరేబియాలో భారీ నిరసనలు

## తప్పుడు కేసులు పెట్టి వేధించటం దుర్మార్గమని ఆందోళన

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పదిరోజులుగా గల్ఫ్ వ్యాప్తంగా అభిమానులు, పార్టీనేతలు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సౌదీ అరేబియా రాజధాని రియాద్ నగరంలో అతిపెద్ద నిర్మాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న వందలాది స్కిల్డ్ వర్కర్లు నిరసన తెలిపారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ పథకాల ద్వారా లబ్దిపొందిన ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్‌స, హెవీ ఎక్విప్‌మెంట్ ఆపరేటర్లు, వెల్డర్లు, సాంకేతిక నిపుణులు నిరసనలో పాల్గొన్నారు.. చంద్రబాబుపై తప్పుడు కేసులతో వేధించటం అన్యాయం, బాధాకరమని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధినేత అరెస్టుకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలను ఖండించారు.. చంద్రబాబు ప్రవేశపెట్టిన స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రాల్లో శిక్షణ పొందిన తాము నేడు సౌదీలో సంతోషంగా ఉద్యోగాలు చేసుకుంటున్నామని అందుకు కారణమైన చంద్రబాబుపై నేడు ప్రభుత్వం కేసులు పెట్టటం దుర్మార్గమని అన్నారు.. ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మద్దతు తెలిపిన తనజీబు, జుబైల్, దమ్మామ్, ఛబర్, రియాద్, చంద్రబాబు అభిమానులు అందరికీ పేరు పేరునా సౌదీ అరేబియా టిడిపి అధ్యక్షుడు ఖాలిద్ సైఫుల్లా, ఎన్నారై టిడిపి గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.



రియాద్‌లో అతిపెద్ద ప్రాజెక్టు వద్ద నిరసన తెలియజేస్తున్న స్కిల్స్ వర్కర్లు

# బ్రేక్ బైండింగ్‌తో నిలిచిన ఫలక్‌నుమా - ప్రయాణికుల బెంబేలు

## సిబ్బంది అప్రమత్తం : లోపాన్ని సరిచేశాక బయలుదేరిన వైనం

**పెదకూరపాడు (పల్నాడుజిల్లా), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌నుంచి హౌరా వెళ్లే ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ పెదకూరపాడు లింగంగుంట్ల సమీపంలో బ్రేక్‌డౌన్ అయి ఒక్కసారిగా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు భయభ్రంతులకు గురయ్యారు. ఈసంఘటన బుధవారం రాత్రి జరిగింది. సుమారు 15 నిముషాలపాటు నిర్మానుష్య ప్రదేశం పంట పొలాల మధ్య రైలు నిలిచిపోయింది. పెదకూరపాడు రైల్వేస్టేషన్ సమీపంలో 25 కిమీ వద్ద నిలిచిపోవటంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ప్రయాణికులు ఆందోళన చెందారు.. అకస్మాత్తుగా బ్రేక్ బైడింగ్ అవ్వటంతో ప్రయాణికులు పెద్దపెద్దగా కేకలు వేశారని స్థానికులు తెలిపారు. బ్రేక్ బైడింగ్ అధికశాతం గూడ్స్ రైళ్లకు జరుగుతుందని అయితే ఎక్స్‌ప్రెస్‌లకు జరగటం అరుదు అని నిపుణులు తెలిపారు. అనంతరం స్టేషన్ సిబ ంది అప్రమత్తమై సాంకేతిక లోపాన్ని పరిష్కరించటంతో 15 నిముషాల ఆలస్యంతో ఫలక్‌నుమా బయలు దేరింది. విజయవాడకు 9 గంటల 20 నిముషాలకు గమ్యాన్ని చేరుకోవాల్సి ఉండగా, 30 నిముషాలు అయ్యిందని ప్రయాణికులుతెలిపారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 21 సెప్టెంబర్, 2023




ప్రజా సమస్యల పరిష్కారమే

## జగనన్నకు చెబుదాం..



ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుంది -కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్‌లతో ఆడారి

11లో

సమస్యల పరిష్కార ధ్యేయమే

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



చేతులు ఊపి, మాటలు చెప్పి వెళ్లిపోవడానికి రాలేదు

11లో

యాదవ కుల సంక్షేమ సంఘానికి

## స్థలం కేటాయింపుపై సీఎంకి ధన్యవాదాలు

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

యాదవ సామాజికవర్గం భనవ నిర్మాణం కోసం స్థలం కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. విశాఖ నగరంలో యాదవ కులసంక్షేమ సంఘానికి విశాఖలో స్థలం లేనందున రాష్ట్ర ముఖ్య మంత్రికి నగర మేయర్ వినతి పత్రం అందజేశారు. నేడు రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో విశాఖ నగరం ఎండాడ ఎన్హెచ్-5 వద్ద ఆర ఎకరం స్థలం కేటాయిం పుపై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు స్థల కేటాయింపుకు సహకరించిన మిగతా 11లో

# త్వరలోనే విశాఖకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి....

### నిర్మాణాలు పూర్తవ్వడమే ఆలస్యం ఇక షిఫ్టింగే...!



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా వీలైనంత త్వరగా సీఎం పాలన సాగించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగు తున్నాయి. ఇక్కడ నుంచే పాలన కొనసాగేలా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసికుంది రాజధాని మార్పు వికేంద్రీకరణ లాంటి అంశాలు కోర్టుల్లో విచారణ జరుగుతున్నప్పటికీ వీలైనంత త్వరగా విశాఖకు సీఎం నివాసాన్ని మార్చాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది ఆ దిశగా అడుగులు వేస్తోంది. వాస్తవానికి సెప్టెంబర్ నుంచే విశాఖకు ముఖ్యమంత్రి షిఫ్ట్ కావాలని ముందుగా అనుకున్నప్పటికి.. దసరాకు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం అక్కడ జరుగుతున్న నిర్మానాలను వేగవంతం చేశారు. సివిల్ వర్క్ పూర్తై ప్రస్తుతం ఇంటీరియర్ వర్క్‌ను స్పీడ్ ఆప్ చేశారు. ఇంటీరియర్ పనులు కూడా మరో 15రోజుల క్రితం విశాఖకు వచ్చి నిర్మాణాలను స్వయంగా పరిశీలించారు జిల్లా కలెక్టర్ జీవీఎంసీ వీఎంఆర్‌డీఏ ఇతర అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేశారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే ఏ క్షణమైనా రావడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అందుకు అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సుబ్బారెడ్డి కూడా అధికారులకు మిగతా 11లో

## ఇస్రోకు దండిగా నిధులిచ్చి ప్రోత్సహించాలి

### చంద్రయాన్-3 విజయంపై చర్చలో విజయసాయి రెడ్డి సూచన



విశాఖపట్నం, స్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

ఒక బ్లాక్‌బస్టర్ సినిమా నిర్మాణానికయ్యే బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుతో చంద్రయాన్-3 ప్రయోగానిన విజయవంతంగా చేపట్టి అంతరిక్షప్రయోగాల్లో భారత కీర్తి పతాకాన్ని ఎగరేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు దండిగా నిధులు కేటాయించి ప్రో త్సాహించాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. భారత అంత రిక్షయాత్రలో మహోజ్వల ఘట్టం-చంద్రయాన్ విజ యం అన్న అంశంపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతీ ఒక్కరూ అభినందనీయ మన్నారు. భారత అంతరిక్ష మిగతా 11లో

గణపతి హోమం,

## మహా చండీహోమం నిర్వహించిన గంటా సతీమణి



11లో

## నారా బ్రాహ్మణి సారధ్యంలో పనిచేస్తాం

### రాబోయే ఎన్నికలలో జగన్‌ని ప్రజలు రాజకీయ సమాధి చేస్తారు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

దివంగత ఎన్టీఆర్ ఏ మహూర్తంలో టీడీపీని పార్టీని ప్రారంభించారో గానీ, ఎన్నో ఒడిదిడుకులను, సంక్షోభాలను ఎదుర్కొందని మాజీ మంత్రి, పోలీట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు స్కిల్ డవలప్‌మెంట్ తోపాటు పలు కేసుత్లో చంద్రబాబు నాయుడు అరెస్టు చేసినట్లే, లోకేష్‌ను జైళ్లలో పెడితే పార్టీ పరిస్థితిపై సీనియర్ నాయకులం ఢిల్లీలో చర్చించామన్నారు. ఢిల్లీలో మూడు రోజులు ఉన్నామని, అందులోభాగంగా పార్టీ భవిష్యత్తుపై ప్రస్తావన మిగతా 11లో

చట్టసభల్లో 33శాతం

## మహిళా రిజర్వేషన్ కల్పించిన మోడీకి ధన్యవాదాలు

-బిజెపి



11లో

## మళ్ళీవార్ వన్‌సైడా.. గెలుపు ధీమాలో వైసిపి

జనసేన టిడిపి మధ్యపొత్తు ఓకే కానీ.. జనసేనకే టికెట్ ఇవ్వాలంటున్న గెడ్డంబుజ్జి .. రెండుపార్టీలు కలిసి పనిచేస్తేనే వైసిపికి పోటీ!! -రాష్ట్ర భవిష్యత్ కోసం ఒకఅడుగు తగ్గాలి అంటున్న పవన్‌కళ్యాణ్!! -పవన్ మాటలు పేటలో వర్క్ అవుట్ అయ్యేనా!!



11లో

## పార్లమెంటరీ ఆర్థిక స్థాయి సంఘ సభ్యునిగా ఎంపికైన బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నామినేట్



11లో

జిల్లా కోర్టు సముదాయం వద్ద

## చంద్రబాబు అరెస్టుకు నిరసన గళం



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కోర్టు సముదాయం వద్ద చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యతిరేకిస్తూ నిరసన గళం విప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మీద రాజకీయ కక్ష తోడే అక్రమకేసులు పెట్టారని అరెస్టు చేసే విధానం చట్ట వ్యతిరేకంగా ఉందని చెప్పకొచ్చారు. రాష్ట్రంలో మిగతా 11లో

రైతులకు పాసుపుస్తకాలు

## పంపిణీ చేసిన జెడ్పీటీసీ అనురాధ



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం లోని సూదివలస గ్రామంలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగం గా 309 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కావడంతో స్థానిక జెడ్పీటీసీ అనురాధ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, ఎమ్మార్వో స్థానిక ప్రజాప్రతి నిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు కొరకు

## ఆక్రమణలు తొలగించండి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

శ్రీ సంపత్ వినాయగర్

## స్కందగణపతిగా భక్తులకు దర్శనం



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఆశీల మెట్ట సంపత్ వినాయగర్ ఆలయంలో బుధవారం శ్రీ గణపతి స్కంద గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. గణనాధునికి ప్రత్యేక పూజలు చేయగా దర్శించు కునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. వేలాది మంది గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం 17వందల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయం ఆవరణలో సంస్కాతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కోడికత్తి కేసులో సిఎం జగన్ హాజరుపై

## ఎన్ఐఏ కోర్టులో వాదోపవాదాలు

### తదుపరి విచారణ ఈనెల 29కి వాయిదా



11లో

రైవాడ కెనాల్ కార్మికుల

## సమస్యల పరిష్కారానికి కృషి

-జెడ్పీటీసీ అనురాధ



11లో

## చంద్రబాబు అరెస్టు చాలా తప్పు

### దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ



11లో

### పూటకో ప్రకటన... వారానికో వ్యాఖ్య...

అదిగో పులి... అంటే... ఇదిగో తోక అన్నట్టుంది విశాఖ రాజధాని వ్యవహారంపై జగన్ మోహన్‌రెడ్డి ప్రకటన... ఈ చివరి 100 రోజుల సమయంలో విశాఖలో కాపురం అంటూ హడావుడి ఎందుకు..? - ప్రశాంత విశాఖకు రాజధాని తెస్తారో లేదో తెలియదు కానీ... రౌడీల రాజ్యం మాత్రం ఇప్పటికే తెచ్చేశారు.... ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాసరావు

11లో

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థులు



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్కూల్‌గేమ్సు ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19వతేదీన ఎంజెపిబిసిడ్లఆర్ స్కూల్ సింహాచలం నందు జరిగిన అండర్-14, అండర్-17 బాలుర అలాగే బాలికల హ్యాండ్‌బాల్ జిల్లాస్థాయిపోటీలనందు శ్రీప్రకాష్ విద్యార్థులు అండర్-14 బాలికల విభాగంలో 3,బాలురవిభాగంలో 1 అలాగే అండర్-17 బాలురవిభాగంలో 3, బాలికల విభాగంలో 4ఎంపికయ్యారని హెచ్‌ఎం డివిశ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఎంపికైన వీరు ఈనెల 29వతేదీనుండి గుంటూరుజిల్లా తెనాలిలో ఏఎస్ఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభచూపిన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి, వైఎస్‌ప్రిన్సిపాల్ అపర్ణ, కోచ్‌లు సురేష్, బాలరాజు తదితరులు అభినందించారు.

## చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వయంభూ విఘ్నేశ్వరుడు

చోడవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా స్వామివారు మూడో రోజు చందన అలంకరణలో కార్యసిద్ధి వినాయకునిగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జాము నుంచి స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తొలిపూజ ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్వామివారి పూజలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జయదేవ్ స్వయంభూ దినేశ్వర స్వామివారి దేశస్థానం చైర్మన్ ఉప్పల సతీష్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, కొడమంచిలి వెంకటరావు, సంగీస విఘ్నేష్ ఆధ్వర్యంలో స్వామివారికి చందన అలంకరణ పుష్పాలంకరణ నిర్వహించారు. సరిపల్లి భాస్కరమ్మ వారి శష్యబృందం విశాఖ వారిచే సంపూర్ణ సుందరకాండ పారాయణం నిర్వహించారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బీసీ సంఘాలు రిలేనిరాహార దీక్ష



చోడవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ అందుకు నిరసనగా చోడవరం టీడీపీ కార్యాలయం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహ్వార దీక్షలు కొనసాగుతున్నాయని చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల గల బీసీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రాజు చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్లు నాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నిజాయితీ నిలకడగా తెలుస్తుందని రానున్నవి మంచి రోజులని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని చంద్రబాబు లోకేష్ ప్రజలలో ఆదరణ పెరుగుతుండటంతో అది చూసి ఓర్వలేక తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఈ పరిణామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి రాక్షస పాలన కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సద్ధింగా వున్నారన్నారు. దేశ విదేశాలలో చంద్రబాబు నాయుడుకు మద్దతుగా వంద దేశాలకు పైగా ఆయన వెంట వున్నారని మేమంతా చంద్రబాబు తోనే నినాదలతో రోడ్లపై ర్యాలీలు నిర్వహిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి మాట్లాడిన మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. జగన్ పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో బొడ్డేడ నాగగంగాధర్, గోకివాడ కోటేశ్వరరావు, కర్రి కోటేశ్వరరావు, జెట్టి మాణిక్యం, దేవరపల్లి వెంకట అప్పారావు, బాలిబోయిన దేముడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ముదుసు గోవింద, దారా నూకరాజు, ఈర్లె శ్రీనివాస్, గొర్లె సుధాకర్, హనుమంతు, నూకరాజు, మాజీ జెడ్పీటీసీ మచ్చిరాజు, దొడ్డి కిషోర్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొడ్డిచెర్ల పిహెచ్‌సికి కుర్చీలు వితరణ

నక్కపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని గొడ్డిచెర్ల పిహెచ్‌సికి జిల్లాప్లాస్టిక్ అసోషియేషన్ కుమారరెడ్డి సహకారంతో ఎపిఐఐసి ఇడి మండలప్రత్యేకాధికారి త్రినాధరావు ఆసుపత్రి వైద్యాధికారి మురళీకృష్ణారెడ్డికి మండలపరిషత్ కార్యాలయంలో కుర్చీలను అందచేసారు. ఆసుపత్రిలో రోగులు కుర్చీలు లేక నిలబడి ఉండటం చూసి వారికి కుర్చీలను సమకూర్చాలన్న మంచి ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ అసోషియేషన్ ముందుకువచ్చి అందచేసారని డిప్యూటీకలెక్టర్ త్రినాధరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ మున్సిఫల్ అడ్మినిస్ట్రేట్ రాష్ట్రడైరెక్టర్ వీసంరామకృష్ణ,ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, ఎండీఓ శ్రీనివాసరావు, తహసిల్ధార్ అంబేధ్కర్, ఏవో దెందుకూరి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా వినాయకచవితి వేడుకలు

నక్కపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



వినాయకచవితి సంధర్భంగా మండలంలోని భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మొదలకుని పెద్దవారి వరకూ ప్రత్యేకమైన రీతిలో ప్రత్యేక పందిర్లువేసి ఆస్వామిని ఏర్పాటుచేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని అన్నిచోట్ల కన్నులవైభవంగా వినాయకచవితి జరుపుకున్నారు. వెంకటనగర కోలనీ, అద్దాలవీధి, పలివెలవీధి, వేంపాడు,కొత్తపేట, అవ్వారవీధి, రాజీవ్‌నగర్ కోలనీల్లో భక్తులను స్వామివారు విశేషంగా ఆకట్టుకుంటుంది. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసంనానాజీ స్వామివారితో ఆలయానికి ఊరేగింపుగా పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఒడ్డుమెట్ట వినాయకునికి లడ్డూప్రసాదం

నక్కపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని దేవవర ం శివారు ఒడ్డిమెట్ట లక్ష్మీవినాయక ఆలయంలో వినాయక చవితి సంధర్భంగా జరిగే కార్యక్రమాల్లో భాగంగా భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు.ఈమేరకు నక్కపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేడేటిశంకర్ 16కేజీల లడ్డూప్రసాదం స్వామివారికి మరో 16కేజీల లడ్డూ ప్రసాదం భక్తులకు పంపిణీచేసారు. ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమం అనంతరం మాజీజిల్లాగ్రంధాలయసంస్థ ఛైర్మన్ తోటనగేష్ ఆధ్వర్యంలో ఆలయఅధికారులు అందచేసారు. ఇదేకాకుండా భక్తులకు మరో 16కేజీల లడ్డూప్రసాదం పంపిణీచేసారు. వీరితోపాటు మాజీ వైకాపా ఎంపిటిసిలు దండు బలరాంరాజు, గొర్లనరసింహమూర్తి, చంటిరాజు, రమణ, పైలాసూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీగడ్డపై పేట టిడిపి నాయకుల నిరసన



నక్కపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

టిడిపి జాతీయఅధ్యక్షులు మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ పాయకరావుపేట టిడిపి నాయకులు దేశరాజధాని ఢిల్లీలో ఎంపిలు నిరసన తెలిపిన సంధర్భంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు, మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత న్యాయకత్వంలో మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీమంత్రి గంటాశ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాపార్టీప్రధానకార్యదర్శి లాలంకాశీనాయుడు, రాష్ట్రపార్టీనాయకులు వినోద్‌రాజు, పార్టీనాయకులు గోసల ఉపమాకస్వామి కుమారుడు శ్రీకాంత్, కొప్పిశెట్టిబుజ్జి, పద్మా, చిక్కాలశ్రీను, జిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్‌కు బియ్యం సరఫరా చెయ్యాలి

నక్కపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త




సంక్షేమహాస్టల్‌కు బియ్యం సరఫరా చెయ్యాలని దళితసేవపరిరక్షణ జిల్లాఅధ్యక్షులు యాదగిరిదాసు, డీకేఎస్ఎస్ దళితకులాల సంక్షేవ సేవాసంఘం జిల్లాఅధ్యక్షులు చిట్లచలపతి డిమాండ్‌చేసారు. మండలకేంద్రంలోని గురుకుల హాస్టల్‌వద్ద స్థానిక విలేఖరులతో వారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా ప్రభుత్వంలో అనేకమంది బాలికలు ఆసుపత్రిపాలైన సంఘటన మీడియాద్వారా అందరికీ తెలిసిందే అన్నారు. రెండునెలల క్రితం ఎన్టీఆర్ జిల్లాలో కూడా హాస్టల్లోని విద్యార్ధులు కలుషిత ఆహారం వలన ఇబ్బందులకు గురయ్యారన్న విషయాన్ని గుర్తుచేసారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పుడైనా సంక్షేమహాస్టళ్ళకు సన్నబియ్యం సరఫరా చెయ్యాలని వారు డిమాండ్ చేసారు. ఈమేరకు ఈనెల 23వతేదీన దళిత ప్రతినిదులగర్జన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారితోపాటు అనకాపల్లి జిల్లావిజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఅప్పలరాజు ఉన్నారు.

## జెడ్పీటిసి నూకరాజును పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త

భూవివాదానికి సంభంధించి ప్రత్యర్థివర్గ కర్రలదాడిలో తీవ్రంగా గాయపడి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జెడ్పీటిసి వారానూకరాజును పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు. దాడికిగల కారణాలను, తదితరాలను అడిగితెలుసుకున్నారు. ఎంతమంది,ఏమేరకు గాయాలపాలైంది అన్నవిషయాలను ఆరాతీసారు. అలాగే ప్రస్తుతం అందుతున్న చికిత్సవివరాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి వెంట ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపినేత గాడిసత్యనారాయణ, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల చాకచక్యం దొంగిలించబడిన 20బైక్‌లు స్వాధీనం

### కొయ్యూరు పోలీసులను అభినందించిన చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

కొయ్యూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త



దొంగిలించబడిన 20బైక్‌లను, ఐదుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న సంఘటనది. ఈ విషయమై చింతపల్లి అదనపుఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ బుధవారం బైక్‌లను, నిందిలను చూపించారు. కొయ్యూరు మండలం, రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన మొల్లేటి అంజి అనే వ్యక్తికి చెందిన పల్సర్‌బైక్‌ను ఆగస్టు 25రాత్రి తనింటి ఆవరణలో పార్క్‌చేసి నిద్రించి, మరసటిరోజు ఉదయానికి బైక్ చోరీకి గురవడాన్ని గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదుచేయగా, కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, తమసిబ్బందితో కలిసి చాకచక్యంగా దర్యాప్తు చేపట్టారు. ఇందులోభాగంగా ఈనెల20న దొడ్డవరంలో కొయ్యూరు పోలీసులు వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా, నెంబర్‌ప్లేట్స్, రికార్డులు సక్రమంగా లేని బైక్‌లను గుర్తించి తద్వారా క్షుణ్ణంగా ఆరాతీసి బైక్‌చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను గుర్తించి వారివద్దనుండి 20బైక్‌లను స్వాధీనంచేసుకున్నారు. ఈమేరకు బుధవారం చింతపల్లి అదనపుఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ కొయ్యూరుపోలీసు అధికారులను అభినందించి, ప్రశంసాపత్రాలు అందించారు.

## జెడ్పీటిసి వారా నూకరాజుపై దాడి

### జెడ్పీటిసితోపాటు గాయాలపాలైన మరో ముగ్గురు కుటుంబీకులు



కొయ్యూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త

అధికారవైసిపికి చెందిన కొయ్యూరు జెడ్పీటిసి వారానూకరాజుపై కొంతమంది కర్రలతోదాడిచేసి, జెడ్పీటిసితోపాటు అతని కుటుంబీకులను ముగ్గురిని తీవ్రగాయాలపాలుచేసిన సంఘటన బుధవారం మండలంలో హాట్‌టాబిక్‌గా మారింది. ప్రాధమిక సమాచారం ప్రకారం..జెడ్పీటిసి వారానూకరాజుకు రోలుగుంటమండలం, ఛటర్జీపురం గ్రామస్థులకుమధ్య గతకొంతకాలంగా భూవివాదం కొనసాగుతున్నట్టు తెలుస్తోంది.గతంలో పలుమార్లు వాగ్వాదాలు చోటుచేసుకున్న సంధర్భంలో మరలా భూమిలోనికి అడుగుపెడితే ఊరుకోబోమంటూ ఛటర్జీపురం గ్రామస్థులు హెచ్చరించిన నేపథ్యంలో బుధవారం జెడ్పీటిసినూకరాజు, అతని కుమారుడు వారాకన్నబాబు, కుటుంబీకులు చిననూకరాజు, వెంకటేష్ తదితర ఏడుగురు వ్యక్తులు ఛటర్జీపురం భూమిలోనికి వెళ్లడంతో ఆగ్రహానికిగురైన ఛటర్జీపురం గ్రామస్థులు కర్రలతో దాడిచేసి జెడ్పీటిసి వర్గీయులను తీవ్రంగాకొట్టిగాయపర్చినట్టు తెలిసింది. ఈ దాడిలో జెడ్పీటిసినూకరాజుతోపాటు కుటుంబీకులు వారాకన్నబాబు, చిననూకరాజు, వెంకటేష్‌లు తీవ్రంగా గాయపడటంతో వీరిని డౌనూరుపిహెచ్‌సిలో ప్రధమచికిత్స అందించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ సంఘటన ప్రస్తుతం మండలంలో తీవ్రచర్చనీయాంశమైంది. ఈ సంఘటనకు భూవివాదమే కారణమైతే, ఆ వివాదంలో ఇరువర్గాలో ఎవరిది తప్పయిఉంటుంది? ఎవరిది ఒప్పు అయిఉంటుంది?అంటూ మండలవాసులు పలురకాలుగా అంచనాలు వేసుకుంటూ చర్చించుకుంటున్నారు. కాగా ఈ సంఘటనపై రోలుగుంటపోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.


## యువకుడు హత్య -వివాహేత సంబంధంమే కారణమని అనుమానం

మాకవరపాలెం సెప్టెంబరు 20 ప్రభాతవార్త



వివాహేతర సంబందానికి మధ్యం మత్తు తోడవ్వడంతో యువకుడు హత్యకు దారితీసింది. ఈమేరకు మాకవరపాలెం మండలం రామన్నపాలెం సమీపంలో అన్‌రాక్ కంపెనీ రోడు ్డలో జరిగిన యువకుని హత్య ఒక్కసారిగా ఇక్కసారిగా మండల వాసులకు ఉల్లికి పడేలా చేసింది.విశ్వసనీయ సమాచారం మేరకు హత్యజరిగిన తీరును చుట్టుప్రక్కల చెబుతున్న చర్చించుకుంటున్న మేరకు మండంలోని దుంగలవానిపాలెం గ్రామానికి చెందిన దనిమిరెడ్డి రవి(30)అన్‌రాక్ రోడ్డులో తెల్లవారు సమయానికి విగతజీవిగా పడిఉండడం స్థానికులు గుర్తించారు. ఈమేరకు అవిషయం ధారాలంగా వ్యాపించడం పోలీసలకు సమాచారం తెలిసింది. దీంతో స్థానిక ఎస్సై రామకృష్ణారావు తన సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకోవడంతో అపస్మారస్థితిలో ఉన్న యువకుడు హత్యచేయబడినట్లు పోలీసులు ప్రాధమిక నిద్దారణకు వచ్చారు. మృతిచెందిన రవి తలపై ఎవరో గుర్తితెలియని హంతకులు పెద్దరాయిలో కొట్టడంతో రక్తస్రావమై మృతిచెందినట్లు పోలీసులు అనమానిస్తున్నారు. మృతుడు రవి దుంగలవానిపాలెం చెందిన వ్యక్తిగా గుర్తించి వారి బందులకు సమాచారం అందించారు.కాగా దుంగలవానిపాలెం గ్రామానికి చెందిన రవికి గతంలో రాచపల్లి చెందిన ఒక వ్యక్తితో వివాధం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇరువు మధ్య ఒక వివాహేతర సంబందంలో ఒక మహిళ కోసం తరుచూ గొడవ పడినట్లు తెలిసింది. ఈరోజు హత్యకాబడిన దనిమిరెడ్డి రవి మృతికి ఈవివాధమే కారణమై ఉందవచ్చున్న కోణ ంలో పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. రవి హత్యలో ఇతనుతోపాటు మరో ముగ్గురు వ్యక్తులు ముందు మత్తుగా మధ్యం సేవించి ఉంటారని వీరిమద్య పాత గొడవలు కారణంగానే హత్య దారితీసి ఉండవచ్చునని పలువు చర్చించుకుంటున్నారు.హత్య జరిగిన తీరును చూసు ్తంటే ఉద్దేశపూర్తగానే తొలిత రోడ్డు ప్రక్కనే ఉన్న ముదుముకు హతుడు తలను భలంగా కొట్టడంతో అప్రాంతం రక్తంతో నిండిపోయింది.అంతటితో అగని హంతకులు మృతుని తలపై పెద్దబండరాయితో కొట్టినట్లు అరాయికి ఉన్న రక్తపు మరకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాగా సంఘటన స్థానికి నర్సీపట్నం ఎఎస్పీ అదిరాజ్ రాణా సింగ్ చేరుకొని హత్య జరిగిన ప్రాంతంలో పరిశీలించారు. కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య పాల్గొన్నారు.కాగా మృతుని సోదరుడు దనిమిరెడ్డి సత్యన్నారాయణ జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాధు చేసాడు.

## క్రీడల వలన పిల్లలకు టీంవర్క్ నాయకత్వ లక్షణాలు అలవడుతాయి



గాజువాక,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

క్రీడల వలన పిల్లలకు టీం వర్క్ నాయకత్వ లక్షణాలతో పాటు ఒత్తిడిని తట్టుకునే శక్తి అలవడుతాయని జిల్లా విధ్యాధికారిణి యల్ చంద్రకళ అన్నారు. జీవీయంసీ 87వ వార్డు కణితి హైస్కూల్ లో విశాఖ జిల్లా స్థాయి బాల-బాలికల వాలీ బాల్ అండర్ -17 క్రీడా పోటీలకు ఎంపిక ప్రక్రియను డి.ఇ.ఓ యల్ చంద్రకళ, భారత జాతీయ క్రికేట్ టీంకు ప్రాతినిద్యం వహిస్తున్న క్రికెటర్ కె.ఎస్.భరత్‌లు ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ చంద్రకళ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అతిథ్యంమిస్తున్న కణితి హై స్కూల్ యాజమాన్యానికి, సిబ్బందికి దన్యవాదాలు అని అన్నారు. ఈ ఎంపికలో సుమారు బాలలు 600,బాలికలు 400మంది వివిధ స్కూల్ నుంచి పాల్గొన్నారని, బాలలలో 18మంది, బాలికలలో 18 మంది ఎంపిక చేసినట్లు, మరింత శిక్షణనిచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ నెలాఖరున విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. జాతీయ క్రికేటర్ భరత్ మాట్లాడుతూ గెలుపు ఓటమిల కంటే ఎంత నిబద్ధతతో ఆడామన్నదే ముఖ్యమని అన్నారు. జీవితంలో ఒత్తిళ్ళను ఎదుర్కోవడానికి ప్రతీ ఒక్కరూ క్రీడా స్పూర్తిని అలవర్చుకోవాలన్నారు. క్రీడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయాన్ని అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డిలు ఎం.మన్నాజీ, వి.ఎస్.కె. వర్మ, రాంకుమార్, సునంద్, 87వ వార్డు వైకాపా నాయకులు కొమటి శ్రీనివాసరావు, ప్రగడవేణుబాబు, బొడ్డగోవింద్, ముద్దపు దామోదర్, చిత్రాడ రమణ, దుగ్గపు దానప్పలు క్రీడా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 34గ్రామాల్లో జగన్నన భూహక్కు శాశ్వత భూరక్ష సర్వే పూర్తి

### మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జగన్నన భూహక్కు శాశ్వత భూరక్ష పథకంలో భాగంగా మండలంలో 34 గ్రామాల్లో 12,325.27 ఎకరాల్లో సర్వే పూర్తి అయ్యిందని మండల తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు.

## మాతా శిశు సంక్షేమమే పోషకాహార మాసోత్సవ కార్యక్రమ లక్ష్యం

### రాజవొమ్మంగి సిడిపిఓ యల్. దేవమణి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

మాతా, శిశు సంక్షేమానికి గర్భవతులు, బాలింతలు నిత్యం చేయాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను తెలిపేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే పౌష్ఠికాహార మాసోత్సవం అని రాజవొమ్మంగి సిడిపిఓ యల్.దేవమణి అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సెక్టార్ స్థాయి కార్యక్రమం సూపర్‌వైజర్ సింగిరెడ్డి అమ్మాజీ అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వడీ కేంద్రాలు ద్వారా అందించే వైయస్.ఆర్.కిట్లు, గ్రుడ్లు, పాలు సంబందిత లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకుకూరలు, పప్పు దినుసులులో పోషక విలువలు ఉంటాయని ఆహారంగా తీసుకోవాలని సూచించారు. పోషకాహారంతో బాటు వైద్యులు సలహాలను పాటించాలన్నారు. ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యసేవలను పొందాలని సిడిపిఓ అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో శరభవరం సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, పప్పుల పైడమ్మ, ముర్ల లక్ష్మి, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్ అమ్మాజీ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## పోలవరం ప్రత్యామ్నాయ అటవీప్రాంతంలో తాటిటెంకలు నాటే కార్యక్రమం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి రేంజ్ జెడ్డంగి గ్రామ మడేరు ఆనకట్ట ఎదురుగా ఉన్న కొండ ప్రాంతం చుట్టూ తాటి టెంకలు నాటే కార్యక్రమం బుధవారం సెక్షన్ ఆఫీసరు యం.సుబ్బయ్యమ్మ పర్యవేక్షణలో జరిగింది. ఈసందర్భంగా రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర మాట్లాడుతూ పోలవరం ముంపులో అటవీశాఖ భూములకు నష్టం వాటిల్లగా దానికి ప్రత్యామ్నాయంగా కొండ ప్రాంతం చుట్టూ భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సరిహద్దుల్లో తాటిటెంకలను నాటిస్తున్నట్లు తెలిపారు. తాడిచెట్లు సరిహద్దులుగా ఉంటాయన్నారు. జెడ్డంగిలో 40 హెక్టార్లు, గొందోలు, ఎల్లవరంలో కార్యక్రమం జరుగుతున్నట్లు రేంజర్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో రేంజర్ అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసరు సుబ్బయ్యమ్మ, బీట్‌ఆఫీసరు నరేష్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్డంగిలో సామూహిక లక్ష్మీగణపతి హోమం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ప్రక్కనే ఉన్న ఏడూళ్ళమ్మ తల్లి ఆలయంలో గణపతినవరాత్రులు సందర్భంగా చవితి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో సామూహిక లక్ష్మీగణపతి హోమం జరిగింది. దంపతులుతో పూజారి ఈమని లక్ష్మీనరసింహ సామూహికంగా ఆచమనం, మూల విరాట్ గణపతి పూజ, హోమాన్ని చేయించారు. ఉండ్రాళ్ళు, చెరుకుగడలు, తెల్లజిల్లేడు పూలు, ధాన్యం, వెలగపండ్లు, మారేడు వంటి ఫలాలను గణేశ్వరుని ముందు ఉంచి పూజలను చేసారు. నవరాత్రులు పూజల్లో లక్ష్మీ గణపతి హోమం మంచిదని లక్ష్మీనరసింహ అన్నారు. ఈకార్యక్రమంలో వెలనాటి వినయ్ దంపతులు, సుంకు నాగప్రసాద్, సుంకర సూర్యప్రకాశం, కురుముళ్ళ వెంకటరమణ, అడపా వెంకటరమణ, అడపా రామకోటి, కురుముళ్ళ చిట్టిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జెడ్డంగిలో ఘనంగా గణేశుడు ఊరేగింపు : నిమజ్జనం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ చైతన్యనగర్‌లో వినాయక చవితి సందర్భంగా భక్తులు నుండి పూజలను అందుకున్న గణేశ్వరుని బుధవారం గ్రామంలో ఏడూళ్ళమ్మ గుడి వీధి, మూడు రోడ్ల జంక్షన్, రైసుమిల్లు ఏరియా, మెయిన్‌రోడ్డు మీదుగా ఊరేగింపు జరిగింది. తదుపరి మడేరు వాగులో గణేశ్వరుని నిమజ్జనం చేసారు. ఈకార్యక్రమంలో గూడెం లక్ష్మి, తెలనాకుల గోపి, లోతా సన్యాసిరెడ్డి, తెడ్ల పార్వతి, మంగా కాసులు, తెడ్ల రాజేష్, గూడెం కృష్ణ,బుడమ శేఖర్,గూడెం సత్తిబాబు, మసర కృష్ణ, పాతర సత్యనారాయణ, తాటికొండ శ్రీనివాస్, పొడుగు మల్లిఖార్జున, సాగిన దుర్గాప్రసాద్, పూసం లోవకుమార్, పాము సత్యవతి, బండి నరేష్, బచ్చలి తాతారెడ్డి, కాకూరి చిన్నబాబు పాల్గొన్నారు.

## అప్పలరాజుపేట రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి.. అప్పలరాజుపేట గ్రామాల మద్య ఎన్.ఆర్.జియస్ రూ.1కోటి నిధులుతో 2 కి.మీ,బిటి రహదారి పనులకు ఈనెల 17 తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈపనులను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో బుధవారం ప్రారంభమయ్యాయి. దశాబ్ధకాలంగా ఈరహదారి కోసం గిరిజనులు ఎదురుచూస్తున్నారు. వర్షాకాలం వస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగేది. ఈకార్యక్రమంలో ఏఇ యాళ్ళ వీరభద్రరావు, శేఖర్, వైసిపి నేతలు చీడిపల్లి అప్పారావు, కనిగిరి వీరబాబు, అప్పలరాజుపేట గ్రామస్థులు పాల్గొన్నారు.

## కణితి ప్రధాన సేవా రహదారి విస్తరణ పనులు పరిశీలన

గాజువాక,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త



కొత్త గాజువాక నుంచి జగ్గు జంక్షన్ వరకు ఉన్న కణితి ప్రధాన రహదారి విస్తరణ పనుల పనితీరును బుధవారం గాజువాక జోన్-6 టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎసిపి శ్రీలక్ష్మి, టిపిఓ రేవతి, జోనల్ కమీషనర్ పొందూరి సింహాచలంలు పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 100అడుగులు వెడల్పు ఉండవలసిన కణితి ప్రధాన సేవా రహదారి ఒక్కోక్కదగ్గర ఒకోలాగా ఉందని, ప్రస్తుతం 40అడుగులువెడల్పు, మరోదగ్గర 50అడుగులు వెడల్పుగా ఉందని, రద్దీ దృష్ట్యా రహదారిని విస్తరించేందుకు అధికారుల ఆదేశాల మేరకు పరిశీలన చేసామని, కొలతలు తీసుకున్నామని, పై అధికారులకు నివేదిక పంపించి, అదికారులు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని జోన్-6 టౌన్ ప్లాన్ అధికారులు తెలిపారు. 66వ వార్డు కర్పోరేటర్ ఇమ్రాన్ అధికారులతో మాట్లాడుతూ నిస్పక్షపాతంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఒత్తిడికి తలొగ్గి విస్తరణ పనులను నీరుగార్చవద్దని, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా రహదారి విస్తరణ పనులు నిర్వహించాలని అధికారులను ఆయన కోరారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదరిని విస్తరిస్తే టిడిఆర్ ప్రోబ్లం వస్తుందని, అందువలన 66అడుగుల వెడల్పు ఉండే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే 3కోట్లతో బి.టి.రోడ్డు నిర్మాణంనకు శంకుస్థాపన జరిగిందని, అయితే రహదారికి ఇరువైపులు డ్రైనేజ్ లేకపోవడం వలన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టిన అది కొంతకాలనికే శిథిలావస్థకు వచ్చే అవకాశం ఉందని దీనిని అధికారులు దృష్టిలో పెట్టు కొని సరైన పద్దతులలో సక్రమంగా నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరినట్లు ఇమ్రాన్ తెలిపారు. విస్తరణ పనుల పరిశీలనలో అధికారులు వెంట ఎస్ ఇ, ఇ.ఇ, డి.ఇ లు ఉన్నారు.

## ఎంపితో పార్లమెంటుకు మండల వైసిపి నేతలు

కొయ్యూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త



అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటి మాధవితో కలిసి మండలవైసిపినేతలు ఢిల్లీలోని పార్లమెంటుభవనాన్ని, వైసిపిపార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపి మాధవి సొంతనిధులతో పాడేరు నియోజకవర్గానికి చెందిన 26మంది ముక్యవైసిపినేతలు, కార్యకర్తలు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం విధితమే. ఇందులోభాగంగా ఎంపిమాధవి నేతృత్వంలో భారతపార్లమెంటుభవనంలోని వైసిపికార్యాలయాన్ని సందర్శించారు. తమకు అరుదైన అవకాశం కల్పించిన ఎంపిమాధవికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు మండలవైసిపినేతలు బిడిజనఅప్పారావు, పొట్టికపోతురాజు, ఆడాకులరాంబాబు, నర్సిక్రిష్ణ, సురబోయినసత్యారావు తదితరులు అభిప్రాయపడ్డారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అదనపు గదులకు శంకుస్థాపన



అనకాపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

తుమ్మపాల తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనపు గదుల నిర్మాణానికి అనకాపల్లి మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అధారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీశెట్టి వరాహ సత్యవతి మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కే ంద్రంలో ఇప్పుడున్న వాటికి అదనంగా మరో ఆరు బెడ్లు ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో వాటి కోసం అదనపు గదులను నిర్మాణం చేయనున్నారు. వీటి నిర్మాణానికి ఒక్కొక్క పిహెచ్ సీ కి ప్రభుత్వం రూ. 9లక్షలు 83వేలు చొప్పున మొత్తం రూ. 19లక్షల 66వేలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచులు తట్ట పెంటయ్య నాయుడు, యాదగిరి అప్పారావు, వైస్ ఎంపీపీలు విల్లూరి కుమారి చంద్రశేఖర్ అయితా ఆనందరాము పన్నీరు చంటి వెంకటలక్ష్మీ, పంచదార్ల కన్నారావు, వద్దాది భారతి అశోక్, దంతులూరు కళ్యాణ్ చక్రవర్తి కనుబుద్ది శంకరరావు ఆర్టీసీ సత్యనారాయణ, పిలా బుజ్జి శ్రీను, పడాల గణపతి వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు డాక్టర్లు షాహిన్ బేగం పావని తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అనకాపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ

## -చనిపోయిన వ్యక్తి పేరుతో డైరెక్టర్‌గా సిఫార్సు



అనకాపల్లి , సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

అనకాపల్లి బెల్లం మార్కెట్ కి దేశంలోనే మంచి పేరుంది నేడు ఆ కమిటీకి నిబందనలకు విరుద్ధంగా కమిటీ వేయడానికి సన్నద్ధం అవడంలో పలు విమర్శలు అనిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలకు ప్రాధాన్ని కల్పించాలని ఉద్దేశంతో కమిటీ చైర్మన్ మహిళను ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇస్తున్నావ్ ఇక్కడ పట్టించుకున్న నాధుడే కరువాయాడు చైర్మన్ పదవి కేటాయించాలి రోస్టర్ మహిళలకు కేటియించాలి అనకాపల్లి మండలానికి సంబందించి వ్యక్తికి ఇవ్వడం పట్ల లువురు బహిరంగానే విమర్శలు చేస్తున్నారు. గత కమిటీలో డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. గత కమిటీలో డైరెక్టర్ గా పనిచేసిన అటు మార్కెట్ కమటి గాని మార్కెట్ సంస్థగాని తన కుటుంబానికి ఎటువంటి నష్టపరిహారం ఇప్పిం చడంతలో విఫలం చెందారు. ఒక మార్కెట్ కమిటీ డైరెక్టర్ చనిపోతే ఆ కుటుంబాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. తెలిసి చేస్తున్నారు లేక తెలియక చేస్తున్నార చనిపోయిన సంతోష్ పేరు కొత్త కమిటీలో డైరెక్టర్‌గా సిఫార్స్ చేస్తున్నారు. చనిపోయిన వ్యక్తికి సఫర్ చేయడం ఏమిటని బహిరంగంగానే కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ పెద్దలు చనిపోయిన డైరెక్టర్ కు నాయయం చేసి మార్కెట్ కమిటీ మహిళలకు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు. మార్కెట్ కమిటీ వ్యవహారంలో నిబంధన పాటంచకపోతే కోర్టులకు వెళ్లేందుకు ప్రజాసంఘాలు సిద్ధమవుతున్నాయి.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 85వ వార్డు నాయకుల దీక్ష



అగనంపూడి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

85వ వార్డు లో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ నిరసన దీక్ష 85వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈకార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా పల్లా శ్రీనివాసరావు రావడం జరిగింది. ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పోరాట పటిమను అలవాటు చేసుకోవాలని రానున్న రోజుల్లో ఇంకా ఎనోన పోరాటాలు చేయవలసి ఉంటుందని జగన్మోహన్‌రెడ్డి తనపై 32కేసలు ఉన్నాయని మిగతా వాళ్ళ పై కూడా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి పైశాచిక ఆనందాన్ని పొందుదామని ఆలోచిస్తున్నారని కుట్ర పూరితంగా నారా చంద్రబాబునాయుడ ని అక్రమంగా ఆధారాలు లేకుండా జైల్లో పెట్టించారని మండపడ్డారు అంతిమంగా న్యాయం ధర్మం గెలుస్తుందని మరలా నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్రాన్ని కాపాడుతారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు ,వార్డు ఇన్‌చార్జి గంతకోరు అప్పారావు, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు ప్రధాన కార్యదర్శివిందుల రాజు, మేడిశెట్టి వెంకటేష్ గొడ్డే గురుమూర్తి డొక్కా రమేష్, పొన్నగంటి వెంకటరమణ, ఉరుకూటి రామనాయుడు, శీరంశెట్టి బాబ్జి కడవల రమణ, ఈగల పోలినాయుడు, బంధం ధనాబాబు అమరపిన్ని కొండలరావు, ముచ్చురాజు దానబాల అర్జున్ సిమ్మిటి అర్జున్‌రావు పెదపాటి శివరామకృష్ణ ఈగల కన్నారావు ఎలమంచిలి వీరప్పారావు, గజ్జల నూకరాజు, కర్రి చినరాజు తలుపుల నాయుడు, కరణం జగదీష్, పచారి రాము, కరణం అప్పారావు, జర్రిపోతుల సంజీవరావు అదిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 79వ వార్డు దీక్షలు

అగనంపూడి లో శనివాడ వెళ్లే దారిలో అపోలో ఫార మ్మసి వెనకాతల విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అద్యక్షతన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుఅరెస్టు నిరసనగా సామూహిక నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గాజువాక మాజీ శాషనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ మచ్చ శివకుమార్, సెక్రటరీ బొబ్బరి సూర్య దంతులూరి సుబ్బరాజు, మహిళా అధ్యక్షురాలు గోల్లవిల్లి కనక భవాని గొల్లవిల్లి వెంకట్రావు అచ్యుతరావు, కరణం అప్పారావు, కరణం సత్యారావు, కరణం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీస్సీ డిజిటల్ నూతన చిత్రానికి శ్రీకారం



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

జీవీస్సీ డిజిటల్ నూతన చిత్రానికి శ్రీకారం మోడల్ ఆశా యాదవ్ ప్రధాన దర్శకత్వంలో జీవీస్సీ డిజిటల్ మూవీ మేకర్స్ పతాకంపై జగన్‌పాడెం నిర్మాతగా నూతన చిత్రం స్థానిక ఆదర్శనగర్ సినీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. స్క్రిప్ట్ దేవుడు పటాలపై ఉంచి ఆషా యాదవ్ పై తొలి క్లాపునిచ్చారు. ఈ సందర్భంగా పురస్కారాంకిత దర్శకుడు గీత ప్రసాద్ మాట్లాడుతూ హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రంగా ఈ సినిమా ని తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో చిత్ర కథ నడుస్తుందని , హీరోయిన్ ఆషా యాదవ్ మాట్లాడుతూ తాను ఏండో హింది సినిమాలలో నటించినప్పటికీ టాలీవుడ్ పరిశ్రమలో పరిచయం కావటం ఆనందదాయకమని అందాలు చూడ ముచ్చటగా ఉన్నాయని నటన ఎంచుకొని అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు అందాయే. సినీనటుడు బాబుదేవ్ మాట్లాడుతూ గీత ప్రసాద్ తో పని చేయడం చాలా ఆనందదాయకమని తన తాతో ఇదివరకే చాలా చిత్రాల్లో నటించానని తెలిపారు. ఈకార్యక్రమంలో యాదవ్ పాడెం జగన్ కృష్ణరావు, రవినాథ్ నాయక్ సునీత, ఆర్కే సింగ్ బాబుదేవ్, రమ్య, తదితరులు గా కోడైరెక్టర్ కృష్ణరాజు, మాటలు ఎడిటింగ్ మ్యూజిక్ స్క్రీనింగ్ ప్లే స్క్రీన్‌ప్లే దర్శకత్వం గీతా ప్రసాద్ నిర్మాత జగన్‌పాడెం తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం

## -ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో ఎపిఐసి కాలనీ భూమాత రియల్ ఎస్టేట్ సంస్థ పక్కన నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రఅభివృద్ధికోసం, యువతభవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబును కక్షతో అక్రమ కేసు పెట్టారని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆవేదనను వ్యక్తం చేసారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అక్రమాలు అంటూ రెండేళ్ళు విచారణ చేసిన సిఐడి ఒక్క రూపాయ కూడా దారి మళ్ళించినట్టు నిరూపించలేదని విమర్శించారు. 2013లో మోడీ గుజరాత్ ప్రభుత్వం సహా 7 రాష్ట్రాలు సీమెన్స్ డిజైన్‌టెక్ కలిసి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చేపట్టాయన్నారు. గుజరాత్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ పై ఐఎస్ అధికారి ప్రేమ్ చంద్రారెడ్డి సిఫారసులమేరకు ఐఎస్ అధికారులుకేబినెట్‌కు ప్రతిపాదించడం దాన్ని రాష్ట్రకేబినెట్ శాసనసభ ఆమోదించాయని వివరించారు. ఇదప్పుడు పాయలో సహా 42 నైపుణ్యశిక్షణ కేంద్రాలు, 2.13 లక్షల మంది యువతకుశిక్షణ, 75 వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రభుత్వమే నివేదికలో చెప్పిందన్నారు. ప్రజల మద్దతు నారాచంద్రబాబునాయుడికే ఉందని ప్రతి పోరుడు చంద్రబాబుకు జరిగిన అన్యాయానికి ఆవేదన చెందుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు తిరిగిముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా 'బాబుతో నేను' అంటూ ప్రజలు మద్దతు తెలుపుతున్నారని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భరత్ పట్టాభిరామ్, సమన్వయకర్త భైరెడ్డిపోతన్నరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపార విధానాన్ని పరివర్తనం చేసే లక్షాన్ని కలిగి ఉన్న అమెజాన్

జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

2017లో ఆరంభమైన అమెజాన్ బిజినెస్ ఈ ఏడాదిభారతదేశంలో బిజినెస్‌కస్టమర్స్ సాధికారత అభివృద్ధిపూర్వకంగా సందర్భంగా నిరంతరంగా సమర్థవంతమైన ఈ-సేకరణతో వారికి సహాయపడుతోంది. ఇది ఆరంభమైన నాటి నుండిఅమెజాన్ బిజినెస్ ఆన్‌లైన్‌లో వ్యాపారాలను కొనుగోలుచేసి, విక్రయించే వ్యాపారాల విధానాన్ని పరివర్తనం చేసే లక్ష్యాన్ని కలిగిఉంది. 10 లక్షలపైగా విక్రేతలలో 19 కోట్లకుపైగా జీఎస్టీ, ఆమ్ఫెన్ బిజినెస్,నేడు దేశవ్యాప్తంగా 99.5 శాతం పిన్‌కోడ్స్ కుసేవలందస్తుంది. భారీ మొత్తంలో ఆర్డర్స్ ,అదనపు ప్రయోజనాలైన అమెజాన్ బిజినెస్ఇఎస్, ఆండ్రాయిడ్ అనుకూలమైన మొబైల్ యాప్‌పై చేయవచ్చు. ఆర్డర్స్ ఖరారు, అర్హమైన వాయిదా క్రెడిట్ కస్టమర్సకు సమ్వాహ్ల క్రెడిట్ కేటాయించడానికి అమెజాన్ బిజినెస్ అమెజాన్ పే లేటర్‌తో తాము సమీకృతమవ్వడం కూడా ప్రకటించింది.

# ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 11వ వార్డు పరిధిలోగల అన్నానగర్, తోటగరువు ప్రాంతంలో సుమారు 45.3 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువల నిరా ్మణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని, ఇప్పటికే కొట్లాది రూపాయలు వెచ్చించి నగరంలోని ప్రతి వార్డు ను అభివృద్ధి చేసామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇంకా మన నగరం మరింత అభివృద్ధి సాధించాలంటే మరల ఆయనే ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహాక ఇంజనీరు మత్స్యరాజు, ఉప కార్యనిర్వాహాక ఇంజనీరు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో అనుభవ కేంద్రం ప్రారంభం



ఆరిలోవ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఫాల్స్ ప్రివెన్షన్ వారోత్సవం సందర్భంగా బుధవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఫాల్స్ ప్రివెన్షన్ అనుభవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీనియర్ జనరల్ మేనేజర్ - హెచ్.ఆర్ అండ్ అడ్మిన్ అరవిందో ఫార్మా లిమిటెడ్ వారితోపాటు కె. కమలాకర్ విఠల్‌రెడ్డి హాజరై వాళ్ళ చేతుల మీదుగా అనుభవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ఇంటి వద్ద వృద్ధులుతుళ్ళి పడిపోవడం, దెబ్బల తగలటంతో పాటు ఒక్కొక్క సారి ప్రాణహాని సంభవించటం మనం చుస్తూ ఉంటామని, సాధారణంగా 60 ఏళ్ళు దాటిన తర్వాత ఇలా పడిపోవటం జరుగుతుందని, ఇలా ఒక వయస్సు వచ్చిన వారు చూపు మందగించటం తదితర కారాణాల చేత నడుస్తూ పడిపోతుంటారని, అలాంటి వారికి ఈ కేంద్రం మంచి అనుభ పూర్వకమైన అవగాహన కల్పిస్తుందన్నారు. సాధారణ మరియు సముచిత ముందస్తు జాగ్రత్తలతో వృద్ధులలో పడిపోయే ప్రమాదాన్ని గణనీయంగా నివారించవచ్చునన్నారు. వృద్ధులు క్రమం తప్పకుండా నేత్ర మరియు చెవి పరీక్షలు చేసుకోవాలని, వృద్ధ్యంలో పడిపోతామనే భయాన్ని పోగొట్టటం వంటి సాధారణ చర్యల నివారించుటలో అనుభవ కేంద్రం కీలకమని తెలిపారు.

# ముడసర్లోవ పార్కు ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

## జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ



ఆరిలోవ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ముడసర్లోవ పార్కు ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్‌వర్మ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆధేశించారు. ఈ మేరకు బుధవారం ఉదయం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముడసర్లోవ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పార్కును సందర్శకులు కొరకు ఆకర్షనీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పార్కులో పిచ్చి మొక్కల అధికంగా ఉన్నాయని, వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలకు రక్షణగా వేసిన గ్రిల్స్ పాడైనందున అవి ఎక్కడబడితే అక్కడ గుట్టలు గుట్టలుగా ఉన్నాయని వాటిని మెకానికల్ విభాగపు అధికారులకు అప్పజెప్పాలని డిడిహెచ్ దామోదరావును ఆదేశించారు. తదుపరి రామకృష్ణాపురంలో ఓపెన్ డ్రైన్ నిర్మాణం పనులు ఇంకా మొదలు పెట్టలేదని పనులు వెంటనే మొదలయ్యేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజును ఆదేశించారు. రామకృష్ణాపురం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు పరిశీలించి, పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించరాదని ఏ రోజు చెత్త అదే రోజు తరలించాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహాక ఇంజనీర్ మత్స్యరాజు, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఉప కార్యనిర్వాహాక ఇంజనీర్ వంశీ, వైఎస్సాఆర్‌సీపీ వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



ఆరిలోవ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ శివాజీనగర్‌లో నివాసముండే రాయిపల్లి ఆనందరావు అనే వ్యక్తి గత కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. దీంతో వైఎస్సాఆర్ భీమా ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ సహాయం క్రింద పదివేల రూపాయలను వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ చేతుల మీదుగా మృతిడు భార్యకి అందజేశారు. తదుపరి 90వేలు రూపాయలు నామిని ఆకౌంట్‌కు చేరుతాయని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ బ్రహ్మయ్య, సచివాలయం కన్వీనర్లు రాగోలు పోలారావు, బేతా దుర్గారావు, వెంకటరెడ్డి, పాండ్రంకి శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీ సైనిక్ శిబిరానికి గీతం విద్యార్థిని



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

న్యూఢీల్లిలో ప్రతిష్టాత్మకంగా ఎన్ సి సి ప్రధాన కారా ్యలయం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సైనిక్ శిబిరానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థిని హర్షిత ప్రగతి ఎంపికయ్యారని గీతం ఎన్ సి సి అధికారి కల్నల్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న హర్షిత కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో సహితం ప్రతిభ గల విదా ్యర్ధిని గా 9.9 సిజిపి సాధించిన ఆరు ఎన్‌సిసి శిక్షణ శిభిరాలకు హాజరై ప్రతిభను చాటిదంతో జాతీయ సైనిక్ శిబిరానికి ఎంపికయా ్యరని తెలిపారు. కాగా విద్యార్ధిని ఎంపిక పట్ల ఎన్‌సిసి అధికారిణి డాక్టర్ పరిమళ వేణు అభినందనలు తెలిపారు.

# మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో ముద్దాయికి 5ఏళ్ళు శిక్ష 5వేలు జరిమానా

గాజువాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఒంటరిగా పువ్వులు కోసుకుంటున్న మహిళను అదే వీధిలో ఉంటున్న గుజ్జల సూరయ్య అలియాస్ రాజు అసభ్యకరంగా ప్రవర్తించాడన్న కేసులో ముద్దాయి గుజ్జల సూరయ్యకు 5ఏళ్ళు శిక్షతో పాటు 5వేలు రుపాయలు జరిమానాను విధిస్తూ విశాఖపట్నం ఫోక్సో కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ........ 2022 ఏప్రిల్ లో గాజువాకలో నివాసం ఉంటున్న ఫిర్యాదుదారుని కుమార్తె పువ్వులు కోసుకుంటుండగా అదే వీధిలో ఉంటున్న గుజ్జల సూరయ్య అలియాస్ రాజు ఆమె వద్దకు వెళ్ళి బలవంతంగా పక్కకు తీసుకెళ్ళి అసభ్యకరంగా ప్రవర్తించాడని ఈ విషయాన్ని గాజువాక పోలీసులకు తెలపడంతో గాజువాక ఎస్సై జి.రమేష్ కేసునమోదు చేసారు. ఇందుకు సంబందించిన సాక్షాలను సకాలంలో కోర్టుకు ప్రవేశ పెట్టారు. విచారణ ముగిసిన అనంతరం నేరం రుజువు కావడంతో పిపి కర్ణం కృష్ణ వాదనలతో ఏకీభవించిన విశాఖ ఫోక్సో కోర్టు జడ్జి ఆనంది ముద్దాయికి 5సం.జైలు శిక్షతోపాటు, 5వేల నగదును జరిమానాగా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు గాజువాక సి.ఐ. ఎల్ భాస్కరావు ఒక ప్రకటనద్వారా తెలిపారు.

# విలక్షణ పాత్రలకు జీవం పోసిన నటసామ్రాట్ అక్కినేనినాగేశ్వరరావు



జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విలక్షణమైన పాత్రలకు తననటనతో జీవంపోసి ప్రేక్షకులను మెప్పించిన సినీ అగ్రనటుడు నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ఆదర్శప్రాయుడని ఉపకార్ గ్రూప్స్ అధినేత, విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డా.కంచర్ల అచ్యుతరావు అన్నారు. నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా బుధవారంసాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో కళాంజలి సినీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 'ఎచటకోయ నీ పయనం శీరిషకన అక్కినేని సినీసంగీత విభావరి నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హజరైన కంచర్ల అచ్యురావు మాట్లాడుతూఎని ్న తరాలు మారినా అక్కినేని నటన ప్రజల హృదయల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌నిర్మాణ్ గ్రూప్స్ అధినేత డా.ఎస్.విజయ్‌కుమార్, కల కళాకారుల సంఘం, రచయిత్రి డా.జాలాది విజయ, చార్టెడ్ అకౌంటెంట్ ఇ.ఆర్.సోమయాజులు, వికసం పూర్వ గౌరావాధ్యక్షులు కొణతాలరాజుఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నాతిరుమలరావు, ఘంటసాల గాన కళ్యాసేవా సమిత అధ్యక్షులు ఎమ్మెస్ బాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత న్యూరోషన్‌లాల్ ఆర్కెస్ట్రా అధినేత రాజేంద్రప్రసాద్ సారథ్యంలో ఏర్పాటైన సంగీత విభావరిలో విశ్వకమార్, సివి.రాజేశ్వరి పాడిన ఓం పరమేశ్వరి, రాజేద్రప్రసాద్,మంగ్ళుణి పాడి అనిన మంచిశకునములే, ఎంవి నాగేశ్వరరావు,భాగ్యలక్ష్మి పాడిన అది ఒక ఇదిలే...కెఎస్‌ప్రకాష్ పాడిన గాంధీ పుట్టిన దశమాఇది. కూర్మానాదం శౌలజ మరాజ్‌పాడిన వాడుక మరచెదవేల వంటి ప్రజాదరణ పొందిన గీతాలు ఆలపించి అలరించారు. శంబర జోగారావు సంగీత నిర్దేశకత్వంలో నిర్వహించిన సినీ సంగీత విభావరికి ఎంవిఆర్ నాగేశ్వరవు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం డా.కంచర్ల అచ్యుతరావుకు అక్కినేని స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

# యువ కళాకారిణి శృతి మనోజ్ఞ కి గ్లోబల్ టయోటా డ్రీమ్‌కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేత

అల్లిపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రతిష్టాత్మకమైన 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటస్ట్ విజేతలలో ఒకరిగా విశాఖకు చెందిన ముువ కళాకారిణి శృతి మనోజ్ఞ వేమూరి ని సత్కరించింది. 90దేవాలు ప్రాంతాల నుంచి 780.000 మంది పాల్గొన్న ఈ పోటీలో టొయోటా ట్రైమ్ ట్రాన్సి టర్ పేరుతో శృతి గీచిన చిత్రం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె సాధించిన ఆసాధారణ విజయానికి గుర్తింపుగా 12-15సంవత్సరాల వయుసు ్స విభాగంలో 3వేల యూఎస్ డీ ప్రైజ్ మనీని గెలుచుకుంది ఆమె విశాఖలోని ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థిని 16వ టయోటా డ్రీమ్‌కార్డు కాంటెస్ట్ అధికారిక అవార్డు ప్రదానోతసవం బెంగళూరు సమీపంలోని బిడాడి లోని టీకేఎం ప్లాంట్‌లో జరిగింది. అంతర్జాతీయ కార్యక్రమం అని టొయోటా కిర్లస్కర్ మోటర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో ప్రధమ స్థానంలో అరకు డిగ్రీ కళాశాల

## అభినందనలు అందుకుంటున్న ప్రిన్సిపాల్, పిఓ లు





అరకులోయ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

అరకులోయ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పధకం నిర్వహిస్తున్న కార్యక్రమాలు తోటి కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. స్థానిక డిగ్రీ కళాశాలలో చేపడుతున్న ప్రస్తుత కార్య క్రమాలు అగ్రగామిగా నిపిపాయి. ఆంధ్ర విశ్వ విద్యాలయాల పరిధి లో 274 ఎన్ఎస్ఎస్ యూనిట్లు లో అరకు డిగ్రీ కళాశాల ఒకటి. ఈ కళాశాలలో 2 యూనిట్లు ఉన్నాయి. 2013 నుంచి ఎన్నో మంచి మంచి కార్య క్రమాలు చేపడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయి. అరకు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలైన లిట్టిగుడ, రవ్వల గుడ, కలసలి గుడ, పానిరంగిని, ఆర్ దుంబ్రిగుడ, గద్యగుడ, సిమిలిగుడ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులను బాగస్వాములను చేస్తూ, అందరి మన్ననలు అందుకుంటున్నాయి. అలాగే కళాశాల రెండు యూనిట్లు యుఎన్ఐసిఈఎఫ్, ఆర్‌సిసిఈ ప్రాజెక్టు కు ఎంపికై గత సంవత్సరం నుంచి అనేక రకాలైన సమస్యలకు సంబందించి గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాయి. కాగా కళాశాలలో అధ్యాపకులైన పి నాగబాబు, వై విజయలక్ష్మి లు ఎన్ఎస్ఎస్ పిఓ లు గా భాధ్యతలు చేపట్టిన నాటి నుండి వాలంటీర్లు తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన అనేక కార్యక్రమాలు అమలు పరుస్తూ కళాశాలకు మంచి గుర్తింపు తీసుకు వచ్చారు. ఈ నేపథ్యం లోనే నాగబాబు కు, విజయలక్ష్మి లకు అవార్డులు కూడా లభించాయి. గత ఏడాది ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖ జిల్లా నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ పిఓ గా వై విజయలక్ష్మిని ఎంపిక చేసి అవార్డు ను అందజేసారు. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఏయు ఆదేశాల మేరకు పిఓ లు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విధ్యార్దుల్లో నాయకత్వ లక్షణాలను మరియు సమాజ సేవా భావాన్ని పెంపొందుసు ్తన్నారు. అలాగే దత్తత గ్రామాల్లో సాదారణ కార్యక్రమాలతో పాటు, ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ గ్రామస్థులకు ఉపయోగపడుతున్నారు. రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు వంటి కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా జాతీయ సేవా పధకం భారత ప్రభుత్వం చేత 1969 వ సంవత్సరంలో ప్రారంభించబడిన యువజన కార్యక్రమం ఎన్ఎస్ఎస్. గాంధీ పుట్టిన 100 ఏళ్ళ తర్వాత 37 విశ్వ విద్యాలయల్లో ఎన్ఎస్ఎస్ ను సెప్టె ంబర్ 24 1969 లో ప్రారంభించారు. అప్పటి కేంద్ర విద్యా శాఖా మంత్రి వికెఆర్‌వి రావు ఈ పథకాన్ని ప్రారంబించగా, నేడు ఎన్ఎస్ఎస్ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మరియు విశ్వ విద్యాలయాకు విస్తరిపంబడింది. నేడు దేశ వ్యాప్తంగా 41 వేల 442 యూనిట్లుండగా, 396 విశ్వ విద్యాలయాల పరిదిలో 3.86 మిలియన్లు వాలంటీర్లు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములుగా పనిచేస్తున్నారు.

# బలమైన ఆధారాలున్నందునే చంద్రబాబును అరెస్టు చేసారు



జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

నేడు తెలుగదేశం నాయకుల తీరుచూసు ్తంటే దొంగే...దొంగ...దొంగ అని అరుస్తూ తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించినట్టు ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. బుధవారం లలితానగర్‌లో గల ఆయన క్యాంపుకార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.371 కోట్ల స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో 371 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని బలమైన ఆరోపణలు సాక్ష్యాధారాలు ఉన్నందునే చంద్రబాబునాయుడుకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించిందని వివరించారు. స్వయంగా చంద్రబాబునాయుడు తన ఎన్నికల అఫిడవిట్లో తనమీద క్రిమినల్ కేసులు ఉన్నాయని చెప్పి స్వయంగా పేర్కొనడం జరిగిందని చెప్పారు. మరిఅప్పటికివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా లేరని వివరించారు. ఇప్పుడు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని చెబుతన్న మీరు ఆ తొమ్మిది కేసులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇలాంటిచంద్రబాబు నాయుడుకు మద్దతు తెలియచేస్తూ భారతదేశంలోని న్యాయస్థానాలు ఇచ్చేతీర్పులను వ్యతిరేకిస్తూ అగౌరవపరిచేవిధంగా ఈరోజు చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులు తెలుదేశం నాయకులు పచ్చమీడియా ముసుగులో చేస్తున్న సంఘవిద్రోహ చర్యలను ఖండించారు. రాష్ట్రంలోని ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుందామని చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులుకారని ఎంతో విచక్షణ కలిగిన వారని వారి శక్తి, తెలివితేటలు ఏంటో 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికి మిత్రపక్షాలకు చూపించడం జరిగిందని,మరలా అదే శాస్తి రేపు జరగబోయే ఎలక్షన్లలో జరుగుతుందని తెల్సుకోవాలని ఎద్దేవా చేసారు. 17 కేసుల్లో స్టేలు తెచ్చుకుని ఎపిలోనాయకుడిగా చలామణి అవుతన్న చంద్రబాబునాయుడు బండారం ఈ స్కిల్ డెలప్మెంట్ స్కామ్ ద్వారా బయటకు వచ్చి రాష్ట్ర ప్రజలకు తెల్సిందన్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత, బీహార్ ముఖ్యమంత్రి లాలుప్రసాద్‌యాదవ్‌లకున్న ప్రజాదరణ ఉ న్న నాయకుడు చంద్రబాబుకాదని అలాంటి వారు తప్పుచేస్తే కోర్టులువిడిచిపెట్టలేదని ఈ సందర్భగా గుర్తు చేసారు. చట్టంలోనిటెక్నికల్ లొసుగులను ఆధారంగా చేసుకుని గతంలో చంద్రబాబు అనేకసార్లు అరెస్టుల నుండి విచారణ నుండి తప్పించుకునా్రని అందుకే సిఐటి వారు ప్రణాళికతో చట్టబద్దంగా చంద్రబాబును అరెసు చేసారన్నారు. భారత రాజ్యాంగంలోని అత్యుత్తమమైన న్యాయస్థానాలకువ్యతరేకంగా మీరు నిరసనలు,దీక్షలు, ధర్నాలు చేస్తూ మీరు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని చంద్రబాబు కుటుంబ సభ్యులను, టిడిపి నాయకులను డా.జాన్‌వెస్లీ ప్రశ్నించారు.

# భక్తి కార్యక్రమాలతో ఆధ్యాత్మకచింతన పెరుగుతుంది



జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వినాయకచవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సీతమ్మపేట జంక్షన్లో గల శ్రీదుర్గాగణపతి టెంపుల్ వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన భక్తి సంగీత గాయకుడు ఎస్.ఎన్.ఎస్.నారాయణమూర్తి భక్తి సంగీతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ సన్‌మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర ్భంగా ఏర్పాటు చేసిన ఇటువంటి ప్రముఖ గాయకుల భక్తికార్యక్రమాల ద్వారా భక్తుల్లో మరింత భక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'మనోహరమైన ఇండియాకా స్వాద్ మెనూని రూపొందించిన హల్దీరామ్

జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

కలినరీ నైపుణ్యంలోప్రసిద్ది చెందిన హల్దీరామ్‌స, విజయవాడ రైల్వేస్టేషన్‌లో తమ విప్లవాత్మక వీలర్ రెస్టారెంట్‌ను వైభవంగా ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ విశ్నుడైనింగ్ కాన్సెప్ట్, ఆంధ్రప్రదేశ్‌లోమొట్టమొదటి సారిగా అందబాటులోకి వచ్చింది. ప్రయాణంలో ఉన్నప్పుడు యాత్రికులు చక్కటి భోజనాన్ని అనుభవించే విధానాన్ని పునర్విర్వచించడం ఇది లక్ష్యంగా పెట్టుకుందనీ ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ ప్రతే ్యక వీలర్ రెస్టారెంట్ కోసం మనోహరమైన 'ఇండియా కా స్వాద్' మెనూని చక్కగా హల్దీరామ్స్ రూపొందించిందని,ఇందులోసాంప్రదాయ రుచులతోపాటు సమకాలీన మలుపులతో కూడిన అద్భుతమైన ఫ్యూజన్ వంటకాలు ఉన్నాయన్నారు. ప్రయాణికులు రైళ్ళకోసం వేచిఉన్న సమయంలో రుచికరమైన వంటకాలను ఆస్వాదించవచ్చు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
భోగాపురం బ్రాంచ్, విజయనగరం జిల్లా

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ బరోడా, భోగాపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలతో

[illegible]

తేదీ: 15-09-2023
ప్రదేశం: భోగాపురం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## చందన అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వయంభు



చోడవరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏకైక స్వయంభు దేవాలయంగా విరాజిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీ నుంచి వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో రోజైన బుధవారం స్వామివారు చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు కూడా స్వామివారు తొమ్మిది అలంకరణలలో భక్తులకు దర్శనమిస్తారు. సందర్భంగా చందన స్వామి వారిని భక్తులు పుర ప్రముఖులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో పూజారి కార్యక్రమాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## 22న పాడేరులో మెగా జాబ్ మేళా: పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,సెప్టెంబర్20, ప్రభాతవార్త

22న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న మెగా జాబ్ మేళా సంబంధించిన జాబ్ మేళా గోడ పత్రికను పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ మెగా జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగనుండగా దీనిని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడా సుశీల, పిట్ట నవీన్, అల్లాడ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 27వ సారి రక్తదానం చేసిన స్థానిక సీఐ సుధాకర్



పాడేరు సెప్టెంబర్20, ప్రభాతవార్త

పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ తన మానవత దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. పాడేరు సీఐ సుధాకర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వద్ద వెళ్లి రక్తదానం చేస్తున్నారు. ఇప్పటికే 27వ సారి రక్తదానం చేసి ఆయన మానవత్వం దాతృత్వాన్ని చాటుకున్నారు. సిఐ ఇచ్చిన రక్తం అనేక కుటుంబాలు, 27 ప్రాణాలను కాపాడిన వారయ్యారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ఆయన మానవత్వ దాతృత్వాన్ని కొనియాడారు. పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించడంతోపాటు మానవతా దృక్పథంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు అవుతున్నారని పాడేరు రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పడిన తర్వాత సుమారు ఏడుసార్లు పాడేరు పట్టణంలోనే ఆయన రక్తదానం చేశారని అన్నారు. గతంలో విశాఖపట్నం, శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీకి ఆయన రక్తదానం చేశారని తెలిపారు. ఆయన చేస్తున్న రక్తదానాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని రక్తం దానం చేసేందుకు ముందుకు రావాలని సిఐ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు



పాడేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన గా పాడేరులో టిడిపి నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, అరుకు పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వర్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బడ సింహాచలం, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొట్టగుళ్ళి రమేష్ నాయుడు, అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజల సింహాచలం, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు రొబ్బి రాము, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు దప్పిడి వెంకటరమణ(బుజ్జి) జిటిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బిద్ద జ్యోతి కిరణ్, చింతపల్లి, జి.మాడుగుల మండల అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, కొండలరావు, కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కోటి 20 లక్షల పనిదినాలు కల్పించడమే లక్ష్యం: కలెక్టర్



పాడేరు సెప్టెంబర్20, ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లో కోటి 20 లక్షల పనిదినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి 22 మండలాల ఎంపిడిఓలు, ఉపాధిహామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కోటి పనిదినాలు లక్ష్యాన్ని పూర్తి చేశారని, మరొక 20లక్షల పనిదినాలు కల్పించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు 150 రోజుల పని కల్పించాలని చెప్పారు. మిగిలిన రైతులకు వందరోజులు ఉపాధి పని కల్పించాలని పేర్కొన్నారు. టెక్నికల్ సహాయ కులు, ఫీల్డు అసిస్టెంట్లు గ్రామంలో పర్యటించి ఆధార్ సీడింగ్ చేయని కూలీల వివరాలు సేకరించి ఉపాధి హామీ ఏపిఓకు అందజేసి, ఏపిఓ బ్యాంకు అధికారులతో మాట్లాడి కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకేజీ చేయాలని చెప్పారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద కాంట్రాక్టర్లకు ముందస్తు అడ్వాన్సు లు చెల్లించవద్దని అన్నారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించాలని పేర్కొన్నారు. స్వచ్ఛ మిత్రాల జీతాలను చెల్లించడానికి సత్వర చర్యలు చేపట్టాలని ఎంపిడి ఓలను ఆదేశించారు. ఎంఇఓలు, ఎటిడబ్ల్యూఓలు సమన్వయంతో పనిచేసి పాఠశాలల నుండి బడి మానేసిన విద్యార్థుల వివరాలు సమర్పించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు సమయ పాలన పాటించాలని చెప్పారు. సచివాలయం సిబ్బంది అటెండెన్సు వివరాలు ఎంపిడిఓలు సమర్పించాలని పేర్కొన్నారు. జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు జారీ చేయడానికి లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందించడానికి ఆధార్ కార్డు తప్పని సరని చెప్పారు. ఆధార్ లేకపోవడం వలన రైతు భరోసా అందడం లేదన్నారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశాలు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. అధికారులు సమావేశాలకు హాజరు కాకపోతే ఎంపిడి ఓలు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం డిటిటి మేనేజర్ నరేష్, 22 మండలాల ఎంపిడిఓలు, ఉపాధి హామీ ఏపిఓలు, ఎంఇఓలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ సీదరి రాంబాబుకు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు దంపతుల పరామర్శ



పాడేరు,సెప్టెంబర్20, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మండల అధ్యక్షులు, డి.గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబును పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు మంగళవారం పరామర్శించారు. కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే చాలు వారిని ఆదుకోవడంలో ముందుండే భాగ్యలక్ష్మి పాడేరు పార్టీ రథసారథి రాంబాబు ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిన వెంటనే పరామర్శకు వెళ్లారు. అపెండిసైటిస్ ఆపరేషన్ చేయించుకున్న రాంబాబును ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆయన పరామర్శించిన వారిలో కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, కుజ్జలి ఎంపిటిసి కుంతూరు నరసింహమూర్తి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్నదొర మినుముల కన్నాపాత్రుడు తదితరులు ఉన్నారు.

## తొమ్మిది మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు



పాడేరు సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వ సర్వీసులో ఉండగా వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాల వారసులు తొమ్మిది మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఆయన కార్యాలయంలో జారీ చేసారు. 9 మందికి రెవెన్యూ శాఖలో ఉద్యోగులుగా నియమించారు. ఎస్.దిలీప్ కుమార్, డి.వెంకట సాయి కార్తిక్, జి.మనోజ్ కుమార్, ఎల్.చక్రధర్‌లను జూనియర్ అసిస్టెంట్లుగాను, సి.హెచ్.వెంకట కృష్ణ ప్రసాద్, సి.హెచ్.అర్చన ప్రియ, ఎస్.కృపావతి, బి.రవికుమార్ లకు టైపిస్టులుగాను, డి.మహేశ్వరిని ఆఫీసు సబార్డినేట్‌గా రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు కల్పించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు.

## 22వ బికేఎంయు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి....

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు పిలుపు



నక్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు మాట్లాడుతూ సాగు భూములు సామాజిక న్యాయం ఉపాధి సాధన కోసం 2023 సెప్టెంబరు 25, 26,27 తేదీలలో బాపట్ల పట్టణంలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జల్లి విల్సన్, ఆవుల శేఖర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నక్కపల్లి మండల కార్యదర్శి అజయ్ పార్థ, చీడిపల్లి చంటి, జనబాబు, కింజరి రవి, గొట్టుపల్లి భూపతి, చీడిపల్లి పండు, చీడిపల్లి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిపై అవగాహన



నర్సీపట్నం,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం అప్పన్నపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతులు వరి పొలానికి లార్వా, గుడ్డు దశలో ఉన్న చిన్నచిన్న పురుగుల నివారణకు వేపాకులు, దేశివాలి ఆవు మూత్రం, ఆవుపేడతో రైతులు నీమాస్త్రం తయారు చేసుకున్నారు. ఈ విధంగా తయారు చేయడం వలన తక్కువ పెట్టుబడి అవుతుందని, దీని ద్వారా పండించే పంటలు తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని రైతులకు యూనిట్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, ఎల్2 రమా పేర్కొన్నారు.

## 22న నర్సీపట్నంకు రానున్న ఏపిఎస్సిపిసీఆర్ సభ్యులు సీతారాం రాక



నర్సీపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఈ నెల 22 శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ. కమిషన్ (ఎపిఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం నర్సీపట్నంలో పర్యటించనున్నట్లు నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ సువార్త తెలిపారు. శుక్రవారం ఉదయం 10గం.కు రోడ్ మార్గాన పట్టణానికి చేరుకోనున్న ఆయన అదనపు పోలీసు ఎస్పీతో భేటీ కానున్నారన్నారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు వారి సంక్షేమంపై ముడిపడి ఉన్న వివిధ అంశాలపై చర్చించనున్నారన్నారు. ఉదయం 10.30గం.కు వివిధ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించనున్నారని, 11గం.కు ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, వార్డు సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులకు సంభందిత శాఖల అధికారులు, సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టం, జిఓ నెంబర్ 31 పై స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంలో పాల్గననున్నారన్నారు. మధ్యాహ్నం 2.30గం.కు ఏరియా ఆసుపత్రిలో పిల్లలకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై పరిశీలించేందుకు సందర్శిస్తారన్నారు. 3 గంటలకు సమయానుకూలంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కెజిబివి స్కూళ్లను సందర్శించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం రోడ్ మార్గాన మంగళగిరి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయానికి పయన మౌతారని సువార్త తెలిపారు.

## ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థినులు



నర్సీపట్నం, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

భారత ప్రదాని నరేంద్రమోదీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు చట్టభద్రత కల్పించడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు నర్సీపట్నం నర్సింగ్ ఉమెన్స్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ చిందాడ మాధవిలత మాట్లాడుతూ మహిళలకు కావలసిన సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ఒక్క భారతీయ జనతా పార్టీకే సాధ్యమన్నారు. ఒక దళిత మహిళా రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న నాయకత్వంలోనే గిరిజనులకు న్యాయం

### జోరు వానలో కొర్రగుడలో సంక్షేమ పథకాలపై ప్రచారం



అరకులోయ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాలంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని వైసిపి అరకు నియోజకవర్గం సీనియర్ నాయకుడు, పెదలబుడు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు అన్నారు. బుధవారం మండ లంలోని కొర్రగుడ గ్రామంలో వైసీపీ సంక్షేమ పథకాలపై ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపో తుందని, ముఖ్యంగా గిరిజన అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. గిరిజనులకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజకీయం గాను గిరిజనులకు పెద్ద పీట వేస్తూ ముందుకు నడిపిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటివద్దకే చేర్చే కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. కాగా ఎమ్మెల్సీగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ కుంభా రవిబాబు మొట్టమొదటిసారిగా అరకులోయకు విచ్చేస్తున్నారని, ఈ సందర్భంగా అభినందన సభను ఏర్పాటు చేస్తున్నామని దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి మాజీ సమన్వయకర్త కార్తీకో అరుణ కుమారి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఆదివాసీలకు సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే చేరుతున్నాయని అన్నారు. రాబోయే జగనన్న రెండోసారి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కొత్తబళ్ళుగుడ పంచాయితీ సూకూరుగూడ గ్రామంలో వార్డు సభ్యులు ధర్మ నూతనంగా ఏర్పాటుచేసిన టెంట్ హౌస్‌ను వైసిపి సీనియర్ నాయకుడు పాంగి చిన్నారావు తమ బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు, మాజీ సర్పంచ్ సమర్డి రఘునాథ్, పెట్టెలి సుక్ర, మాజీ జెడ్పీటీసీ కొర్రా కాసులమ్మ, మాజీ ఎంపిపి కార్తీకో అరుణకుమారి, ఎంపిటిసి స్వాభి రామూర్తి, మాజీ ఎంపిటిసి బూర్జా సుందరరావు, మాజీ సర్పంచ్ గొల్లోరి ప్రసాద్, గెమ్మెలి ధర్మ, సిబొ, కృష్ణ, మాజీ ఎంపిటిసి తాంగుల రాందాస్, బొండాం సర్పంచ్ భాస్కరరావు, సొవ్వ సర్పంచ్ పండొయి అశోక్ కుమార్, ఎంపీటీసీ బి సుందరరావు, మాజీ సర్పంచులు కొర్రా సీతారాం, హెచ్.బి.అప్పలరాజు, గుడివాడ ప్రకాశరావు, పొట్టంగి రాంప్రసాద్, సత్యానందం, పల్టాసింగి విజయ్ కుమార్‌తో పాటు వైఎస్సార్సీపీ యువ నాయకులు పాంగి పరశురాం, హెచ్.బి. రామునాయుడు, వంతాల గురునాయుడు, ధర్మ, చిన్నయ్య, తామర్ల అప్పలరాజు, సుక్రయ్య, రామూర్తి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక క్లస్టర్-4 వైకాపా అధ్యక్షుడుగా బొడ్డ గోవిందం

### -అభినందనలు తెలియజేసిన ఆడారి హరీష్



గాజువాక సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

గాజువాక నియోజక వర్గానికి సంబంధించి వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ ప్రెసిడెంట్లను (ఎంపీపీ) నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గాజువాక నియోజకవర్గం వడ్ల పూడి ప్రాంతానికి వైసిపి సీనియర్ నాయకులు బొడ్డ గోవిందంను గాజువాక మండల పార్టీ-4 వైకాపా అధ్యక్షుడుగా నియమించింది. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు ఆడారి హరీష్ మంగళవారం వారి కార్యాలయంలో ఆయనను హృదయపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి అభినందనలు తెలియజేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చే విధంగా పార్టీకి సహకరించాలని మరింత ఉన్నంత పదవులు చేపట్టాలని ఆడారి హరీష్ ఆకాంక్షించారు.

## ఆయుష్ గణపతి.... అనంత మహా గణపతులను దర్శించుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు దంపతులు



గాజువాక, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

గాజువాక బిహెచ్‌పివి గ్లోబెక్స్ సమీపం వద్ద గాజువాక లంక మైదానం వద్ద నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బిహెచ్‌పివి వద్ద ఏర్పాటు చేసిన 112 అడుగుల ఆయుష్ గణపతి, లంక మైదానంలో ఏర్పాటు చేసిన 117 అడుగుల అనంత మహాగణపతిలను మంగళవారం రాత్రి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదరి అప్పలరాజు సతీసమేతంగా దర్శించుకుని విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. గణేష్ మండపాలకు విచ్చేసిన మంత్రి సీదిరి అప్పలరాజు దంపతులకు అర్చకులు, వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం మంత్రిని సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున్న గణపతి విగ్రహాలను గాజువాకలో ప్రతిష్టించి శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి అంతర్జాతీయంగా గాజువాకకు, విశాఖ జిల్లాకు, ఆంధ్రప్రదేశ్‌కు మంచి గుర్తింపుకు కృషి చేయడం అద్భుతం అని, నిర్వాహకులు కోసిరెడ్డి గణేష్‌కు, బచ్చల త్రిమూర్తులకు ప్రత్యేక అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్న్ షిప్పులతో నైపుణ్యాలు పెరుగుతాయి....ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి



ములగాడ,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

ఇంటర్న్ షిప్పులతో నైపుణ్యాలు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం డిగ్రీ నాలుగవ సెమిస్టర్ విద్యార్థినుల నైపుణ్య ఆధారిత స్వల్ప కాలిక ఇంటర్న్ షిప్పుల మూల్యాంకన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- ఇంటర్న్ షిప్‌లవల్ల ప్రత్యక్షంగా విద్యార్థి జ్ఞానాన్ని సముపార్జిస్తాడని, ఆ ప్రత్యక్ష జ్ఞానం విషయ అవగాహనను పెంచుతుందని అన్నారు. పెస్ట్ కంట్రోల్, డ్రోన్ టెక్నాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ మరియు జావా, ఎక్సెల్ వంటి కంప్యూటర్ కోర్సులు ఈ ఇంటర్న్ షిప్ కింద విద్యార్థినిలు అభ్యసించారు. ప్రతి 20 మంది విద్యార్థినులకు ఒక అధ్యాపకురాలు మెంటార్‌గా వ్యవహరించి మార్గదర్శకత్వం వహించారు.కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై.అనసూయా దేవి సమన్వయ పరిచిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బిగ్ హెల్ప్ సహాయం..




నక్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదివిన మెరిట్ విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ నగదు పురస్కారంతో అభినందించింది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు మూర్తి రాజు, చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమలకంటి మోహన్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్న కళ, నాయక్ తదితరులున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఉక్కు రక్షణ యాత్రను జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ



అరకులోయ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై నిర్వహిస్తున్న ఉక్కు రక్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో 16 వేల మంది రైతులు, 22 వేల ఎకరాల భూములు త్యాగం ఫలితంగా ఈరోజు లక్షల మంది ఉపాధి పొందుతున్నారని, అటువంటి ఉపాధి నిచ్చే స్టీల్‌ప్లాంట్‌ను పోష్కో కంపెనీకి కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిపై ఈ ప్రాంత ప్రజలు గత వెయ్యి రోజుల పాటు పోరాడుతున్నారని తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పు లేదని, ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాటలో నడిపించి ప్రజలకు ఉపాధి కల్పించడం ఈ కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి అంగీకరించడం లేదని, ప్రజల జీవితాల తో చెలగాటం ఆడుతూ, ఓట్ల కోసం రాజకీయ లబ్ధి కోసం పైపైకి స్పందిస్తూ నరేంద్ర మోడీకి సాగిలపడుతున్నారని అన్నారు. దేశంలోని ప్రైవేట్ రంగంతో సహా అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత ఘనులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సొంత గనులు కేటాయించడం లేదని తెలిపారు. కీలకమైన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రవేట్ పరం చేస్తున్నారని, మొత్తం ప్లాంట్ విలువను తగ్గించి కారు చౌకగా తమ కార్పొరేట్ మిత్రులకు ధారదత్వం చేజేస్తున్నారన్నారు. ఇప్పటికే 1400 ఎకరాల స్టీల్ భూమిని గంగవరం పోర్టుకు ఇచ్చేశారని చెప్పారు. ఈ రకమైన కుట్ర చేసి దేశ ప్రజలకు ఉపాధి లేకుండా స్టీల్ రేట్లు పెంచడానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర బైక్ యాత్ర స్టీల్ ప్లాంట్ రక్షణకు మరింత విస్తృతమైన మద్దతు పొందడానికి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు మీదుగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణకు యువతి యువకులు మేధవులు ప్రతి ఒక్కరు ఈ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ కోరుతుందన్నారు. పోస్టల్ ఆవిష్కరణలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మండల నాయకులు కే.మగ్గన్న జి.బుజ్జిబాబు టి.జోషి, సిహెచ్. గురుమూర్తి ఉన్నారు.

## గర్భిణీలు...పిల్లలు... ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ

### -విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్



ములగాడ సెప్టెంబర్20, ప్రభాతవార్త

గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వారికి అవసరమైన సదుపాయాలు సమాకుర్చుతున్నారని విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డు పరిధి గణపతి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా వార్డు కార్పొరేటర్ పుర్రె సురేష్ పూర్ణశ్రీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశాఖ డైరీచైర్మన్, పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ ఆనంద్ పాల్గొని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ప్రభుత్వం నుంచి కేంద్రానికి అందుతున్న సదుపాయాలు గురించి అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 59వ వార్డు అధ్యక్షుడు పుర్రె సురేష్, సోషల్ మీడియా కో కన్వీనర్లు సంపత్ ఖాన్, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు పెద్ద ఎత్తున మహిళలు, వైకాపా సీనియర్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సప్పరంపై శ్రీనివాసుడు



నక్కపల్లి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సప్పరం వాహనంపై శ్రీనివాసుడి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ముందుగా కొండపైన, కింద వున్న ఆలయా ల్లో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ధూప, దీప నైవేద్య నీరాజన మంత్రపు ష్పాలు, బాలభోగ, రాజ భోగ నివేదనలు సమర్పించారు. అనంతరం సప్పరం వాహ నంపై ఉభయదే వేరులతో కూడిన స్వామివారిని పట్టుపీతాంబరాలతో అలంకరించి మాఢ వీధుల్లో ఊరేగించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చ కులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు, రేజేటి సింగరాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, గురుభవానీ డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోసం హోమం నిర్వహించిన కల్లేపల్లి బాబ్జి రాజు

### ఆలయంలో ప్రత్యేక పూజలు



నక్కపల్లి,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు త్వరగా బెయిల్ వచ్చి జైలు నుంచి విడుదల కావాలని, సంపూర్ణమైన ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), చంద్రావతి దంపతులు రెండు రోజులు పాటు అనకాపల్లి జిల్లా సబ్బవరం రాంపురంలో ఉన్న వీర వెంకట సత్యనారాయణ మూర్తి ఆలయంలో ముగ్గురు వేద పండితులు సమక్షంలో ప్రధాన పూజారి మురళీ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ఈ హోమం నిర్వహించారు. రెండు రోజులపాటు చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి రాజు మాట్లాడుతూ రెండు రోజుల్లో చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడం ఖాయమని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ఈ సందర్భంగా అన్నారు. ఆయనతోపాటు కుటుంబ కుమార్తె సాయమ్మ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పాఠశాలకు కుర్చీలు అందజేసిన పూర్వ విద్యార్థులు



నక్కపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 1991-92 సంవత్సరంలో 10వ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు 10 మౌలిడేట్ ఫర్నిచర్ కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాణి లలిత మాట్లాడుతూ పూర్వపు విద్యార్థు లంతా తమ తమ రంగాలలో రాణించాలని, వారికి భగవం తుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దీవించారు. ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న పూర్వ విద్యార్థులందరూ తమ సహాయ సహకారాలు అందించి తమ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. పాఠశాల వైస్ చైర్మన్ కొల్లాటి లోవ కన్నబాబు, ఉపాధ్యాయులు ఎస్.వివిఎస్ లక్ష్మి, అర్జమ్మ, సత్యవతి, సుందర రావు, టి.రమణ, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ ఫోకస్

### సీపీ రవిశంకర్ ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్

### -పోలీస్ కల్యాణ మండపంలో 200 మందికి కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రోడ్డుపైకి వస్తే చాలు.. యువత వేగానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. చేతిలో బైకుకు బ్రేకులు కూడా వేయడాన్ని మరిచిపోతున్నారు. మెరుపు వేగంతో దూసుకుపోతుండడంతో.. ప్రమాదాల బారిన పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో విశాఖ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌లపై దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే అనార్థాలను వివరిస్తూ క్లాస్ పీకుతున్నారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో సుమారు 100 మంది మైనర్లను పట్టుకొన్నారు. ఈ మేరకు పోలీసు కల్యాణమండపంలో మైనర్లకు వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ ఉన్నతాధికారులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. నగర పరిధిలో ఇకపై మైనర్లు వాహనాలు నడుపుతూ దొరికితే వెంటనే దాన్ని సీజ్ చేసి దాని యజమానికి శిక్ష పడేలా చూస్తామని పోలీసులు హెచ్చరించారు. మైనర్లకు టూవీలర్లు, ఫోర్ వీలర్లు ఇస్తూ ప్రోత్సహించే వారికి ఈ శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. మైనర్ల డ్రైవింగ్‌తో తల్లిదండ్రులకు కలిగే నష్టంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు వాహనాలను అందజేయవద్దని పోలీసులు కోరారు. తెలిసీ తెలియని వయస్సులో వాహనం నడపడం ద్వారా మైనర్లు రోడ్డు ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఇతర వాహనదారులు సైతం ప్రమాదం బారిన పడే ఛాన్స్ ఉంటుందని బోధించారు. చిన్నారులను చదువుల్లో రాణించేలా ప్రోత్సహించాలని కానీ వాహనాలు ఇచ్చి కాదని సూచించారు. కౌన్సిలింగ్‌లో భాగంగా ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మైనర్లకు వారి తల్లిదండ్రులకు లైవ్ వీడియోలు, ఫోటోలు చూపించారు. గతంలో మైనర్ డ్రైవింగ్ వల్ల చనిపోయిన పలు ఉదంతాలను వివరించారు. ట్రాఫిక్ ఉన్నతాధికారులు మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్లు ఎంత ప్రమాదకరమో వివరించారు. మైనర్ తల్లి తండ్రులు మాట్లాడుతూ పోలీసులు నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ తమకు ఎంతో కనువిప్పు కలిగించిందని, పోలీసులు ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం తీసుకుంటున్న చర్యలకు హర్షం తెలియజేసారు. చివరగా వాహనదారులతో పాటుగా పాదాచారులు రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలను వివరించిన కరపత్రాలను విడుదల చేసారు. ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమంనకు ట్రాఫిక్ ఏ.డి.సీ.పి శ్రీనివాసరావు, ఏ.సీ.పి-1, ఏ.సీ.పి-2, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ,ద్వారక ట్రాఫిక్ సీఐ, గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే....

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

గాపాలపట్నం మండలం పరిధికి సంబంధించి 52వ వార్డు శాంతినగర్ లోని సామాజిక భవనంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఏ. మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మలతో కలిసి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నోచుకుం టుందని వీరు హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న అధికారులు, నాయకులు, దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా వీరు కోరారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ సమస్యపై మేయర్ సానుకూలంగా స్పందిస్తూ జీతాలు పెరుగుదల విషయమై సంబంధిత అధికారులతో ఫైల్ రప్పించి కౌన్సిల్ లో ఆమోదం చేయిస్తామని హామీ ఇచ్చారు అలాగే హెల్త్ అలవెన్స్ అనేది ప్రభుత్వం నిర్ణయం అని కార్మికులకు తెలియజేశారు. ఆమె వెంట పలువురు నాయకులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ సత్యం అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార ధ్యేయమే...

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

59వ వార్డు నక్కవానిపాలెం సచివాలయం గణపతి నగర్ వెంకటేష్ ములగాడ హౌసింగ్ కాలనీలో కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 400మంది లబ్దిదారులకు జగనన్న బ్రోచర్స్‌ను అందజేసే వివిధ సమస్యలపై వినతలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక సంపత్ వినాయగర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. చేతులు ఊపి పలకరించి వెళ్లిపోవడానికి నేను రాలేదని ఆయన ప్రజలకు తెలియజేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో రాష్ట్రంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నన్ను ఆడారి ఆనంద్‌కుమార్ గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని దానికి అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈసందర్భంగా వార్డులో ఇద్దరు వ్యక్తులు ఆర్థిక పరిస్థితి తెలుసుకుని వారికి సొంత నిధులతో పింఛన్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ మండల క్లస్టర్ ప్రెసిడెంట్ అంగ రాంప్రసాద్ సీనియర్ నాయకులు పెంటారావు, మడగ అప్పారావు, గాలి సన్యాసిరావు మడక రమణ శంకర, పైడ్రాజు, శంకర్ రావు సచివాలయం కన్వీనర్లు ఎం అప్పలరాజు, పోతురాజు, సరోజ, స్థానిక నాయకులు దొర, చిరంజీవి,సత్తిబాబు, ఈశ్వరరావు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడికత్తికేసులో సిఎం జగన్ హాజరుపై ...

**జగదాంబ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

విశాఖపట్నంలోని ఎన్ఐఎ -ఎడిజె కోర్టులో బుధవారం కోడికత్తి కేసుపై విచారణ జరిగింది.విచాణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనె 29కి వాయదా వేసింది. అనంతరం జనుపల్లిశ్రీనివాసరావు వేసిన బెయిల్ పిటీషన్‌పై నేడ అనగా గురువారం వాదనలు వింటామని జడ్జి చెప్పినట్టు.. నిందితుడి తరుపు న్యాయవాది సలీం తెలిపారు. విచారణ అనంతరం నిందితుడుశ్రీనివాసరావు తరుపు న్యాయవాది ఈం మీడియాతో మాట్లాడుతూ కోడికత్తికేసు విచారణను ఈనెల29కి వాయిదా వేశారు. శ్రీనివాస్ బెయిల్‌పిటిషన్‌పై జడ్జినేడు వాదనలు వింటామన్నారు. సిఎం జగన్ ఖచ్చితంగా కోర్టుకు హాజరుకావాలనీ, విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజు వైఎస్సార్సీపి నాయకులపై కూఈ కేసునమోదయ్యిందన్నారు. కనీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదన్నారు. న్యాయవాదిగా వైసిపి నాయకులపై నమోదైన కేసుపై కూఈ కోర్టులో విచారణ జరగాలనీ డిమాండ్ చేస్తునా న్ననిస్పష్టం చేసారు. శ్రీనివాక్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరినట్టు చెప్పారు. ప్రతివాదిగా ఉన్న ఎం జగన్‌నేరుగా కోర్టుకుహాజరు కాలేనంటున్నారని తెలపడంతో వీడియో మోడ్ ద్వారా విచారించాలనికోర్టుకు అభ్యర్థించానని న్యాయవాది సలీం అన్నారు.

### దళిత సంఘాల ఆగ్రహం...

కోడికత్తికేసులో నిందితుడు దళితుడు కావడం వల్లఇబ్బంది పెడుతున్నారని దళిత సంఘం నేత బూసి వెంకటరావు అన్నారు.సుమారు ఐదు ఏళ్ళ నుంచి కోర్టుకుహాజరుకావడానికి జగన్ తాత్సరం చేస్తున్నారన్నారు. మాకు న్యాయస్థానాలు మీద పర్తి నమ్మక ఉందనీ, జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## ఇస్రోకు దండిగా నిధులిచ్చి ప్రోత్సహించాలి

7వ పేజీ తరువాయి..

కార్యక్రమాల కోసం కేవలం రెండు బిలియన్ డాలర్ల బడ్జెట్ మాత్రమే ఉందన్నారు. అదే అమెరికాకు చెందిన నాసాకు 62 బిలియన్ డాలర్ల బడ్జెట్ ఉందన్నారు. అంటే ఇస్రో బడ్జెట్ కంటే అది 31 రెట్లు అధికమన్నారు. అంతరిక్ష ప్రయోగాల బడ్జెట్‌కు కోతలాని ఆయన ప్రశ్నించారు.భారత అంతరిక్ష ప్రయోగాలలో అంగారక గ్రహంపై పరిశోధనల కోసం ఇస్రో చేపట్టిన మంగళయాన్ మిషన్ అత్యంత తక్కువ వ్యయంతో పూర్తయిందన్నారు. ఇంత తక్కువ వ్యయంతోనే ప్రపంచం అబ్బురపడే అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్న ఇస్రోకు దండిగా నిధులు సమకూర్చితే ఇంకా ఎలాంటి అద్భుతాలు సృష్టించగలదో నిరూపిస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అంతరిక్ష ప్రయోగాలు , పరిశోధనలకు కేటాయించిన మొత్తంలో 8శాతం కోత పెట్టడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వైజ్ఞానిక మేధను చెరబట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీ ది విజయసాయి రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకమంది సైంటిస్టులను వేధింపులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. అంతరిక్ష పరిశోధనలు , ప్రయోగాల రంగంలో దేశం ఆశించిన పురోగతిని సాధించలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఆవిష్కరణలకు పేటెంట్లు తెస్తే డబ్బే డబ్బు అని ఆయన చెప్పారు. 1962నుంచి అంతరిక్ష పరిశోధలను తమ పార్టీ ఎంతో ప్రోత్సాహించిందని కాంగ్రెస్ చెబుతుంటే 2014 నుంచి మీము అందించిన సహకారంతోనే ఇస్రో ఇన్ని ఘన విజయాలు సాధించిందని బిజెపి చెప్పుకుంటోందన్నారు. వీళ్లద్దరి మధ్య అనేక వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికినట్లు చెప్పుకునే ముఖ్యమైన మూడో వ్యక్తి ఉన్నారని, ఆయన ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని ఆయన వ్యాఖ్యానించారు. ఐటీ విప్లవం తీసుకువచ్చానని, కంప్యూటర్, సెల్‌ఫోన్‌ను తానే కనిపెట్టానని ఆయన ఇప్పటికే వందల సార్లు ప్రకటించుకున్నారన్నారు. ఆయన ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా ఆ పేటెంట్‌లను వినియోగించుకుంటున్న ఐటీ కంపెనీలు, కంప్యూటర్ తయారీ కంపెనీలు , సెల్‌ఫోన్ కంపెనీల నుంచి వేల కోట్ల రూపాయల రాయల్టీ కింద రాబట్టవచ్చని ఆయన కేంద్రానికి సూచించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఎక్కడున్నామని ఒక్కసారి అవలోకన చేసుకోవాలని అన్నారు. ఇస్రో స్థాపనకు కేవలం నాలుగేళ్ల ముందు ఏర్పాటైన నాసా ఇప్పటివరకు వేయికి పైగా అంతరిక్ష ప్రయోగాలు చేపడితే ఇస్రో కేవలం 200 మిషన్లు మాత్రమే పూర్తి చేయగలిగిందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే మనం మరిన్ని మిషన్లు చేపట్టాలని అప్పుడే అంతరిక్ష వాణిజ్యంలో మన దేశం ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. అంతరిక్ష వైజ్ఞానిక రంగంలో వలసలు నిలవరించాలన్నారు. దేశీయంగా పెరుగుతున్న అంతరిక్ష కార్యక్రమాల అవసరాలకు తగినట్లుగా మానవ వనరులను సమకూర్చుకోవాలంటే ఇలాంటి సంస్థలు దేశంలో మరిన్నింటిని స్థాపించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. దేశంలో ఉద్యోగ అవకాశాలు లేక ప్రతీ ఏటా వేలాది మంది ఇంజనీర్లు, సైంటిస్టులు పలు దేశాలకు వలసపోతున్నారన్నారు. వందలాది మంది ఐఐటి గ్రాడ్యుయేట్లు ఉద్యోగావకాశాలు కోసం అమెరికా వంటి దేశాలకు వలస పోతున్నారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ వలసలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆయన ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## రైవాడ కెనాల్ కార్మికుల ...

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

దేవరాపల్లి నుంచి నరవ వరకు సుమారు 60కిలోమీటర్లు ఓపెన్ రైవాడ కెనాల్ పై పనిచేస్తున్న 136మంది ఔట్సోర్సింగ్ కార్మికులకు 15వేల జీవితం నుంచి 18,500 రూపాయల వరకు జీతం పెంచుట గురించి అదే విధంగా ప్రతినిత్యం రోజుకు సుమారు 6గంటల నీటిలో నాచు తీసే పనిచేస్తున్నారు. తద్వారా కార్మికులు చర్మ వ్యాధుల అనారోగ్యానికి గురవతున్నారనీ వీటనినంటినీ దృష్టిలో పెట్టుకుని హెల్త్ ఎలవెన్స్ మంజూరు చేయమని జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆరిలోవ క్యాంప్ కార్యాలయంలో కె కోటపాడు జెడ్పిటీసీ అనురాధ సమక్షంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యపై మేయర్ సానుకులంగా స్పందిస్తూ జీతాలు పెరుగుతల విషయమై సంబందిత అధికారులతో ఫైల్ రప్పించి కౌన్సిల్ ఆమోదిం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే హెల్త్ అలవెన్స్ అనేది ప్రభుత్వం నిర్ణయం అని కార్మికులకు తెలియజేశారు. ఆమో వెంట పలువురు నాయకులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ సత్యం, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు కొరకు ....

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

దొండపర్తి నుంచి అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డే విస్తరణ కొరకు అక్రమణలు తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ పరిధిలో దొండపర్తి అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ న్యూ కాలనీ జంక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దొండపర్తి జంక్షన్ నుంచి అక్కయ్యపాలెం ఎన్ హెచ్ 5 వరకు 80అడుగుల రోడ్డు విస్తరణ కొరకు ప్లాన్ పై అధికారులతో సమీక్షించి మార్కింగ్ చేయు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్రమణలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని పనులు వేగవంతం చేయాలని పట్టణ ప్రాణాళిక అదికారులను ఆదేశించారు మహారాణిపార్లర్ వద్ద ఉన్న జంక్షన్ ను అభివృద్ధి తో పాటు ఫౌంటెన్ పనులు పరిశీలించారు అలాగే న్యూ కాలనీ జంక్షన్ వద్ద ఫౌండెన్ పనులను లైటింగు ఆకర్షణీయంగా తీర్చిదిద్దే పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ ఏసిపి రామకృష్ణ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు చాలా తప్పు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టు చాలా తప్పు అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు మీ వ్యతిరేకిస్తూ బుధవారం గండి బాబ్జీ ఆధ్వర్యంలో కాళీ మాత గుడి ఎదురుగా సముద్రంలో జలదీక్ష చేశారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అరెస్ట్ చేసి చాలా పెద్ద తప్పిదం చేసిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని ఎదుర్కొనలేక అరెస్టు చేశారని అన్నారు. పైశాచిక ఆనందం కోసం అక్రమ కేసులుపెట్టి చంద్రబాబు నిజాయితీకి మరక పెట్టలేరన్నారు. అప్రజాస్వామిక విధానాలతో నడుస్తున్న జగన్ ప్రభుత్వం బంగాళాఖాతం లో కలవడం ఖాయం అని అన్నారు. నల బుడగలు ఎగురవేసి నిరసన తెలిపారు. సముద్రం లో నిబడి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారా బ్రాహ్మణి సారధ్యంలో పనిచేస్తాం...

7వ పేజీ తరువాయి..

వచ్చినప్పుడు బ్రహ్మణి సారథ్యం వహించక తప్పదని అన్నానని ఆయన చెప్పారు.తెలుగుదేశం పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని, నాయకత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.చం ద్రబాబు పై మరిన్నికేసులు పెట్టడమే కాకుండా, లోకేష్‌ను అరెస్టు చేస్తే పార్టీని బ్రాహ్మణి నడిపిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం చంద్రబాబుతోపాటు లోకేష్‌పైనా, మా అందరిపైనా కేసులు పెట్టినా టీడీపీకి ఏమీ నష్టం లేదని, పార్టీ కేడర్ చాలా బలమైనదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ కేడర్ పునాదులను కదిపే శక్తి ఎవరికీ లేదని, స్వర్గీయ ఎన్టీఆర్ పెట్టిన మహుర్తబలం అలాంటిదన్నారు. రాబోయే ఎన్నికలలో సైకో సీఎం జగన్‌కు చివర ఎన్నికలని, సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన దుయ్యబట్టారు.

## చట్టసభల్లో 33శాతం ....

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్ బుధవారం ఎంవీపికాలనీ సమతా కాలేజి సర్కిల్ వద్ద ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ టపాసులు కాలుస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతే నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనం ప్రారంభించడంతోపాటు మొట్ట మొదటి బిల్లు చట్టసభల్లో 33శాత మహిళా రిజర్వేషన్ కల్పిస్తూ నూతన భవనంలో మొదటి బిల్లు పెట్టడం , జనాభాలో 50శాతం దాటినటువంటి మహిళలకు ఇచ్చినటువంటి గౌరవమని అది కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే చెందుతుందని, గతంలో వాజపేయి ప్రభుత్వంలో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోనే మహిళా రిజర్వేషన్‌బిల్లును పెట్టడం జరిగిందని చెప్పారు.

## మళ్ళీవార్ వన్‌సైడా.. గెలుపు ధీమాలో వైసిపి

**పాయకరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ప్రస్తుత రాజకీయ సమీకరణాలు చూస్తే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వార్‌వన్ సైడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని పార్టీ అధిష్టానం నమ్మకంతో ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి తెలుగుదేశం, జనసేన పొత్తు ఇద్దరూ కలిసి పనిచేస్తేనే నియో జకవర్గంలో ఒక ప్రభంజనంలా ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. 2014లో జనసేన పార్టీ టిడిపికి మద్దతు ఇవ్వడంతో టిడిపి 2700ఓట్ల తేడాతో గెలుపొందింది. కోటఉరట్ల, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో వైసిపి మెజార్టీ ఉన్నప్పటికీ కేవలం ఎస్‌రాయవరం మండలంలో టిడిపికి వచ్చిన మెజార్టీతో టిడిపి గెలుపొందిన విషయం తెలిసిందే. 2014లో టిడిపి తరుపున గెలుపొందిన ఎమ్మెల్యే అనితకు జనసేన నాయకులు గెడ్డంబుజ్జికి మధ్య విభేదాలు రావడంతో వీరిద్దరూ విడిపోయారు. అప్పట్లో జనసేన సపోర్టు ఉండటం వల్లే అతికష్టంమీద టిడిపి ఒడ్డుకు చేరుకుంది. 2019 ఎన్నికల్లో వైసిపి ఎవరూ ఊహించని స్థాయిలో 35వేలకు పైగా మోజార్టీసాధించిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు వేర్వేరుగా పోటీచేసాయి. జనసేనకు నియోజకవర్గంలో ఓట్లశాతం ఎక్కువగా ఉన్నప్పటికీ 2019లో జనసేన అభ్యర్థికి స్థానిక నాయకులకు మధ్య పొరపొచ్చాలు రావడం మళ్ళీ అంతా కలిసి పనిచేసినప్పటికీ కొంతమంది జనసేనకు పూర్తిస్థాయిలో పనిచెయ్యలేదు. దీంతో జనసేన 2019 ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయింది. ఇదిలా ఉండగా జనసేన నాయకులు గెడ్డంబుజ్జి టిడిపి అప్పటి ఎమ్మెల్యే అనిత మధ్య 2015 తర్వాత నుంచి దూరం పెరగడంతో గెడ్డంబుజ్జి అనితపట్ల అసంతృప్తితో ఉన్నారు. వీరిద్దరూ ఇప్పటికీ దూరంగానే ఉంటున్నారు. 2024 ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ టికెట్ జనసేనకు ఇవ్వాలని జనసేన నాయకులు గెడ్డంబుజ్జి అధిష్టానాన్ని కోరినట్లు తెలిసింది. జనసేన నాయకులు గెడ్డంబుజ్జి మాత్రం టిడిపి తరుపున మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్‌ఇస్తే తాను పనిచేయనని బహిరంగ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో జనసేన టికెట్‌కోసం గెడ్డంబుజ్జి ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాష్ట్రస్థాయిలో టిడిపితో మంచిసంబందాలు ఉన్న అనిత మళ్ళీ టికెట్ తెచ్చుకోవడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అదేజరిగితే ప్రస్తుత రాజకీయసమీకరణలు బట్టిచూస్తే జనసేన, టిడిపికి ఎట్టిపరిస్థితులలోనూ మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఎన్నికలు దగ్గరకు వచ్చే సమయంలో నాయకుల బుజ్జగింపులతో బుజ్జిలో మార్పువస్తే అప్పుడు జనసేన సపోర్టుతో వైసిపితో పోటీ రసవత్తరంగా మారనుంది. ఒకవేళ జనసేనకు టికెట్ ఇస్తే టిడిపి నేతలు అంతా మద్దతు ఇస్తారా లేక మాజీ ఎమ్మెల్యే అనిత వర్గీయులు తమనేతకు టికెట్ రాలేదని అలిగి జనసేనకు దూరంగా ఉంటారా అనే ప్రచారం కూడా జరుగుతుంది. మరోప్రక్క కొంతమంది టిడిపి నాయకుల నోట వినిపిస్తున్న మాట టిడిపికి టికెట్ ఇస్తే జనసేన నాయకులు గెడ్డంబుజ్జి అనితకు మద్దతు ఇవ్వనప్పటికీ జనసేనలో ఉన్న చాలామంది పవన్‌కళ్యాణ్ అభిమానులు టిడిపికి మద్దతు ఇవ్వనున్నారని టిడిపిలో అభిప్రాయాలు వెళ్ళువెత్తుతున్నాయి. కొంతమంది పవన్ అభిమానులు సపోర్టు చేస్తామని ఫోన్‌చేసి కూడా చెపుతున్నట్లు టిడిపి నేతలు కొంతమంది అంటున్నమాట. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ రాజకీయసమీకరణలు ఎలా మారుతాయో చూడాలి. మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే ప్రస్తుత సమాచారం ప్రకారం జనసేనలోని గెడ్డంబుజ్జి న్యాయకత్వంలో పనిచేసే వారు టిడిపికి మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపించడంలేదు. అదే మరోఅభ్యర్థికి టిడిపి టికెట్ ఇస్తే గెడ్డంబుజ్జి పనిచేస్థారని తెలిసింది. ఇవన్నీ ప్రక్కన పెట్టి జనసేనకే పాయకరావుపేట టికెట్ ఇవ్వాలని ఖచ్చితంగా గెలిపించి తీసుకువస్థానని గెడ్డంబుజ్జి పవన్‌కళ్యాణ్ వద్ద కూడా ప్రస్థావించినట్లు తెలిసింది. టిడిపిమాజీ ఎమ్మెల్యే అనితను కాదని జనసేనకు టికెట్ ఇస్తే టిడిపిలో కొంతమంది జనసేనకు పనిచేయరనే ప్రచారం జరుగుతుంది. కానీ అదేజరిగితే ఈఅవకాశాన్ని వైసిపి సద్వినియోగం చేసుకుని గెలుపు దిశగా అడుగులు వేయాలని భావిస్థోంది. జనసేనకే టికెట్ ఇస్తే టిడిపిలో కొంతమంది పనిచేయరు. టిడిపిలోని అనితకు టికెట్‌ఇస్తే జనసేన నాయకత్వంలో గెడ్డంబుజ్జి పనిచేయరనే అభిప్రాయం నియోజకవర్గంలో వ్యక్తం అవుతున్నాయి. నాయకులు తీరు ఇలా ఉంటే ఓటర్లు మావైపే ఉన్నారని ముఖ్యంగా ప్రభుత్వఉద్యోగులు నిరుద్యోగులు రైతులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని వారంతా టిడిపి జనసేన పార్టీలకు ఓటు వేస్తారని ఆయా పార్టీ నాయకులు ధీమావ్యక్తం చేస్తున్నారు. వైసిపి మాత్రం జగన్ పేదలకు అందించిన సంక్షేమపథకాలే పూర్తిస్థాయిలో ఓటింగ్ పడేటట్లు చేస్తాయన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండల టిడిపి అధ్యక్షులు జనసేన నాయకుడు గెడ్డంబుజ్జితో కలిసి ప్రస్తుత రాజకీయ సమీకరణాలపై చర్చించుకున్నట్లు తెలిసింది. గెడ్డంబుజ్జితో విభేదాలు ఉన్న మాజీ ఎమ్మెల్యే అనితకూడా గెడ్డంబుజ్జితో చర్చించి తనకు సహకరించాలని కోరే అవకాశాలు ఉన్నట్లు చర్చజరుగుతోంది. ఈనేపథ్యంలో జనసేన నాయకులు గెడ్డంబుజ్జి అనితకు సహకరిస్థారా లేక జనసేనకు టికెట్ ఇవ్వాలని అధిష్టానం డిమాండ్‌చేసి టికెట్ తెచ్చుకుంటారా.. వేచిచూడాలి. ఏది ఏమైనా టిడిపి జనసేన కలిసి పోటీచేస్తేనే వైసిపికి గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. టిడిపి, జనసేన ఈరెండు పార్టీలు కలిసి సక్రమంగా పనిచేసుకోకపోతే వైసిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని విశ్లేషకులు అంచనా.. అలాగని వైసిపి విభేదాలు మాత్రంలేవు అనేమాట లేదు. పాయకరావుపేట నియోజకవర్గంలో వైసిపి నాయకులు మధ్య విభేదాలు చాపకింద నీరులాగ సాగుతున్నాయి. ఏ మండలంలో చూసినా నాయకుల్లో సఖ్యత లేదు. ఇటువంటి పరిస్థితుల మధ్య ఎవరి బలహీనతలు ఎవరికి లాభం చేకూరుస్తాయో వేచిచూద్దాం.

## త్వరలోనే విశాఖకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి....

7వ పేజీ తరువాయి..

సూచించారు. దీంతో విశాఖ త్వరలోనేసీఎం పాలన సాగిస్తారని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నిర్మాణపనులు పూర్తవ్వడమే ఆలస్యం... సీఎం విశాఖకు షిఫ్ట్ అవ్వడం గ్యారంటీ అని చెప్తున్నారు. రిషికొండ చుట్టూ రోణ గోడ నిర్మాణం విశాఖలోని రుషికొండ చుట్టు బ్రద్రతా వలయం ఏర్పాటుచేస్తున్నారు. పర్యాటక ప్రాజెక్టు చుట్టూ రోణ గోడ నిర్మణం చేపట్టనున్నారు. దీన్ని ఆరుఅడగుల నుంచి పది అడుగుల ఎత్తులో నిర్మించనున్నట్లు తెలుస్తుంది అక్రమంగా ఎవరూ ప్రవేశించేందుకు వీలు లేకుండా నిర్మిస్తున్నారు. తాజాగా 8.58కోట్లతో ప్రహరీ మరో 4.20కోట్లతో గార్డెనింగ్ కోసం టెండర్లు ఆహ్వానించారు. ఈ రిసార్టు వద్ద అత్యంత విలాసవంత అదనపు హంగులను ఏపీటీడీసీ ప్రణాళిక చేస్తుంది. విశాఖలో శాంతిభద్రతలు పటిష్టం చేసేలా చర్యలు ఇక ముఖ్యమంత్రి విశాఖకి షిఫ్ట్ అయితే ఎలాంటి శాంతి భద్రతలకు ఆస్కారం లేకుండా విశాఖ పోలీస్ కమిషనరేట్ ని కూడా అడిషనల్ డీజీ కేడర్‌కి అప్ గ్రేడ్ చేశారు. దీసెంట్‌గానే అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యాన్నార్ విశాఖ సిపీగా బాధ్యతలు తీసుకున్నారు. శాంతిభద్రతల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకొచ్చే అంశాలను రవిశంకర్ పరిశీలింస్తున్నారు. గతంలోఎంపి కుటుంబ సభ్యుల కిడ్నాప్ ఘటనలను దృష్టిలో పెట్టుకొని లా అండ్ అర్డర్‌ను పటిష్టం చేస్తున్నారు. సీఎం విశాఖకు సిఫ్ట్ అయ్యేనాటికి శాంతి భద్రతలకు అవసరమైన చర్యలన్ని పోలీస్ కమిషనరేట్ చేపడుతుంది.

## గణపతి హోమం...

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్షేమంగా ఉండాలని త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి శారద బుధవారం గణపతి హోమం, మహా చండీహోమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు త్వరలో విడుదలై మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ హోమం నిర్వహించారు.

## యాదవ కుల సంక్షేమ సంఘానికి ...

7వ పేజీ తరువాయి..

విశాఖ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పౌర సరఫరాల శాఖమంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు తదితరులకు మేయర్ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ పక్షపాతిని బీసీ కులానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అలాగే వెనుకబడిన తరగతుల కొరకు ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని ఈసందర్భంగా తెలియజేశారు. ఈసందర్భంగా విశాఖ నగరంలోని యావ సంక్షేమ సంఘం ప్రతినిధులు తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి సహకరించిన క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు మేయర్ తెలిపారు.ఇదీ ఇలా ఉండగా, మూడు దశాబ్దాలుగా యాదవ కుల సంక్షేమానికి ఏ రాజకీయ పార్టీ చేయలేదని, కానీ సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్థలం కేటాయించడాన్ని గొలగాని శ్రీనివాసరావు కృతజఞతలు తెలిపారు. అంతేకాకుండా నగరంలో ఉన్న యాదవ సామాజిక వర్గమంతా వైఎస్సార్ కాంగ్రెస్‌కు రుణపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా కోర్టు సముదాయం వద్ద ..

7వ పేజీ తరువాయి..

ప్రజాస్వామ్మం నడుస్తుందా అనే అనుమానం రేకెత్తుతుందన్నారు. కనీస సాక్షదారాలు లేకుండా సెక్షన్లు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవితవ్యానికి సహాయపడే స్కిల్ డెవలప్మెంట్ సెం టర్లోని ఏర్పాటు చేసి మేలు చేసినటువంటి వ్యక్తిని అక్రమంగా జైల్లో చొరబెట్టారని అగ్రహించారు. మాజీ పబ్లిక్ ప్రాక్యూటర్ పిఎస్ నాయుడు విశాఖ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుమన్, విశాఖ బార్ కౌన్సిల్ మాజీ కార్యదర్శి రమాదేవి బి రాజశేఖర్, డి.దుర్గాప్రసాద్, సవలి సతీష్‌కుమార్, పి కిరణ్‌కుమార్, ఎస్ రమేష్‌కు మార్, కృష్ణమూర్తి వరప్రసాద్, బాలాజీ, సత్యనారాయణ, ఏ శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు ఫైకార్డులు చేత బట్టి నిరసన వ్యక్తం చేశారు. న్యాయమే గెలుస్తుందని చంద్రబాబుపై కేసులని విగిపోతాయని చెప్పుకొచ్చారు.

## ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళలకు ఆటోలకై వడ్డీ లేనిరుణాలు

**కొయ్యూరు వెలుగు ఎపిఎం శ్రీనివాస్ వెల్లడి**

**కొయ్యూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

ఎస్సీ,ఎస్టీ డ్వాక్రామహిళలకు ఆటోలకొరకు ట్రైబల్‌సబ్‌ప్లాన్ నిధులనుండి వడ్డీలేని రుణాలను అందించనున్నట్టు కొయ్యూరు వెలుగుఎపిఎం శ్రీనివాస్ బుధవారం తెలిపారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. లబ్ధిదారుని వాటాధనంగా క్రింద 10శాతం సొమ్ము అనగా రూ.33519లు ముందుగా చెల్లింపు చేస్తే లబ్ధిదారులకు నేరుగా కొత్తఆటో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎక్కడా నగదు ఇవ్వడం జరగదన్నారు. ఈనెల 25నాటికి ఆసక్తిగల డ్వాక్రామహిళల ఆధార్, కుల, డ్రైవింగ్‌లైసెన్సు, గ్రూపుపొదుపుపుస్తకం తీసుకుని వెలుగు కార్యాలయానికి రావాలని ఎపిఎం వివరించారు.

## పార్లమెంటరీ ఆర్థిక స్థాయీ సంఘ సభ్యునిగా ఎంపికైన బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నామినేట్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త**

బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు 2023-24 సంవత్సరానికి ఆర్థిక స్టాండింగ్ కమిటీకి నామినేట్ అయ్యారు. ఈ నియామకం 13 సెప్టెంబర్, 2023 నుండి అమల్లోకి వచ్చింది. జీవీఎల్ నరసింహారావు 2019 నుండి ఫైనాన్స్‌పై స్టాండింగ్ కమిటీ సభ్యునిగా పనిచేశారు. నీతి ఆయోగ్‌తో సహా ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు, ప్రణాళికా మంత్రిత్వ శాఖల వివిధ శాఖలకు సంబంధించిన గ్రాంట్లు, బిల్లుల డిమాండ్‌లను ఫైనాన్స్ కమిటీ పరిశీలిస్తుంది. బ్యాంకులు, బీమా కంపెనీలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత పనితీరు, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్ఈబిఐ మొదలైన రెగ్యులేటరీ ఏజెన్సీల పనితీరును కూడా కమిటీ కాలాను గుణంగా సమీక్షిస్తుంది. లోక్‌సభ ఎంపీ, మాజీ కేంద్ర సహాయ మంత్రి జయంత్ సిన్హాను లోక్‌సభ స్పీకర్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమించారు.


## పూటకో ప్రకటన-వారానికో వ్యాఖ్య...

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త**

మీ ఐదేళ్ళ పాలన చరమ దశకు చేరిపోయిందని..... గడిచిన నాలుగున్నరేళ్ళలో రాజధాని కోసం ఎలాంటి చర్యలు చేపట్టకుండా.. ఈ చివరి 100 రోజుల సమయంలో విశాఖలో కాపురం అంటూ హడావుడి ఎందుకు ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదని ప్రశాంత విశాఖ కు రాజధాని తెస్తారో లేదో తెలియదు కానీ... రౌడీల రాజ్యం మాత్రం ఇప్పటికే తెచ్చేశారని.... రాజధాని అనే ప్రకటనకే విశాఖ రణరంగ క్షేత్రాన్ని తలపిస్తుంటే... ఇక పూర్తిస్థాయిలో రాజదాన్ని తరలిస్తే విశాఖ పరిస్థితి వర్ణనాతీతమని మీరు చేస్తున్నా రాజధాని ప్రచారంతో ఇప్పటికే విశాఖలో చోటామోటా భూమాఫియాలు స్వైర విహారం చేస్తున్నాయని... భూదందాల్లో రౌడీ షీటర్లదే రాజ్యంగా మారిపోయిందని ప్రాంతాల వారీగా పంచుకుని పంచాయితీలు చేస్తున్నారని ఆయన అన్నారు. విశాఖలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని... పారదర్శకత, జవాబుదారీతనం లోపించి పాలన అరాచక స్థాయికి చేరిందని... గడిచిన నాలుగున్నరేళ్లు వరకు విశాఖ సాగరతీరంలో నగర ప్రజలు ప్రశాంతంగా నిద్ర పోయేవారని..కానీ మీరొచ్చాక భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, హత్యలతో నగరం ఉలిక్కిపడుతోందని..... విశాఖలో కొత్తగా గ్యాంగ్‌వార్ సంస్కృతికి తెరలేపారని... నేరాల సంఖ్య పెరిగిపోయి ప్రశాంత విశాఖ నగరంలో అశాంతి రేకెత్తేలా చేశారని... విశాఖలో సాక్షాత్తూ అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కుటుంబాన్ని అరాచక శక్తులు కిడ్నాప్ చేశాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విశాఖలో ఉన్నరోజే కిడ్నాప్‌కు పథక రచన జరిగిందంటే విశాఖలో రౌడీల రాజ్యం నడుస్తోందన టానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని అధికార పార్టీ పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేక పోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి....అని ఆయన అన్నారు. మీరొచ్చాక రాష్ట్రంలో కొత్త సాంస్కృతి ... దందాకు తెరలేపారని సంపద సృష్టించే అమరావతిని నాశనం చేశారని ఏపీ జీవనాడి పోలవరాన్ని అటకెక్కించారని చీకటి జీవో నెం.1ని తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారని రకరకాల కారణాలు చూపి ప్రతిపక్షం గొంతును నొక్కేస్తున్నారని నాలుగేళ్లలో దాదాపు 5 వందల మంది ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారని ప్రజలకు వాస్తవాలు చెప్పే పత్రికలు, మీడియాపై ఉక్కుపాదం మోపేందుకు జీవో నెం.2430ని తెచ్చారని విశాఖలో రుషికొండను బోడిగుండుగా మార్చి సర్వ నాశనం చేశారని ఏజెన్సీలో గంజాయిసాగు, అక్రమ మైనింగ్‌తో పాటు విశాఖలో 40వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారని పోలీస్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా మార్చుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేలా చేస్తున్నారని 'జే' ట్యాక్స్ కమీషన్లతో పారిశ్రామిక వేత్తలపై బెదిరింపులకు పాల్పడటంతో పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారన్నారు. ఇప్పుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ.. రాష్ట్రంలో నిరసనల పరంపర కొనసాగుతుండటంతో ప్రజల దృష్టి మళ్లించడానికి ఈ రాజధాని ప్రకటనను ఒక సంజీవనిలా వాడుకుంటున్నారని రాజధాని పేరుతో ప్రశాంత విశాఖలో.. ప్రశాంతతను పోగొట్టొద్దని... విశాఖ ప్రజలు వాపోతున్నారని నిజానికి కోర్టు కేసులు తేలేదాకా విశాఖపట్నానికి రాజధానిని తరలించే అవకాశమే లేదు. అయినా సరే... అన్నీ తెలిసీ ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి మాటలను నమ్మే పరిస్థితిలో విశాఖ వాసులు లేరని ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారని 2024లో మీ ప్రభుత్వ పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని గుర్తుంచుకోండి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.


## అధికారులతో ముత్తంశెట్టి సమీక్ష సమావేశం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం అవంతి పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హామీ ఇచ్చిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పెండింగ్ పనులు పూర్తి చెయ్యాలని అదేవిధంగా హౌసింగ్ అధికారులతో జగనన్న కాలనీ విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీపరుడైన చంద్రబాబుపై అక్రమ అరెస్ట్



**చోడవరం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

నీతి నిజాయితీకి మారుపేరు చంద్రబాబు అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి సైకో జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. నిజం నిలకడగా తెలుస్తుందని వెంకటేశ్వర స్వామి దయవలన కడిగిన ముత్యంలా కేసు కొట్టి వేయబడి బయటకు వస్తారని తెలియజేశారు. ఈ సైకో జగన్ రెడ్డి పాలన కన్నా బ్రిటిష్ పాలనే మిన్న అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మన రాష్ట్రంలోనే కాక దేశ విదేశాలలో మేమంతా చంద్రబాబుతోనే అనే నినాదంతో రోడ్లపై ర్యాలీలు నిర్వహిస్తున్నారు. పార్టీలకు అతీతంగా దేశంలోనే ప్రముఖులంతా చంద్రబాబుకు మద్దతు పలుకుతున్నారని, ఈ సైకో జగన్ రెడ్డి రోజులు లెక్కపెట్టుకోవచ్చని ప్రజల గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హితవు పలికారు. రాష్ట్రమంతా చంద్రబాబు నాయుడు కోసం నిరాహార దీక్షలు ర్యాలీలు చేస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పవన్ కళ్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు నాయుడును కలిసి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ జనసేన కలసే పోటీ చేస్తాయని చెప్పడం చాలా ఆనందనీయం వైఎస్ఆర్సిపి సింగిల్ డిజిట్ వస్తుందని ఈ సందర్భంగా ఎద్దేవ చేశారు ఎప్పటికైనా నీతి నిజాయితీ గెలుస్తుందని ఎక్కువ జగన్ రెడ్డిని ఇంటికి పంపాలా జైలుకు పంపాలా లేక లండన్ పంపాలా ప్రజలు నిర్ణయించడానికి సిద్ధంగా ఉన్నారని రానున్న రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం తధ్యమని జోస్యం చెప్పారు పోలీసుల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని వీళ్లంతా జగన్ రెడ్డి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని నిన్న సింహాచలం దర్శనానికై బయలుదేరిన చోడవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్య బాబుపై దౌర్జన్యంగా పోలీసులు ప్రవర్తించారని అటువంటి వారిని గుర్తు పెట్టుకోవాలని రానున్నది తెలుగుదేశం పార్టీయేనని తాగిన గుణపాఠం చెప్పక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్. రాజు చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, గోకివాడ కోటేశ్వరరావు, చోడవరం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, రొంగలి సోము నాయుడు, ఈర్ల శ్రీనివాస్, జెట్టి మాణిక్యం, బాలి బోయిన దేవుడు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, ముడుసు గోవిందా, కర్రీ కోటేశ్వరరావు, ఎక్స్ జెడ్‌పిటిసి కనిశెట్టి మచ్చిరాజు, దొడ్డి కిషోర్, గూనూరు పెద అచ్చిబాబు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు.. తల్లి బిడ్డ ఆరోగ్యానికి నిలయాలు : ఎంపీటీసీ వర్మా బాలకృష్ణ

### వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ పథకం... గర్భిణులకు ఉపయోగకరం : సచివాలయం కన్వీనర్ గొల్లపల్లి శివబాబు



ఎటపాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని కన్నాయి గూడెం సచివాలయం పరిధిలోని గొల్లగూడెం అంగన్వాడి కేంద్రంలో బుదవారం పోషక మాస ఉత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతాలు సూపర్‌వైజర్ నాగలక్ష్మి, పీహెచ్ఎన్ అరుంధతి ఎంపీటీసీ వర్మ బాలకృష్ణ సచివాలయం కన్వీనర్ గొల్లపల్లి శివబాబు చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు బాలింతలు ఆరోగ్యం కోసం ఎన్నో పోషకాహార పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార విలువలు కలిగిన ఆహారం అందిస్తుందని అన్నారు. గర్భిణులు బాలింతలు విధిగా ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సహాయకులు మార్తా, స్థానిక అంగన్వాడీ కార్యకర్త కిరణ్మయి, వినయ్ కుమారి, సూర్య కుమారి, వెంకటమ్మ కుమారి ప్రేమకుమారి, రాజ్యలక్ష్మి ఇందిరా దేవి తదితర అంగన్వాడి కార్యకర్తలు గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చోద్యం హైస్కూల్ విద్యార్థి మౌనిక ఎంపిక

గొలుగొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చోద్యం హై స్కూల్ విద్యార్థిని అండర్ 14 విభాగంలో పైల మౌనిక తుది జట్టుకు ఎంపికయ్యారు. విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గల ఎంజెపిబిసిడబ్ల్యూఆర్ పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో హ్యాండ్ బాల్ విభాగంలో విద్యార్థిని మౌనిక విజయం సాధించి స్థానం జక్కించుకుంది. ఈ మేరకు హైస్కూల్ హెచ్ఎం రత్నాజీ వివరాలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే హ్యాండ్ బాల్ పోటీల్లో తుది జట్టులో స్థానం సంపాదించుకొని జిల్లా తరుపున ఆడనున్నట్లు చెప్పారు. తమ హైస్కూల్ నుండి పైల మౌనిక రాష్ట్ర స్థాయిలో నిర్వహించే హ్యాండ్ బాల్ పోటీల్లో ఆడనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందిస్తూ ఆల్ ది బెస్ట్ అంటూ తోటి విద్యార్థులతో అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు కుందూరు నూకరాజు, నర్సింగరావు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో రాణించి సౌజన్య హైస్కూల్‌కు గుర్తింపు తీసుకురావాలని మీరు ఆకాంక్షించారు.



## అనారోగ్యంతో గిరిజన విద్యార్థి మృతి

హుకుంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ వచనరంగినీ గ్రామానికి చెందిన కిల్లో ఆది(11) అనే గిరిజన విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందాడు. విజయనగరం జిల్లా తాటి పూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి గత పది రోజులుగా విష జ్వరంతో బాధపడుతు కనీసం మంచినీళ్లు త్రాగలేని అనారోగ్య పరిస్థి తుల్లో ఉంటే ఉపాధ్యాయులు కనీస మానవత్వ దృక్పథంతో నైనా ఆసు పత్రికి తీసుకువెళ్లకుండా వదిలేసారని, అదేకాక ఫోన్ మెసేజ్ ద్వారా తెలిపారని తల్లితండ్రులు ఆరోపిం చారు. విషయం తెలుసుకుని తండ్రి కిల్లోకామేష్ హుటాహుటిన పాఠ శాలకు చేరుకుని కుమారుని ఇంటికి తీసుకొచ్చారు. అప్పటికే విద్యార్థి ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో అరుకువేలీ ప్రభుత్వ ఆసుపత్రికి బుధవారం చికిత్స నిమిత్తం తీసు కుని వెళ్ళగా చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. విద్యార్థి ఆరోగ్యంపై ఉపాధ్యాయుల శ్రద్ధ వహించి ముందుగా సమాచారం ఇచ్చి ఉంటే తన కుమారుడు బ్రతికి ఉండేవాడని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనతో వాపోయారు. మా కుమారుని ఆరోగ్యంపై అశ్రద్ధ వహించి మృతికి కారకులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి చెందడానే వార్త గ్రామానికి తెలియగా గ్రామమంతా తీవ్ర దుఃఖసాగరములో మునిగిపోయింది.

## తెదేపా ఆధ్వర్యంలో 8వ రోజులో భాగంగా రిలే నిరాహారదీక్ష

యలమంచిలి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద దీక్షా శిబిరంలో రిలే నిరాహారదీక్ష 8వ రోజులో భాగంగా మునగపాక మండలం, తెలుగు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మరికొద్ది రోజుల్లో నిర్దోషిగా బయటకు వస్తారని కార్యకర్తల ఎవరు అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంతో పనిచేయాలని, ఈ ప్రభుత్వ విధానం ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుందని, జాతీయ, అంత ర్జాతీయ వేదికలపై చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయడంపై ఈ ప్రభుత్వ తీరును తప్పుపడుతున్నారని, చంద్రబాబు, లోకేష్ యాత్రను చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీని అస్థిర పరచాలని చూస్తుందని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఈ సైకో ప్రభుత్వంకు రోజుల దగ్గర పడ్డాయని, తెలుగు దేశం పార్టీపై, చంద్రబాబుపై బురద చల్లడం ఈ ప్రభుత్వానికి అలవాటైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులురి విజయబాబు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరావు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ధర్మిరెడ్డి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కాంట్లకోట చిరంజీవి, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు, ఇత్తంశెట్టి రాజు, దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు బి.శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు రాజాన నానాజీ, రాజ్ శేఖర్, సత్యనారాయణ, అప్పలనాయుడు, అదిమూర్తి, శ్రీనివాసరావు, నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొరారు సాంబ,ఉల్లింగల గోవింద, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ సభ్యులు

యలమంచిలి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



యలమంచిలి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకునుకుంటూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని జీవో ఎంఎస్ 117 తక్షణమే రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్న పిఎఫ్, ఏపీజీఎల్ఐ సమస్యలను డిమాండ్లపై ఈ నెల 30న జరగబోయే ధర్నాకు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కార్య నిర్వాహక కార్యదర్శి బొడ్డేడ సత్యనారాయణ ఎం.సత్యనారాయణ బి లక్ష్మణరావు జి.సర్వేశ్వరరావు కే.వీరభద్రరావు పి.చంద్రశేఖర్ వై.సత్యారావు పాపారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్‌లో సీట్ బెల్ట్ పెట్టుకొని ఊరేగుతున్న వినాయకుడు



యలమంచిలి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రామ్ నగర్ సమీపంలో టిడ్కో గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయ కుడిని మూడో రోజు అయిన బుధవారం రాత్రి వినాయక అనుప్ర కార్యక్రమం భక్తులు వినాయకుడిని కార్‌లో ఊరేగిం పుగా తీసుకెళ్ళా ముందు సీట్‌లో కూర్చుండ బెట్టి గణనాయ కునికి సీట్ బెల్ట్ పెట్టి ప్రజలకు సందేశం ఇచ్చినట్లు ప్రదర్శన చేశారు. టిడ్కో గృహసముదాయంలో ఊరేగింపు అనంతరం యలమంచిలి పట్టణంలో ప్రధాన రహదారి గుండా నారాయణపురం శారద నదిలో నిమజ్జనం నిర్వహించారు. భక్తులు కార్‌లో వినాయకుని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## 23న పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

పాడేరు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే ఈ నెల 24వ తేదీ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ క్విజ్ పోటీలను నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టివిఎన్ రఘురాల్ మాట్లాడుతూ విద్యార్థులు తరచూ ప్రతి ఆక్టివిటీలో పాల్గొంటూ వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ కుమార్ కుమారి సిహెచ్ అనిత జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా కళాశాలలో వివిధ పోటీలను నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ బహుమతులను ప్రధానం చేయబడును. ఈ సందర్భంగా 23న ఇండియన్ రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించబడును కనుక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుమ బిట్ర అల్బర్ట్ తెలియజేశారు. ఆసక్తి కలిగిన దాతలు వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ చంద్రకళ సౌజన్య సునీత రాధాకుమారి ఇవి జయలక్ష్మి పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు స్వీకరణకు ఈనెల 23 వరకు గడువు పొడిగింపు

పాడేరు,సెప్టెంబర్20, ప్రభాతవార్త

వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 23 వ తేదీ పొడిగించామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఎంపిడిఓ ఓటు దరఖాస్తులను తిరస్కరించకుండా స్వీకరించాలని ఈ మేరకు ఎంపిడిఓలకు సమాచారం అందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ గిరిజన యువత నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు చేయాలని కోరారు.

## 90శాతం సబ్సిడిపై రైతులకు మినుములు, పెసర్ల విత్తనాలు అందజేత



విఆర్ పురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం రైతులకు 90శాతం సబ్సిడిపై అపరాలు మినుములు, పెసలను, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మిల చేతుల మీదుగా రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా సరోజిని, విజయలక్ష్మిలు మాట్లాడారు. రైతులు సకాలంలో విత్తన శుద్ధిచేసి అధిక దిగుబడి సాధించాలని ఆకాంక్షిచారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు గూటాల శ్రీనివాసరావు, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగెడ్డలో గుర్తు తెలియని మృతదేహం



పెదబయలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆంధ్ర ఒడిస్సా సరి హద్దు ప్రాంతం మత్స్యగెడ్డ ఒడ్డు ప్రాంతంలో మాసంగళవారం సాయంత్రం గుర్తుతెలియని పురుషుని మృతదేహం కొట్టుకు వచ్చినట్లు స్థానిక సర్పంచ్ పి.మాధవరావు బుధవారం విలేఖరులకు తెలిపారు. నాలుగు రోజుల వర్షానికి మత్స్యగెడ్డలో ఆంధ్ర ఒడిస్సా ప్రాంతం నుండికొట్టుకు వచ్చినగుర్తు తెలియని మృతదేహనికి ఒళ్ళంతా గాయాలుండటంతో ఎవరో హతమార్చి గెడ్డలో పారేసు ఉంటారని అనుమానం వ్యక్తపరుస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహనికి పంచాయితీ పంచానామ అనంతరం దహన కార్యక్రమం నిర్వహిస్తే సమస్యలు ఉత్మన్న మౌతాయాని డైలామాలో పడ్డారు. ఎవరైనా వ్యక్తులు కనిపించక పోయిన అనుమానం కలిగిన సీతాగుంట సచివాలయానికి లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందనకు విశేష స్పందన.. స్పందనకు 158 అర్జీలు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



జగనన్నకు చెబుదాం స్పందనకు విశేష స్పందన లభించింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుదవారం నిర్వహించిన స్పందనకు 158 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ, పి.ఓ వి.అభిషేక్‌తో కలసి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు,రహదారులు నిర్మాణాలు, భూ సమస్యలు, డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు, మట్టి రోడ్లు నిర్మాణాలు కోసం ఫిర్యాదులు అందాయి. దోడిపుట్టు పంచాయితీ కుమ్మిపుట్టు జంక్షన్ నుండి బీడిచెంప గ్రామం వరకు ఏడు కిలోమీటర్లు రోడ్డు నిర్మించాలని బీడిచెంప గ్రామస్తులు పాంగి దశరథి, పాంగి రాజు వినతిపత్రం సమర్పించారు. స్థానిక కరెంటు ఆఫీసు వెనుక కించాయిపుట్టు గ్రామానికి మట్టి రోడ్డు నిర్మించాలని ఎ.బుద్ధ, కె.రామకృష్ణ అర్జీపత్రం అందజేశారు. పాత ముంచంగిపుట్టులో సిసి రోడ్డు నిర్మించాలని అల్లంగి పరశురామ్ వినతిపత్రం అందజేశారు. పాత ముంచంగిపుట్టు గ్రామస్తురాలు దూరు కాంతమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఏనుగురాయి పంచాయితీ అలడమూల గ్రామానికి సిసి రోడ్డు నిర్మించాలని, మురుగు చెరువు గ్రామానికి తారురోడ్డు మంజూరైందని దాని నిర్మాణం పూర్తి సర్పంచ్ సిరగం నరసింగరావు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి విఎస్ ప్రభాకర్, జిల్లా ఉద్యానవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతి అధికారి పి.ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, ఈఈ కె.వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, ఎంపిడివో ఎస్ రమేష్, తహశీల్దార్ నర్సమ్మ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



స్పందనలో స్వీకరించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందజేసి త్వరితన పరిష్కరించాలని ఆదేశించారు. ఉదయం స్పందనకు హాజరైన అధికారులు మధ్యాహ్న నుండి క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.అభిషేక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధుల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### సీసీ రోడ్లు డ్రైనేజీలు, మంచినీటి బోర్లు



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు డ్రైనేజీలతోపాటు 50 లక్షల రూపాయల వ్యయంతో మంచినీరు బోర్లను నిర్మిస్తున్నామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. మండలంలోని మాకవరం పంచాయతీ సేపు కూడా గ్రామంలో రూ.30 లక్షల జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరును ఆమె ప్రారంభించారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ మేభ గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం మేభ గ్రామంలో జెడ్పి నిధులతో మంచినీటి సౌకర్యం కల్పించినారు. జెడ్పి నిధులు కేటాయించిన ఉమ్మడి విశాఖ జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రని ఘనంగా ఆహ్వానించిన గ్రామస్తులు బోర్వేల్ పనిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాకవరం పంచాయితీ సర్పంచ్ వంతల గంగాధర్, ఉమ్మడి విశాఖ జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ఒక్క మేభ గ్రామంలోనే కాదు దశల వరిగా మాకవరం పంచాయితీలోనే కాకుండా మిగిలిన పంచాయితీలకు కూడా జెడ్పి నిధులు కేటాయించినట్టు తెలియజేయ్యటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరం పంచాయతీ సర్పంచ్‌వంతల గంగాధర్, మాకవరం సెగ్మెంట్ ఎంపిటీసీ భర్త వంతల దొంబుదార్, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబందు, ముంచంగిపుట్టు మండలం సీనియర్ నాయకులు జల్లిపల్లి మూర్తి ముంచంగిపుట్టు మండల వైస్ ఎంపిపి భాగ్యవతి దోడిపుట్టు పంచాయతీ సూపర్ సర్పంచ్ కిముడు శివ మాకవరం పంచాయతీ కార్యదర్శి చిన్నన్న ఇంజనిరింగ్ అసిస్టెంట్ హరీష్ మండల సీనియర్ నాయకులు దామోదరం ప్రసాద్ రాంప్రసాద్ మాకవరం సచివాలయం వైఎస్ఆర్ సీపి సోషల్ మీడియా కన్వీనర్ అచ్యుత్ కుమార్ గ్రామ వాలంటీర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందుకూరుపేటలో ఘనంగా పోషకాహార మాసోత్సవం వేడుకలు

దేవీపట్నం, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మం డలం ఇందుకూరుపేట గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం లో సిడిపిఓ డి.సంధ్యారాణి ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి ఎంపీపీ కుంజము మురళి జిల్లా ఉపాధ్యక్షులు కందుల బాబ్జి ఆధ్వర్యంలో పోషక ఆహార మహోత్సవాలు ఘనంగా జరి గాయి. అనంతరం సిడిపిఓ సంధ్యారాణి మాట్లాడుతూ పోషక ఆహార లోపం ఉన్న పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్న తల్లులు వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే ఆహార పదార్థాలను గర్భిణీలు బాలింతలు మాత్రమే తీసుకోవాలని తెలియజేశారు. ఎంపీపీ కుంజం మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రంకు అందుతున్న సరుకులను గర్భిణీలకు చంటి బిడ్డలకు తప్పనిసరిగా అందజేయవలెను అలాగే మన మండలంలో మంచి అధికారినిగా సిడిపిఓ పనిచేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్య పుస్తకాలను పిల్లలకు అందజేశారు. తల్లిలకు పిల్లలకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అనంతరం ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా శ్రీమంత కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవీపట్నం మండలం ఎంపీపీ కుంజం మురళి మండల కన్వీనర్ గారపాటి మురళీకృష్ణ ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కందుల బాబ్జి జడ్పిటిసి సిరసం సత్యవేణి ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి టి డేవిడ్ దేవి పట్టణం మండలం అంగన్వాడీ కేంద్రం టీచర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

## గ్యారంటీ లేని జిటిపిఎస్ విధానాన్ని అమలు చేయవద్దు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్

పాడేరు,సెప్టెంబర్20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రతీ చోట సి.పి.ఎస్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజులలో రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత సిపిఎస్ కాస్తా జిపిఎస్‌గా మార్చి ఉద్యోగులకు నమ్మక ద్రోహం చేశారని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు, జనరల్ సెక్రెటరీ కె.ధనుర్జాయ్ విమర్శించారు. ఈ దేశంలో ఒక్కో రాష్ట్రం పాత పెన్షన్ వైపు మల్లుతుండగ ఆంధ్రప్రదేశ్ మాత్రం సి.పి.ఎస్ కంటే నష్టదయకమైన గ్యారంటీ లేని జిపిఎస్ విధానాన్ని పూనుకోవడాన్ని సరికాదని వారు దుయ్యబట్టారు. అలానే విద్యారంగంలో ప్రయోగాల పరంపరలో భాగంగా ఐబి. (ఇంటర్నేషనల్ బకలోరియట్) ప్రవేశ పెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తుంది. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన రావు, జనరల్ సెక్రెటరీ కె.ధనుర్జాయ్ కోరారు.

## 22న పెదబయలులో ప్రత్యేక స్పందన : శుక్రవారం పాడేరు ఐటిడిఏ స్పందన రద్దు

పాడేరు సెప్టెంబర్ 20,ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన పెదబయలు ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడిం చారు. పెదబయలు మండలంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సబ్బందితో సచివాలయాల్లో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. పాడేరు ఐటిడిఏలో శుక్రవారం స్పందన రద్దు చేయడం జరిగిందనీ ఐటిడిఏ కార్యాలయాలనికి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

## కంచరపాలెం బిఆర్‌టిఎస్ రోడ్‌లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు

మాధవధార, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



కంచరపాలెం నుండి ఎన్ఏడి బ్రిడ్జి వరకు ఉన్న బిఆర్టిఎస్ రోడ్డులో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ వాహనదారులు పాదచారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. కంచరపాలెం నుండి ఎన్ఏడి వరకు ఉన్న బిఆర్ టిఎస్ రోడ్డులో ప్రమాదాల నివారణకు వైట్ పెయింట్‌తో పెడిస్ట్రియన్ క్రాసింగ్ లైన్స్, క్యాటైస్, రోడ్డు డివైడింగ్ కంటిన్యూయేషన్ లైన్, రోడ్డు షోల్డర్ లైన్స్ మరియు స్పీడ్ బ్రేకర్స్‌ను క్రొత్తగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన పెడిస్ట్రియన్ క్రాసింగ్, స్పీడ్ బ్రేకర్స్‌లను జీవీఎంసీ అధికారులైన ఈఈ తార ప్రసన్న రెడ్డి, డిఈ ఏడుకొండలు, ట్రాఫిక్ జోన్ 2 ఏసిపి జి రాజీవ్ కుమార్, ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వాహనదారులు టాపిక్‌కు నిబంధనలను పాటిస్తూ వారికి నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణాలు సాగించాలని బిఆర్‌టిఎస్ మధ్య రోడ్డులో బస్సులు మాత్రమే ప్రయాణం చేయాలని సర్వీస్ మార్గముల ద్వారా మిగిలిన వాహనాలు ప్రయాణించాలని ప్రమాదాల నివారణకు అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు, జీవీఎంసీ అధికారులకు సహకరించాలని కోరారు.

## ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించే కోర్సుల సిలబస్‌ను సవరించేందుకు వీడియో కాన్ఫరెన్స్



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్లో నిర్వహించే వివిధ కోర్సులకు ప్రస్తుతం ఉన్న సిలబస్‌ను సవరించేందుకు ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట్రమణ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో హెూటల్ ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ యుఎస్ఎ, నార్వే, ప్రముఖ హెూటల్ ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్నారు. ప్రారంభ ఉపన్యాసములో డా.కె. వెంకట రమణ, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్, ప్రిన్సిపాల్ ప్రసంగిచారు. ఇండస్ట్రీ నిపుణులగు నార్వే నుండి సాయికుమార్ బద్ది, బెంగుళూర్ నుండి రామిరెడ్డి, హైదరాబాద్ నుండి పడాల మహేష్, లక్ష్మీప్రభ సెయింట్ జోసెఫ్ కాలేజీ నుండి, దసపల్లా జిఎం ప్రశాంత్, దుబాయ్ నుండి చెఫ్ సుబ్రహ్మణ్యం వైట్ హార్స్ ఇన్ జనరల్ మేనేజర్ రాజ్ పీతల స్కాట్లాండ్ నుండి వారి వారి విలువైన ఇండస్ట్రీ డెవలప్మెంట్ కొరకు సిలబస్‌లో మార్పులు చేర్పులు సూచనలు చేశారు. ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ లెక్చరర్ ఆర్.రవి, అసోసియేట్ లెక్చరర్ ఎన్.పార్థసారథి, పార్ట్ టైమ్ లెక్చరర్ బి.కుముదిని, పార్ట్ టైమ్ లెక్చరర్ హుస్నానిగ్గర్ ఉన్నారు. ఆఫీస్ సిబ్బంది కే.ఈ.ప్రసాద్ ఐ.దివ్య హెూస్ట్ చేశారు.

## కరోనా కన్నా ప్రమాదకరమైన జగన్ వైరస్.. మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే

మాడుగుల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో కరోనా వైరస్ కన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైరస్ చాలా ప్రమాదకరమైనదని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న రిలేదీక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడుగుల జరిగిన నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు ముఖ్యమంత్రి రైతుబట్ల తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు తీవ్రంగా వీస్తున్నాయని మురపక్క లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని బాబు సభలకు అత్యంత ఆదరణ లభిస్తుందని ఇవన్నీ చూసి ఓర్వలేక తట్టుకోలేక ఏదో విధంగా ఇరుకున పెట్టాలన్న ఉద్దేశంతో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారంటూ ఆరోపించారు. ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు మరోపక్క రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందని రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వీటిని పట్టించుకోవడం మానేసి కేవలం కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ ప్రతిపక్షాలను ఎలాగైనా సరే డబ్బు కొట్టాలన్న ఆలోచనతో ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గట్టు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే తమకు బాసటగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ ని కూడా ఏం చేయలేక తప్పుడు విమర్శలు చేస్తూ టిడిపి జనసేన పార్టీలపై ఆ పార్టీ నాయకులు విమర్శించడం అవివేకం అన్నారు. ఎవరు ఎన్ని చేసినా ఎన్ని పన్నాగాలపండిన రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అక్కడ విజయం సాధిస్తుందని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని స్పష్టం చేశారు. ఈరోజు కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్న ప్రతి ఒక్కరు ఆరోజు జవాబు చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు కూడా ముఖ్యమంత్రి విధానాలను ఎండగడుతూ ప్రజల మద్దతు తెలుగుదేశం పార్టీకి ఉందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని ఆయన అన్నారు. ఇంకా ఆ పార్టీ నాయకులు ఉండూరు దేవుడు, మరువాడ ఈశ్వరరావు తదితరులు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జి శ్రీరామ్ మూర్తి, అప్పాన భాస్కర్ రావు, నందారపు సన్యాసిరావు, పిఎస్ఎన్ రాజు లెక్కల కాశి బాబు, మాడుగు నియోజకవర్గంలో గల పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్‌కు సన్న బియ్యం సరఫరా ప్రారంభించాలి

### విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఈశ్వరరావు



మాడుగుల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

సంక్షేమ హాస్టల్‌లోని పిల్లలకు సన్న బియ్యం సరఫరా చేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం. ఈశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 23న నర్సీపట్నంలో జరగనున్న దళిత ప్రతినిధుల గర్జన గోడపత్రికను ప్రతినిధులంతా కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సబ్ ప్లాన్ నిధులు, కాంపోనెంట్ నిధులు నిబంధనల మేరకే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దళిత సేవా పరిరక్షణ డిఎస్పి జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిట్ల చలపతి, డివిఎంసి సభ్యులు ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రైతు భేటీ



చోడవరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో చోడవరం షుగర్ కర్మాగారం పరిధిలో గల చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ రైతు భేటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోలుగుంట మండ లం నందలి రోలుగుంట, జె నాయుడుపాలెం, రావికమతం మండలం నందలి తట్టబంద, రావికమతం, చినపాచిల, బుచ్చయ్యపేట మండలం నందలి వడ్డాది, బుచ్చయ్యపేట, చోడవరం మండలం పిఎస్ పేట కాటాల వద్ద రైతులతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తాము ఎదుర్కొంటున్న పలు కష్టాలను తెలియజేస్తూ తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు. పలువురు రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ అందిస్తున్న మద్దతు ధర 2800 ఏమాత్రం సరిపోవడం లేదని అలాగే షుగర్ ఫ్యాక్టరీ నుండి ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై అందించడంలేదని అలాగే ఇస్తున్న రేటు కూడా దఫా దఫాలుగా ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని, అలాగే కాటాల వద్ద మేనేజ్మెంట్ సరిగాలేదని ఎప్పుడు పేమెంట్లు ఇస్తున్నారో, ఎంత ఇస్తున్నారో ఎటువంటి వివరాలు తమకు తెలియ జేయడం లేదని వాపోయారు. షుగర్ ఫ్యాక్టరీ గాడిలో పడాలంటే అక్కడ జరుగుతున్న అవినీతిని పూర్తిగా నిర్మించాలని, యంత్రాలను ఆధునికరించాలని అలాగే జాతీయ ఉపాధి హామీ పథకానికి అనుసంధా నంగా చెరకు సాగును ఉంచితే కచ్చితంగా చెరకు రైతుల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2022- 23 సంవత్సరం నందు రైతులకు బకాయి ఉన్న 7 కోట్లను వెంటనే చెల్లించాలనీ,ప్రస్తుత సీజనుకు టన్నుకు రూ.4వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలనీ, చెరుకు సరఫరా చేసిన రైతులకు 30 రోజులకు ఒకసారి పేమెంట్లు చెల్లించాలనీ, చెరుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలనీ,చెరకు పంట వేయటానికి కొంత మొత్తం అడ్వాన్స్‌గా రైతులకు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశములలో రైతులతో ఇన్‌చార్జ్ పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ వచ్చే సీజన్ కి టన్నుకు కనీసం 3500 మద్దతు ధర ఇస్తామని, అలాగే రైతులకి సంబంధించిన అన్ని సౌకర్యాలను ముఖ్యంగా అడ్వాన్స్ పేమెంట్ను, 30 రోజులకు ఒకసారి పేమెంట్ను తప్పనిసరి చేస్తామని, ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ను చేపట్టడం ద్వారా షుగర్ ఫ్యాక్టరీని లాభాలు బాటి పట్టించి ఈ ప్రాంత రైతులకి అండగా నిలబడతామని, అలాగే ఫ్యాక్టరీలో నిరంతరం జరుగుతున్న అవినీతిని పూర్తిగా నిర్మూలించి ఫ్యాక్టరీని గాడిలో పెడతామని, జనసేన పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడుతుందని చెరకు రైతులకు పూర్తి భరోసాని కల్పిస్తామని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఈ దిశగా వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి అధికారం ఇవ్వాల్సిందిగా రైతులకు తెలియజేశారు. రాజు స్థానిక మీడియాతో మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ ఎండి, ఫ్యాక్టరీ చైర్‌పర్సన్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఈ అంశాల పై దృష్టిసల్పాలని రైతులకు న్యాయం జరిగే విధంగా పరిపాలన విధానాన్ని సంస్కరించాలని ప్రస్తుతం పెండింగ్ ఉన్న ఏడు కోట్ల రూపాయల బకాయిల్ని వెంటనే చెల్లించాలని ఈ సీజన్లో 3500 కనీసం మద్దతు ప్రకటించి తీరాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు రోలుగుంట మండలం బలిజి మహారాజు, రావికమతం మండలం మైచర్ల నాయుడు, బుచ్చయ్యపేట మండలం డిఎస్ నాయుడు చోడవరం గూనూరు మూలునాయుడు గూనూరు సూర్యనారాయణ, పరవాడ దొరబాబు నర్సింగరావు, సోమిరెడ్డి శివ శంకర్, పిల్లా అప్పలనాయుడు, భూషణం, గుండు గణేష్ రామ్మూర్తి, రమేష్, దొండా సాయి, సతీష్, శంకర్, ఉదయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో తప్పని డోలి మోతలు

మాడుగుల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జలంపల్లి పంచాయితీలో శివారు గ్రామమైన కామకూటం గ్రామానికి చెందిన ప్రతిమ కు పురిటి నొప్పులు రావడంతో కింతలి పిహెచ్‌సీ వైద్యులకు బుధవారం తెలియజేశారు. రహదారి మొత్తం బురద మయం కావడంతో వైద్య సిబ్బంది కామకూటం గ్రామానికి చెందిన ప్రతిమను కింతలి ప్రభుత్వ ఆసుపత్రికి డోలిమూతల ద్వారా ఆస్పత్రికి తరలించారు. డోలు మోతలతో వెళ్లినటువంటి గర్భిణీ స్త్రీ ఆడబిడ్డకు జన్మనిచ్చింది తల్లి కూతురు బుధవారం సాయంత్రానికి ఇంటికి చేరుకున్నారు క్షేమంగానే ఉన్నరని గ్రామస్తులు తెలియజేశారు. ఆయితే శివారు గ్రామాలకు కూడా రహదారి సౌకర్యం కల్పిస్తే ఈ డోలి మోతలు ఉండవని గిరిజన సంఘం నాయకుడు ఈ నరసింహమూర్తి కోరుతున్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ ఆర్థిక సాయం



మక్కువ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మార్కొండపుట్టి పంచాయతీ పెదమాశీల గ్రామానికి చెందిన పెద్దపల్లిమోహన్ (49) హఠాత్తుగా మృతి చెందాడు. మృతుడు భార్య గంగమ్మకు వైఎస్సార్ బీమా పథకం కింద పది వేల రూపయాలు తక్షణ ఆర్థిక సహాయం గ్రామ వైఎస్సార్ సిపి కన్వీనర్ వెంపడాపు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. మృతుడు కుటుంబానికి మొత్తం లక్ష రూపాయలు అందుతుందని గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సిక్కు కుటుంబ సభ్యులకు గ్రామస్తులతో తెలిపారు.

## పౌష్టికాహారం గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి



పాచిపెంట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారంను అంగన్వాడీ కేంద్రంలో గల పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ అనంతలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ సి.హెచ్.సీతారాం మాట్లాడుతూ అంగన్వాడీల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం మండలంలో కోస్టువలస అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న వారికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. పౌష్టికాహారాన్ని లబ్దిదారులకు సక్రమంగా అందించాలని సూచించారు. సిడిపిఒ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ఆకుకూరలు ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయడమే కాకుండా అంగన్వాడీ ద్వారా ప్రీ స్కూల్ విద్య అందించడంతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 1700 కేజీల పిడిఎఫ్ బియ్యం పట్టివేత



రామభద్రపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఉప తహశీల్దార్, విజిలెన్స్ సి.ఐ బి. సింహాచలం శ్రీకాకుళం సిఎస్‌డిటి సాయికృష్ణ, వీరు రైడ్ ఇట్లా మామిడిపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తి వారణాసి కల్యాణి ఇంటిలో 1700 కేజీలో పిడిఎఫ్ బియ్యం పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఉప తహశీల్దార్ సుభాష్ చెప్పారు. అక్రమ నిల్వలపై నిఘా ఉంచామని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనదీక్ష

గరివిడి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మాజీ మంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకి నిరసనగా చీపురుపల్లిలో జిల్లా తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆదేశాలు మేరకు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పైల బలరాం ఆధ్వర్యంలో కొండదాడి గ్రామానికి చెందిన 80 మంది టీడీపీ క్యాకర్తలు నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షలో గరివిడి మండలం కొండదాడికి చెందిన టీడీపీ నాయకులు, వందమట్ల సాయిరాజు, జంపాన శ్రీనివాస్‌రాజు, మండాది నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. దీక్ష శిబిరాన్ని బలరాం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా సర్కార్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్మోహన్‌రెడ్డి తక్షణమే గద్దె దిగాలన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు.

## వరిపంటపై పొలంబడి కార్యక్రమం

మక్కువ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



కోన గ్రామంలో వరి పంటపై పొలబండి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి పంటలో గల మిత్ర పురుగులు, శత్రుపురుగులులపై పొలంలో పరిశీలించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వరి పంటపై పొడ తెగులును గుర్తించటం జరిగింది. నివారణఖు ప్రొపికోజోల్ 250 ఎమ్మెల్ లేదా హెక్స కోనజోల్ 400 ఎమ్మెల్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారి చేసుకోవటం వల్ల తెగులును నివారణ చేసుకోవచ్చని వ్యవసాయ అదికారి శ్రీనివాసరావు అన్నారు. పొలంబడి ముఖ్య ఉద్దేశ్యం మిత్ర పురుగులను సంరక్షించడం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాదించటం నిరంతరం పంటను పరిశీలించటం రైతులను వరి పంటపై నిపుణులుగాగా చేయడం ఈ పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.శ్రీనివాసరావు, ఎడిఎ శారద రాష్ట్ర కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధన అధికారి అమృత వీణ, వి.ఎ.ఎ.రామ్‌కుమార్, ఎంపిటిసి ప్రతినిధి శ్రీరాములు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసన

బాడంగి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మండలానికి చెందిన ఎస్టీ, ఎరుకుల కులస్తులు అందరినీ నియోజకవర్గ కేంద్రమైన బొబ్బిలిలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహారదీక్ష చేయడమైంది ఈ సందర్బంగా మాజీ శాసనసభ సభ్యులు తెంటు లక్ష్మునాయుడు వారందరికీ పూలమాలలు వేసే అబినందించడం జరిగింది. ఈ సందర్భంగా పాలవలస గౌరి, ఎంపిటిసి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు మచ్చలేని నాయకుడని వచ్చే ఎన్నికల్లో ఆయనను ఎదుర్కొనలేక ఇలాంటి దిగజారుడు రాజకీయాలు జగన్ ప్రభుత్వ చేస్తుందని ఇలాంటి కుతంత్ర రాజకీయాలకు భయపడేది లేదని మా నాయకుడుని తప్ప చేయలేదని నిర్ధోషిగా, బయటకి వస్తారని అంతవరక ఏపీ ఎరుకుల సేవా సంఘం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అతటా మా ఎస్టీ గిరిజన గెతలకు చెందిన వారంతా రిలే నిరాహారదీక్షలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులు సమవర్థంతమైన సేవలు అందించడానికి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ జె.మురళి పేర్కొన్నారు. బుధవారం విజయనగరం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పంచాయతీ కార్యదర్శుల రిసెష్షర్ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూడెంచల పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామస్థాయి స్థానిక ప్రభుత్వమైన గ్రామపంచాయతీలకు పరిపాలన పరమైన అధికారాలను చట్టంలో కల్పించిందన్నారు. దీనిలో భాగంగా పరిపాలనలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు రూపకల్పన చేశామన్నారు. గ్రామస్థాయి, స్థానిక ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్న కార్యదర్శులు తమకున్న ఆథారిటీ అధికారంతో ప్రజాపయోగమైన పనులు చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ కంఠంలోని ఇళ్ల ఉన్న ప్రజలకు ఆస్తిహక్కు పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సమిత్వ కార్యక్రమంపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. పంచాయతీలలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో తీసుకునే కేస్టడీ ద్వారా వివరించారు. విధి నిర్వహణలో వత్తిడిని ఎదుర్కొంటున్నవారు మానసిక ప్రశాంతతను పొందేందుకు ధ్యానం చక్కని సాధనమన్నారు. జిల్లా ఆఫీసు మాన్యువల్ సిసిఎ రూల్స్ పట్ల కూడా అవగాహన పెంపొందించుకుని ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని కార్యదర్శులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కె.రాజ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.కామేశ్వరరావు, శిక్షణా కేంద్రం ఇన్‌చార్జిలు ఎ.దేముడు, జయరామలక్ష్మి, రవికిరణ్, వాసుదేవరావు, ప్రసాదరావు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23 మంది నేత్ర రోగులు శస్త్ర చికిత్సలకు ఎంపిక

గరివిడి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చుక్కవలస గ్రామంలో బుధవారం మానవీయత స్వచ్ఛంద సంస్థ సౌజన్యం, శ్రీరామ్‌నగర్ ఒఈయు లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 48 మంది నేత్ర రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 23 మందిని శస్త్ర చికిత్సలకి ఎంపిక చేశారు. మానవీయత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బలాకల వెంకట గోవిందరాజులు, సర్పంచ్ అన్నంనాయుడు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేరపరిశోధనలో ఫోరెన్సిక్ పాత్ర చాలా కీలకం

### సెంచూరియన్ విసి ప్రొఫెసర్ మహంతి

నెల్లిమర్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త



నేరపరిశోధనలో ఫోరెన్సిక్ పాత్ర చాలా కీలకమని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.కె.మహంతి అన్నారు. విశ్వవిద్యాలయంలో నేషనల కాన్ఫరెన్స్ ఆన్ ఫోరెన్సిక్ ఫైండ్స్ 2023ను ఆయన బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఫోరెన్సిక్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆయన వెల్లడించారు. నేర స్థలం వద్ద ఆధారాలను సేకరణపైనే నేరస్తులకు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. ఆ విధంగా సామాజికన్యాయం అందించడంలో కూడా ఫోరెన్సిక్ నిపుణులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. త్వరలోనే ఎంఎస్‌సి ఫోరెన్సిక్ కోర్సును ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫోరెన్సిక్ నుంచి స్కూల్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్‌గా మార్చనున్నట్లు ఆయన వెల్లడించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ నేర పరిశోధనలో స్పష్టమైన విధానాలను అనుసరించాలని అన్నారు. ఈ సమయంలోనే ఎక్కువ సమయం వెచ్చించి విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌కుచ ఎందిన ప్రభుత్వ సలహదారు డాక్టర్ సురేందర్‌కుమార్ పాల్ 'లైంగిక వేధింపులు, పోక్సో కేసుల దర్యాప్తు ' అంశంపై సమగ్రంగా వివరించారు. జాతీయ న్యాయవ్యవస్థ విధానాల గురించి డైరెక్టర్ డాక్టర్ అంకిత్ శ్రీవాస్తవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ నాగజోగయ్య, ప్రవల్లిక, మనీషి శ్రీవాస్‌లతో పాటు చత్తీస్‌గడ్ నుంచి కళింగ యూనివర్శిటీ ,బిలాస్‌పూర్‌లని గురు గాసీదాస్ యూనివర్శిటీ, కాకినాడలోని ఆదిత్య కళాశాల, సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్,ఒడిషా విద్యార్థులు పాల్గొన్నారుటు ముఖ్యమంత్రిగా పని చేసిన సీనియర్ నాయకుడు చంద్రబాబును అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దారుణమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంచినీరు ఇవ్వండి మహాప్రభో

### కమీషనర్‌కు ఆమ్ ఆద్మీపార్టీ విజ్ఞప్తి

విజయనగం కార్పొరేషన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



నగరంలో గడచిన రెండు నెలలుగా మంచినీటి కొళాయిల ద్వారా బురదనీరు సరఫరా కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే సమస్యను పరిష్కరించి మంచినీటి సరఫరా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ బుధవారం మున్సిపల్ కార్పొరేషన కమీషనర్ ఆర్.శ్రీరాములునాయుడును కోరారు. ఈ మేరకు పార్టీ సభ్యులతో కలిసి కమీషనర్‌కు ఒక వినతి పత్రాని ్ని అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షకాలం కావడం డయేరియా లాంటి వ్యాధులు విస్తరిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, పన్నులు చెల్లిస్తున్నా ప్రజలకు కనీసం మంచినీటి కూడా అందించలేకపోవడం బాధకరమని అన్నారు. మంచినీటి కోసం నగర ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారని కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళిన ఆయన మంచినీటి సరఫరా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు. పైపులైన్ల కోసం తవ్విన గోతులను పూడ్చకపోవంతో వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయని ఆయన తెలిపారు. సత్వరమే గోతులను పూడ్చాలని కోరారు. కమీషనర్ కలిసిన వారిలో సహయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యువజన నాయకులు మహమ్మద్ నయీమ్, కిలాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

### టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా జరుగుతున్న నిరాహారదీక్షలో భాగంగా 43వ డివిజన్ టీడీపీ కార్యకర్తలు బుధవారం చేపట్టిన దీక్షలకు ఆమె మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని ఆరోపించారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టీడీపీ నేతలను వేధింపులకు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆమె హెచ్చరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన సీనియర్ నాయకుడు చంద్రబాబును అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దారుణమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరచాలి!

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



నగరంలో సామాజిక మరుగు దొడ్ల నిర్వహణ మెరుగుపరచాలని నగర పాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు ఆదేశించారు. నగరంలో ని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును పరిశీలించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. బుధవారం ఉదయం స్థానిక పాలాసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. పాలాసుపత్రి భవనం మరమ్మతులకు గురికావడంతో అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సామాజిక మరుగుదొడ్ల నిర్వాహకులతో మాట్లాడారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో మరుగుదొడ్ల నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా లోటుపాట్లు, పొరపాట్లు జరిగినట్లయితే నిర్వహణ బాధ్యత నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఏఈ వెంకటేశ్వరరావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

నగరంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారించామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 9,32 డివిజన్‌లో 36 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగర అభివృద్ధిపై శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమెమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, డీప్యూటీ మేయర్ ముచ్చులయ, 32వ డివిజన్ కార్పొరేటర్ బోగాపురపు లక్ష్మి, పార్టీ జోనల్ ఇన్‌చార్జిలు బొద్దాన అప్పారావు, సయ్యద్ గౌస్, పిలకా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఆసుపత్రిలో అన్ని సేవలు అమలు చేస్తున్నారు : ఎమ్మెల్యే

బొబ్బిలి సెప్టెంబర్20ప్రభాతవార్త



అప్రభుత్వఆసుపత్రిలో అన్ని సేవలు అమలు చేయు ఉద్దేశమే ఆయుష్మాన్ భవ కార్యక్రమంఅని ఎమ్మెల్యే వంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. బొబ్బిలి ప్రభుత్వఆసుపత్రిలో 9రకాల సేవలు గురంచి అవగాహన కల్పించారు ఆసుపత్రి పరివేక్షకులు డాక్టర్ జి శశిభూషనరావు ఈఆసుపత్రిలో 8మంది ప్రత్యేక డాక్టర్లు ఉన్నారని వారు ఎల్లవేలలా వచ్చే రోగులకు వైద్యం చేస్తారని అన్నారు. ఆసుపత్రి ప్రత్యేక వసతులు ఉన్నాయని 50నుంచి వందపడకులు ఆసుపత్రితయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యన్నారు. 44వేలమందికి ప్రభుత్వఆసుత్రిలో ఉద్యోగాలు అందజేసన ప్రభుత్వం మాదని అన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాలలో బాగంగా విజయనగరంలో ఇటీవల ప్రారంభించారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు , మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డులో వినాయక అన్నదానంకు విశేష స్పందన

బొబ్బిలి సెప్టెంబర్20ప్రభాతవార్త



బొబ్బిలి పార్వతీపురం మెన్‌రోడ్డు శ్రీశివశంకర్ ఇంటర్‌నెట్ అండ్ జెరాక్స్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీశిద్దివినాయక మండపం ఏర్పాటు చేసారు. బుదవారం వినాయకులు నిమజ్జం సందర్బంగా ఆటోస్టాండ్ అధ్యక్షుడు శనపతి కృష్ణ,ఆద్వర్యంలో భారీ అన్నధాన కార్యక్రమం ఏర్పాటుచే 12గంటలనుండి 3 గంటలవరకు 3వేలమందికి అన్నదానం నిర్వాహన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వాహించారు. ఈకార్యక్రమంలో గురుమూర్తి, బొద్దాన అప్పారావు, చిప్పాడ పైడిరాజు కొంద్రవీడి ఆచారి ఆదినారాయణ ,తాతబాబు, రవి ,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికార బిల్లును పార్లమెంటు ప్రవేశ పెట్టడం హర్షం :బీజేపి

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

అనాధికాలంగా అమలుకు నోచుకోని ప్రతిష్టాత్మక మహిళ సాధికార బిల్లును నిన్నటి రోజున భారత ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టడాన్ని భారతీయ జనతాపార్టీ విజయనగరం శాఖ హర్షం వ్యక్తం చేస్తోందని జిల్లా మహిళామోర్చ అధ్యక్షురాలు గండికోట శాంతి అన్నారు. బుధవారం స్థానిక కోట వద్ద విజయనగరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ బొబ్బిలి శ్రీను, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గండికోట శాంతి ఆధ్వర్యంలో స్థానిక కోట వద్ద విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మోడీ ఫొటోకు పాలాబిశేకం చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చ నాయకురాలు నీలాపు దేవి, నాగమల్లిక, పద్మ, సరస్వతి, శ్రీదేవి, సాయిశ్రీ, కన్నాంబ, కృష్ణవేణి, శివప్రసాద్‌రెడ్డి, నార్త్‌జోన్ అధ్యక్షులు ఇమంది సుదీర్, గిరి, అల్లూరి రామకృష్ణరాజు, దుర్గాప్రసాద్, మజ్జి రమేష్, సోంమహేష్, అప్పలచారి, రెక్కపైడిరాజు, జమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ కుట్రలు చెల్లవు

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమకేసులు బనాయించిన సిఎం జగన్మోహనరెడ్డి కుట్రలు చెల్లవని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా గత ఎనిమిది రోజులుగా నెల్లిమర్లలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం బుధవారం కూడా కొనసాగింది. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరాన్ని ఉద్దేశించి కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ కుటిల రాజకీయాలు చేస్తున్న జగన్ పాలనా తీరును, అమలుచేస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పుకు జగన్మోహనరెడ్డి ఖంగు తినక తప్పదని అన్నారు. బాబు త్వరలోనే బయటకు వస్తారని అన్నారారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ , మండల కమిటి అధ్యక్షుడు కగడల ఆనంద్‌కుమార్‌లతో పాటు జిల్లా మాజీ అద్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు. జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండల కమిటిల అధ్యక్షులు మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ, పల్లె భాస్కరరావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర ఎంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, పాణిరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, రెడ్డి వేణు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ నాయకులు పసుపులేటి గోపి, టిడిపి పద్మశాలి సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్, జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, గురాన అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు గిరిజన గురుకుల విద్యార్థులు

### అభినందించిన హెచ్ఎం కర్రి సూర్యనారాయణ



నెల్లిమర్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త

జిల్లా స్థాయి అండర్-14, అండర్ -17 వాలీబాల్ పోటీలకు నెల్లిమర్లలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు కె.జ్ఞానప్రకాష్, సిహెచ్.వాసు, సిహెచ్.వర్మ, కె.వినోద్ ఎంపికయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ వెల్లడించారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. భోగాపురంలో జరిగిన నియోజక వర్గ స్థాయి వాలీబాల్‌పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి త్వరలో సీతానగరంలో జరుగునున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఆ విద్యార్థులను అభినందించారు.

21-9Pg 9cheli :Layout 1 1/1/02 6:38 AM Page 1





# బొట్టుపెట్టుకునే చోట దురద !

బొట్టుబిళ్ల పెట్టుకునే ప్రదేశంలో కొన్నిసార్లు దురద, దద్దుర్లు, వాపు, మచ్చలు ఏర్పడుతుంటాయి. బొట్టుపెట్టుకునే ప్రదేశంలో చర్మం పొడిబారడం వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించేందుకు ఇలా చేయండి చాలు..

**మాయిశ్చరైజర్ :** బొట్టుబిళ్ల తీయకుండా అదేపనిగా ఉంచడం వల్ల చర్మం పొడిబారి దురద వస్తుంటుంది. ఇలాంటప్పుడు రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసి మాయిశ్చరూజర్‌రాసి మర్దన చేయాలి. ఇది పొడిబారిన చర్మానికి తేమనందించి దురదను తగ్గిస్తుంది.

**నూనె :** రోజూ రెండు నిమిషాల పాటు కొబ్బరి లేదా నువ్వుల నూనె రాసి మర్దన చేయాలి. దీనివల్ల చర్మానికి తేమ అంది మచ్చపడకుండా ఉంటుంది.

**జెల్:** అలోవెరా జెల్‌ను రాసి మర్దన చేయడం వల్ల అక్కడ ఏర్పడే దద్దుర్లు, మొటిమలు పోతాయి. అలోవెరా జెల్‌లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు చర్మాన్ని దురద, దద్దుర్ల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**గ్లూ తక్కువగా :** బొట్టు బిళ్లలను ఎంపిక చేసేటప్పుడు గ్లూ, గమ్ తక్కువగా ఉండే వాటినే ఎంచుకోవాలి. రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసేసి మాయిశ్చర్ రాసుకుని పడుకోవాలి. ఉదయం బొట్టు బిళ్ల పెట్టుకుంటే ఏ సమస్యా ఉండదు. ❑

# రవ్వ పూర్ణాలు



**కావలసిన పదార్థాలు :**
బొంబాయి రవ్వ-2 కప్పులు,
ఏలకులపొడి-1 టీస్పూన్,
కార్న్‌ఫ్లోర్-1/4 కప్పు,
పంచదార-రెండున్నర కప్పులు,
నెయ్యి-1/2 కప్పు,
మైదాపిండి-ఒకటిన్నర కప్పు,
బియ్యప్పిండి-1/4 కప్పు.

**తయారు చేసే విధానం :**
బొంబాయి రవ్వ నేతిలో వేయించి మరుగుతున్న నీటిలో వేసి ఉడికించాలి 3 వంతులు ఉడికిన తరువాత పంచదార ఏలకులపొడి కలిపి సన్నని సెగపై మగ్గనివ్వాలి. మైదా, కార్న్‌ఫ్లోర్, బియ్యప్పిండి కొద్దిగా నీరుపోసి చిక్కగా కలుపుకొని చల్లారిన రవ్వ మిశ్రమాన్ని చిన్నలడ్డూలుగా చేసి పిండిలో ముంచి దోరగా నూనెలో వేయించుకోవాలి. ❑

# మహిళా బిల్లుకు మూడు దశాబ్దాలు..

ఇంటికి దీపం ఇల్లాలు అంటుంటారు. అలాంటి మహిళలకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించి, చట్టసభల్లో కాస్త చోటిస్తే.. దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించగలదు. ఆ చోటు కోసం రూపొందించిందే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. ఎన్నో రద్దులు, మరెన్నో వాయిదాల అనంతరం.. ఎట్టకేలకు ఈ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు మూడు దశాబ్దాల నుంచి ఊరిస్తూ వస్తోన్న ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ బిల్లు పూర్వాపరాలేంటి? దీనివల్ల మహిళలకు ఒనగూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ శక్తియుక్తులతో, తెలివితేటలతో అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు. పురుషులకు దీటుగా తమకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. అయితే మిగతా రంగాల పరిస్థితి ఎలా ఉన్నా.. దేశ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువే అని చెప్పాలి. ఈ అసమానతల్ని దూరం చేయడానికి రూపొందించినదే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'.

**27 ఏళ్లుగా ఊరిస్తూ...** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్యోద్దేశం. అయితే ప్రస్తుతం చట్టసభల్లో మహిళల శాతం చాలా తక్కువగా ఉందని చెప్పచ్చు. ఇందులో భాగంగా లోక్‌సభలో 542 సీట్లకుగాను 78 మంది మమిళా ఎంపిలుంటే. అదే రాజ్యసభలో 224 సీట్లలో మహిళలకు కల్పించినవి 24 సీట్లే. ఇలా ఉభయసభల్లో కలుపుకొని 102 మంది మహిళా ఎంపిలున్నారన్నమాట! ఈ లెక్కన పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలన్న ముఖ్యోద్ధేశంతోనే ఈ రిజర్వేషన్ బిల్లును రూపొందించారు. నిజానికి ఈ ఆలోచన ఈనాటిది కాదు. దాదాపు 27 ఏళ్ల క్రితమే దీనికి అంకుర్పాణ జరిగింది. 1996లో హెచ్‌డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్‌ఫ్రండ్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది. ఇక తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది. అయితే ఈసారి కేబినెట్ ఆమోదం తెలపడంతో తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఉభయసభల ఆమోదం పొందాక. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. ఈ బిల్లును 'నారీ శక్తి వందన చట్టం'గా పేర్కొన్న ప్రధాని మోదీ 2027లో జనగణన పూర్తయ్యాకే ఇది చట్టరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు.



**చిన్నదేశాలే ఆదర్శం ....**
ప్రపంచవ్యాప్తంగా చట్టసభల్లో మహిళల శాతం క్రమంగా పెరుగుతండడం మనం చూస్తున్నాం. ఆయా దేశాల్లో ప్రధానులుగా, అధ్యక్షులుగా మహిళలు పగ్గాలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రపంచ రాజకీయ వేదికపై మహిళల శాతం 24.3గా ఉంది. ఇందులోనూ ఒక దేశంలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటే.. మరో దేశంలో మరీ తక్కువగా ఉంది. ఈ క్రమంలో రువాండా వంటి చిన్న దేశాలే పెద్ద దేశాకలు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పచ్చు. అక్కడి చట్టసభల్లో మహిళల శాతం 61.25గా ఉండడం విశేషం. ఇక క్యూబా, బొలీవియా.. లాంటి దేశాల్లోనూ 53 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఆయా దేశ రాజకీయాల్లో కీలక పదవులు నిర్వహిస్తున్నారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఇలాంటి హెచ్చుతగ్గులే కనిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ శాసన సభలో అత్యధికంగా 14.44 శాతం మంది మహిళలూన్నారు. పశ్చిమబంగ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్,జార్ఖండ్. వంట రాష్ట్రాల శాసన సభల్లోనూ మహిళల శాతం ఎక్కువగానే ఉంది. అయితే మిజోరం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో అయితే ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. అయితే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుతో అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సమీకరణాలు మారనున్నాయిన రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




**ప్రాతినిధ్యం పెరిగితే... ?** అయితే మన దేశంలో మహిళలు రాజకీయాల్లోకి రాకపోవడానికి అసమానతలు, సరైన అవకాశాలు దక్కకపోవడమే కాదు.. పలు వ్యక్తిగత కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇంటి బాధ్యతలతోనే అలసిపోవడం, నాయకత్వ లక్షణాలు లేకపోవడం, పురుషాధిపత్యం. వంటి పలు అంశాలు వారిని వెనక్కి నెట్టేస్తున్నాయంటున్నారు. వీటన్నింటికీ ఈ బిల్లు పరిష్కార మార్గం చూపుతుందని చెబుతున్నారు. ఇలా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు దక్కితే.. ప్రస్తుతం ఉన్న మహిళా ఎంపిల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుంది. ఇలా ఎక్కువమంది మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడతాయిన నిపుణులు చెబుతున్నారు. అలాగే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు స్వతహాగానే ఎక్కువ. దీనివల్ల ఆయా సమస్యలు పరిష్కారమవడంతో పాటు అవినీతిని అంతమొందించడం, సామాజికంగా మహిళలు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం.. వంటివన్నీ మహిళల సారథ్యంలో మరింత ప్రభావవంతంగా పూర్తవుతాయనడంలో సందేహం లేదు. ఇలా ఎలా చూసినా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం వల్ల అన్ని రకాలుగా ప్రయోజనాలు చేకూరే అవకాశాలే ఎక్కువన్నది స్పష్టమవుతోంది. ❑

# వ్యథ

# వాస్తవిక దృక్పథం అలవర్చుకోండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** నా మనసు నా మాట వినడం లేదు. కుక్క తోక ఒంకరపోదు అన్నట్టు ఎంత ప్రయత్నించినా ఆలోచనలను నియంత్రించ లేకపోతున్నాను. స్నేహితుడి నిర్లక్ష్యాన్ని, స్నేహితురాళ్ళ విమర్శలను తట్టుకోలేక పోతున్నాను. ఇతరుల మీద ఆధారపడ కూడదు, పట్టించుకోకూడదు అనుకున్నా వీలుకావడం లేదు. పదే పదే వద్దనుకున్న ఆలోచనలు వస్తున్నాయి. నిలకడ కుదరక, నిద్రపట్టక బాధపడుతున్నాను. నా వయస్సు 21 సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నాను. మంచి కాలేజీలో చదవాలనుకుని పొరుగు రాష్ట్రంలోని పేరున్న కళాశాలలో చేరాను. హాస్టల్లో ఉంటున్నాను. నేను కొంత నెమ్మదస్తురాలిని. స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ప్రవర్తి స్తుంటాను. అంటే నా పని నేను చేసుకుంటుంటాను. ఎవరితోను ఎక్కువగా రాసుకుని పూసుకుని తిరగను. కాలేజీలో చేరిన కొత్తలో ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. ఎక్కువగా అతనితోనే మాట్లాడుతుంటాను. చదువుపరంగా వచ్చే అనుమానాలు, ఇతర విషయాలు మాట్లాడుతుంటాను. అతన్ని మంచి స్నేహితునిగా చూస్తున్నాను తప్ప ప్రేమ, దోమ అంటూ ఏదీలేదు. అయితే నా స్నేహితురాళ్లు నా వ్యక్తిత్వాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నాకు స్వార్థం, అహంకారం ఎక్కువ అని విమర్శిస్తున్నారు. అబ్బాయి ప్రేమలో పడి తమను పట్టించు కోవడం లేదని సూటి పోటి మాటలు అంటున్నారు. దీనితో నాలో కొంత అసహనం, బాధ తలెత్తింది. ఆ విషయం అబ్బాయికి చెప్పాను. అతను మా స్నేహితురాళ్ల మాటలు పట్టించుకున్నాడు. అనవసర విమర్శలకు దూరంగా ఉండటం మంచిదని భావించాడు. దీనితో నాతో కలిసి మాట్లాడటం తగ్గించాడు. దీనితో నాలో యేదో తెలియని దిగులు, బాధ కలిగింది. రోజు తలనొప్పి వస్తోంది. రాత్రుల్లో సరిగా నిద్రపట్ట డంలేదు. ఆకలి కూడ మందగించింది. ఒక్కోసారి విపరీతమైన తలనొప్పితో పాటు, తల తిరుగుతున్నది. దీనితోపాటు వాంతి వచ్చేలా ఉంటుంది. దీనివల్ల సరిగా చదవలేకపోతున్నాను. గత మూడు నెలల్లో రెండుకిలోల బరువు తగ్గాను. నా పరిస్థితి చూసి ఆ అబ్బాయి మరింత దూరం కావడానికి ప్రయత్నిస్తున్నాడు. కనీసం ఓదార్చడానికి కూడా ప్రయత్నించడంలేదు. హాస్టల్లో నాతోకలసి ఉన్న అమ్మాయిలు నన్ను ఆదరించడం మాని హేళన చేస్తున్నారు. ఈ పరిస్థితులకు తట్టుకోలేక పోతున్నాను. అన్ని మరచి పోయి నా పనినేను చేసుకుందామంటే కుదరడం లేదు. బాధ, దిగులు, నిరాశ వెంటాడుతున్నాయి. ఇటీవల డాక్టరు వద్దకు వెళితే పరీక్షలు చేసి ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. తలనొప్పి వచ్చినపుడు వాడమని మాత్రలు ఇచ్చారు. అలాగే రోజు మల్టీవిటమిన్‌లు కొన్నాళ్ళు వాడమన్నారు. సమతుల ఆహారం తీసుకోమని మనసును నియంత్రించుకోమని సలహాఇచ్చారు. అయినా డాక్టరు చెప్పినట్టు ఒత్తిడిని తగ్గించుకోలేక పోతున్నాను. కడుపు నిండా తినలేకపోతున్నాను. ఈ నేపథ్యంలో నామనసును నియంత్రించుకుని చదువుమీద దృష్టి నిలిచే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, చెన్నై**



**జవాబు :** అమ్మా మీరు, మీకు తెలియకనే ప్రేమలో పడ్డారు అనిపిస్తోంది. స్నేహితుడు అనుకుంటున్న అబ్బాయిపై అంతర్లీనంగా ప్రేమ ఉన్నట్టు భావించకతప్పదు. అయితే అతను మాత్రం మీపై ప్రేమ చూపడం లేదని నా భావన. మీరు స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ఉన్నానని గుర్తించారు. అయితే మీలోని అంతర్లీనమైన ప్రేమను గుర్తించలేకపోతున్నారు. మీలో కలుపుగోలు తనం కూడ తక్కువ ఉండటం వల్ల స్నేహితురాళ్లతో సరదాగా గడపలేక పోతున్నారు. అందరు మిమ్మల్ని అర్థం చేసుకోవాలని, గుర్తించాలని కోరుకుంటున్నారు. అంతే తప్ప మీరు మీ స్నేహితుడు, స్నేహితురాళ్ళను అర్థం చేసుకోవడం లేదు. అలాగే వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. దీనివల్ల మీ స్నేహితురాళ్ళు మీకు అహంకారం అన్న భావం పెంచుకున్నారు. మీ సమస్యను తెలుసుకుని, అర్థం చేసుకుని, ఆవగించడానికి ప్రయత్నించ డంలేదు. అలాగే ఆ అబ్బాయి మీపట్ల పూర్తి స్థాయి విశ్వాసాన్ని పెంచుకోలేకపోతున్నాడు. దీనితో అందరూ మీకు మానసికంగా దూరమవుతున్నారు. మనసును నియంత్రించుకోవడం ఒత్తిడిని తగ్గించుకోవడం అంత సులభంకాదు. దృక్పథం మారకుండా ఆలోచనలు మారవు. ప్రతికూల ఆలోచనలు తగ్గకుండా ఒత్తిడిని నియంత్రించడం అంతసులభం కాదు. సహజంగా దృక్పథం లేదా వైఖరిని బట్టి ఆలోచనలు వస్తుంటాయి. ఆలోచనలను బట్టి శరీరంలో రసాయనాలు ఉత్పత్తి అవుతుంటాయి. ప్రతి విషయాన్ని ప్రతి కూలంగా ఆలోచించే వారిలో ఒత్తిడిని కలిగించే రసాయనాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంటాయి. దీనివల్ల నిరాస, నిస్పృహ, బాధకలుగుతుంది. నిద్రపట్టదు, ఆకలి వేయదు, తలనొప్పి ఇతర నొప్పులు వస్తుంటాయి. అయితే మందులు వాడితే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది. అంటే పొంగుతున్న పాలపై కొద్ది నీళ్ళు చల్లితే పొంగుతగ్గినట్టు బాధలు ఉపశమిస్తాయి. తిరిగి మళ్ళీ ఉద్రేకిస్తాయి. పాల పాత్ర క్రింద మంట తగ్గించినా, పూర్తిగా ఆపేసినా పొంగు తగ్గిపోతుంది. అలాగే దృక్పథం మార్చుకుంటే ఆలోచనలు మారిపోతాయి. కాబట్టి మీరు వాస్తవిక ఆలోచనలు అలవర్చు కునే ప్రయత్నం చేయండి. ఎవరి వ్యక్తిత్వం వారిది, ఎవరి అవసరాలు వారివి, ఎవరి ఉద్దేశ్యాలు వారివి అన్నది గుర్తించడండి. మీకోసం ఎవరో ఏదో చేయాలన్న భావన విస్మరించండి. మీ లక్ష్యంపై దృష్టి పెట్టండి. అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోండి. ❑

## చెలి చిట్కా




మందార పూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది. ❑

# అరచేతిలో వినాయకుడు



అరచేత గోరింటాకు పండకపోతే పడతులకు పండగ రానట్లే. అందుకే.. వినాయక నవరాత్రుల సందర్భంగా గోరింటాకుతో అరచేత ఏకదంతుడిని దిద్దుకొని, ఆయనమీద తమకున్న భక్తి.. ప్రేమలను చాటుకుంటున్నారు. ఆ స్వామి దీవెనలను అదుకుంటున్నారు.

















## ఆధ్యాత్మికం

# కళ్యాణస్థలి

సాయిబాబా షిరిడీకి రావటమే కళ్యాణంలో తాను పాల్గొనటానికి. లోక కళ్యాణం కోసం ఆయన షిరిడీని కళ్యాస్థలి చేశాడు. షిరిడీలో సాయి భక్తుల వివాహాలెన్నో జరిగాయి. కోటీశ్వరుడు బుట్టి వివాహం ఇక్కడే జరిగింది. భక్తుల ఇండ్లలో కళ్యాణాలు జరుగుతున్నప్పుడు, సాయిని ఆహ్వానించటం, బాబా తాను వెళ్లకపోయినాగాని చివరకు ఊదినైన ప్రసాదంగా పంపటం చేసేవారు. ఇక సాయి మహాసమాధి తర్వాత పరిస్థితి ఏమీ మారలేదు. అది నేటికి కళ్యాణస్థలియే. అదీ గాక అన్నవరము, తిరుపతి, సింహాచలము మొదలగు క్షేత్రముల వలె నిచ్చట గూడ కళ్యాణములు భక్తులు జరుపుటకు వసతులున్నవి. సిక్కిం రాష్ట్రానికి చెందిన భాయ్ రత్నాభాయ్ కాంట్రక్టరు కుమారుడు జంషెడ్జీ కూడా కాంట్రాక్టరే. మీరు పార్శీ మతమునకు చెందినవారు. జంషడ్జీకి వచ్చిన ఆలోచన ప్రకారం కళ్యాణప్రద కార్యములకు అన్ని వసతులతో ఒక పెద్ద భవంతిని ఆయన నిర్మింపచేసినాడు షిరిడీలో. అది తన మాతృదేవి జ్ఞాపకార్ధమే నిర్మాణము చేసిన ఉత్తముడు. దాని పేరే 'శ్రీ సాయి మంగళ కార్యాలయము'. ఈ సాయి మంగళ కార్యాలయమునకు 21 మార్చి 1971న ప్రారంభోత్సవము జరిపారు. అప్పుడే అది రెండు లక్షల రూపాయల వ్యవయముతో నిర్మితమైన కట్టడము. ఈ భవనమును కొంతకాలము ఎక్కువ సంఖ్యలో వచ్చు భక్త బృందములకు కేటాయించుట జరిగినది. ఇచ్చట వసతి తీసుకున్న భక్తులు, వంటలు చేసుకొనుటకు అన్ని వసతులు కల్పించెడివారు సాయి సంస్థానమువారు. ప్రస్తుతము ఇందులో పోస్టు ఆఫీసును ఏర్పాటు చేసినారు. ఇంతకు జంషెడ్జీ అవివాహితుడిగా ఉన్నప్పుడే అందరికి ఉపయోగపడే ఈ కళ్యాణప్రద కార్యాన్ని చేపట్టినాడు. సాయి ఎవ్వరితో ఏ పని చేయించదలచున్నారో, సాయికి మాత్రమే తెలియును. మనము అందరము భక్తుల కళ్యాణప్రద కార్యక్రమములకు సహకరించుచూ కాలము గడిపెదము గాక.



- యం.పి.సాయినాథ్

## మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నారీ శక్తి వందన్ బిల్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి అన్నారు. ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ మహిళా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా మోర్చ అధ్యక్షురాలు కృష్ణవేణి, నీలవేణి, హేమ, శశి, మండల అధ్యక్షులు రామ్మూర్తి, ఆశి సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ అందించాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సంపూర్ణ పోషణ అందించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగరాణి అన్నారు. లొద్దపుట్టి సెక్టార్ ధర్మపురంలో పోషణ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, నీలవేణి, సర్పంచ్ పిట్ట రుక్మిణి, పిట్ట విశ్వనాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.

## చంద్రబాబుకుమద్దతుగా దీక్షలో పాల్గొన్న మహిళలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా 8వ రోజు రిలే నిరాహార దీక్షలో మహిళలు పాల్గొన్నారు. నియోజకవర్గ శిష్టకరణ సంఘం నాయకురాలు మాధవి త్యాడి,రెయ్యి సత్యవతి, కూన అన్నపూర్ణ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మి, శ్యామల, శిలపాన దేవి, శిలపాన రాణి, కొచ్చెర్ల దాలమ్మ, మంచాల రోహిణి, తదితరులు పాల్గొన్నారు. వీరికి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆశి లీలారాణి కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో సీపాన వెంకటరమణ, కొండ శంకర్‌రెడ్డి, కాళ్ల జయదేవ్‌యాదవ్, పుల్లట రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు

ఆముదాలవలస, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో, పట్టణంలో మూడవ రోజు రెట్టించిన ఉత్సాహంతో పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలో పలు వీధుల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి మండపాల్లో పెద్దలు, పిల్లలు వేరు వేరుగా విగ్రహాలను నిలిపి భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు నిర్వహించి కానుకలు సమర్పించారు. మూడు రోజులు ఉత్సవాలు జరిపి భారీ అన్నసంతర్పణలు ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. వినాయక మండపాలు చుట్టూ ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు యువత ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. పట్టణలో పోలీస్ స్టేషన్ ఎదురుగా వినాయకుడు, మెట్టక్కివలస, పూజారిపేట, కోటి సెంటర్, కృష్ణాపురం, శ్రీహరిపురం, గోవిందపురం, గేటు, ఉసవానిపేట, గేదెలవానిపేట, దూసి, వంజంగి, కనుసులవలస, కొర్లకోట, చీమలవలస, కొత్తవలస, తొగరాం, కలివరం తదితర గ్రామాల్లో వినాయక ఉత్సవాలు ఆయా కమిటీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## సబ్‌కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ



టెక్కలి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఇటీవల టెక్కల రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ నూరేల్‌కుమార్‌ను స్థానిక డిఎస్పీ బాలచంద్రారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూలపేట పోర్టు నిర్మాణం తదితర అంశాలపై వారు చర్చించారు.

## వెనుకబడ్డ పాతపట్నంను అభివృద్ధిలో అగ్రపధాన నిలపాలన్నదే నా తపన

పాతపట్నం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



అన్ని రంగాల్లోనూ వెనుకబడ్డ పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపాలన్నదే తన తపన అని నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. పదవులు, హోదా కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తాను పుట్టిన ఈ ప్రాంతానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న లక్ష్యంతోనే ఈ మార్గాన్ని ఎంచుకున్నానని వివరించారు. మెళియాపుట్టి మండలంలోని గొద్ద, పద్ద, దబారు, పెద్దమడ్డపురం, పాతపట్నం మండలంలోని సూర్యనారాయణపురం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వలస, వారసత్వ పాలన విముక్తి, పాతపట్నం సమగ్రాభివృద్ధే ప్రధాన అజెండాగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రాంతంలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సృష్టి, వైద్యసదుపాయాలు పెంపు, మౌళిక వసతుల కల్పన, సాగు, తాగునీటి సమస్యల పరిష్కారం, రైతులు,చేనేతలకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు, గిరిజనుల జీవన స్థితిగతుల్లో మార్పులు తెచ్చే కార్యక్రమాలు అమలు తన ప్రధాన లక్ష్యాలని వివరించారు. వాటి మేళవింపుతోనే తన సొంత మేనిఫెస్టో సిద్ధం చేశానని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కడికక్కడ ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి విజయ తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని వినాయక విగ్రహాలను సిరిపురం తేజేశ్వరరావు దర్శించుకున్నారు. ఈయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, నాగలపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

## నిరాహారదీక్షలో పాల్గొన్న కలమట సాగర్

పాతపట్నం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 8వ రోజు పాతపట్నం నియోజక వర్గ కేంద్రంలో బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో పాతపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ కలిసి పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

పాతపట్నం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పాతపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించిన జుత్తు తాతారావు

మందస, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, విభజన అనంతరం తొలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముందుచూపు ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసిన ప్రముఖ సామాజిక విద్యావేత్త, మత్స్యకార నాయకులు విశ్రాంతి గ్రూప్ 1 అధికారి జుత్తు తాతారావు, ముందస్తు నోటీసులు లేకుండా కేవలం రాజకీయ కక్షతో దిగజారిన చర్యలను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని, ప్రజలు దీనిని హర్షించరని, ఈ రోజు హైదరాబాద్ మహానగరంగా వెలుగొందుతోంది అంటే దానికి కారణం నారా చంద్రబాబునాయుడు కాదా అని ప్రశ్నించారు. అటువంటి విజనరీ ఉన్న నాయకుడిని కక్షపూరితంగా ముందస్తు నోటీసులు లేకుండా అరెస్ట్ చేయడం దారుణమని, వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో పనికి రాని, విధానపరమైన సిద్ధాంతంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తాతారావు పలాస నియోజకవర్గంలో పలు సమస్యలపై పోరాడుతున్నారు.

## అంగరంగ వైభవంగా గణేష్ పూజలు

కంచిలి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కంచిలిలో గణేష్‌పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండలంలో ప్రతి చోట చిన్నా పెద్ద తేడా లేకుండా వినాయక పూజలను జరుపుకుంటున్నారు. ఒకరికి మించి మరొకరు పూజలను చేస్తూ అలంకరణ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఒక్కో చోట ఒక్కో విధంగా భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. కంచిలిలో స్టేట్‌బ్యాంక్ వద్ద, బల్యాపుట్టుగ కాలనీలో, చేపల మార్కెట్‌వద్ద, ఈశ్వరుడి గుడి పక్కన భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈవిగ్రహాలను చూడడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో తరలి వస్తున్నారు.

## సొంత నిధులను పూర్తిగా వినియోగించుకుంటామని ప్రమాణం



ఆముదాలవలస, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలో గల 1176 స్వయంశక్తి సంఘాలలో కూడా సేవింగ్ ఖాతాల్లో పొదుపు చేసుకున్న సొంత నిధులను పూర్తిగా వినియోగించుకుంటామని మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు ప్రమాణం చేశారు. బుధవారం ఎపిఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య మహాజనసభ సమావేశంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్య నిర్వాహక సభ్యులు బ్యాంకు ఖాతాలలో ఉన్న పొదుపు మొత్తాలను 30 గ్రామ సంఘాల పరిధిలో గల 1176 స్వయంశక్తి సంఘాలలో నిల్వ ఉన్న సభ్యుల పొదుపు 13.17 కోట్ల రూపాయలను సంఘ సభ్యుల అవసరం మేరకు ఇప్పటి వరకు కేవలం 3.44 కోట్లు మాత్రమే అంతర్గత అప్పులుగా వినియోగించుకున్నామని, ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి 10 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తామని కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, కార్యనిర్వాహక సభ్యులు తమ్మినేని ధనలక్ష్మి, బొడ్డేపల్లి వేణమ్మ, రేణుకా మొహరన్, బి.రోజా, కళావతితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ 39వ వార్షికోత్సవం

ఆమదాలవలస, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



ఆమదాలవలస రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ 39వ వార్షికోత్సవం సందర్భంగా విశ్వకర్మ దేవుడుని దర్శించిన రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి, ఆమదాలవలస నియోజకవర్గ సీనియర్ నాయకులు సువ్వారి గాంధీ. ఈ కార్యక్రమంకు విచ్చేసిన సువ్వారి గాంధీని విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈయనతో పాటు పేడాడ వైకుంఠరావు, మాజీ ఎంపీటీసీ సూర్యారావు, విజయరమణ, ధర్మ, గురుగుబెల్లి రాజశేఖర్, అన్నెపు సంజయ్, వాసు, లోకేష్, విశ్వబ్రాహ్మన సంఘం సభ్యులు ఎం.ఈశ్వరరావు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

### కానరాని మండలస్థాయి అధికారులు -సభ్యులు కాని వారిదే హవా -తీరు మారని మండల సమావేశం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని జగనన్న ఇళ్ల నిర్మాణంలో బిల్లులు చెల్లించకుండా హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బుధవారం జరిగిన సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన ఎంపీడీఓ ప్రేమలీల ఆధ్వర్యంలో బుధవారం మండల సమావేశం జరిగింది. ఈ మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా టెక్కలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దువ్వాడ వాణి హాజరై పలు సమస్యలపై సమీక్షించారు. జగనన్న ఇళ్ల బిల్లుల చెల్లింపులు హౌసింగ్ శాఖ అధికారులు నిబంధనలు అంటూ కొర్రీలు వేయకుండా బిల్లులు చెల్లించాలని సమస్యలు ఎదురైతే తాను బాధ్యత వహిస్తానని దువ్వాడ వాణి ఆ శాఖ అధికారులకు స్పష్టత ఇచ్చారు.అలాగే రెవెన్యూ శాఖ అధికారులు కూడా జగనన్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బాధ్యతగా పని చేయాలని సూచించారు. గత సమావేశాలు మాదిరిగానే ఈ సమావేశం కోరం సభ్యులు హాజరు లేక ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమావేశంలో కూడా ముఖ్య శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజరయ్యారు. సభ్యులు కానివారు సమావేశానికి రావద్దని ఎంపీడీఓ ప్రేమలీల కోరినప్పటికి సభ్యులు కాని వారే హాజరయ్యారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీలు నక్క చింతామణి, పొందల తులసమ్మ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## భావనపాడులో నూతన పింఛన్లు పంపిణీ

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా బుధవారం సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి 19 కొత్త పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామం ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలంటే 2024 ఎన్నికల్లో మళ్లీ జగనన్నకే ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామపెద్దలు వంక కొరలయ్య, అడ్డల దానేషు, గొరకల దుర్గారావు, రామారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు ఢిల్లీలో సంఘీభావం తెలిపిన 'కలమట'



కొత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా కక్ష పూరితంగా అరెస్ట్ చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి ఢిలీల్లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌ని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి సంఘీభావం తెలియజేసినట్లు కొత్తూరు మండలం మాతల పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి పార్టీ వర్గాలు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన వారిలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తిలు ఉన్నారు.

## ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాలి

మెళియాపుట్టి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మెళియాపుట్టి-పాతపట్నం ఆల్ ఆంధ్ర రోడ్‌లో వాహనదారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని భయానక పరిస్థితుల్లో ప్రయాణం సాగిస్తూ నరకయాతనగా ఉంది. దీనిపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులకు, ప్రభుత్వంకు తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.


## గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్‌ఆర్ట్ కాంటెస్ట్ విజేత శృతి మనోజు

సరుబుజ్జిలి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) ప్రతిష్టాత్మకమైన 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతలలో ఒకరిగా విశాఖపట్నంకు చెందిన యువ కళాకారిణి కుమారి శృతి మనోజు వేమూరిని సత్కరించింది. 90 దేశాలు, ప్రాంతాల నుంచి 780000 మంది పాల్గొన్న ఈ పోటీలో టయోటా టైమ్ ట్రాన్సిటర్ పేరుతో శృతి గీచిన చిత్రం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె సాధించిన అసాధారణ విజయానికి గుర్తింపుగా 12-15 సంవత్సరాల వయస్సు విభాగంలో 3000యుఎస్‌డి ప్రైజ్ మనీని గెలుచుకుంది. ఆమె విశాఖపట్నంలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థిని. ఇది 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలను వారి డ్రీమ్ కార్లను గీయడం ద్వారా వారి ఊహ మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి ప్రోత్సహించే అంతర్జాతీయ కార్యక్రమం అని టయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మెట్టూరు బిట్ 3లో గడపగడపకు

కొత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలానికి చెందిన మెట్టూరు బిట్ 3 గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం జరిగింది. ఈ మేరకు ఆమె జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గ్రామ వలంటీర్లతో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పథకాల పట్ల, ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని సమస్యలు గురించి ఆరా తీశారు. జగనన్న ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మండలంలోని పారాపురం గ్రామం వద్ద ఉన్న 58 గ్రామాలకు చెందిన జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కొళాయిల పథకం పనులకు సంబంధించి మెటీరియల్‌ను స్థానిక వైకాపా నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి ఎన్నికలకు ముందే పనులు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలకు ప్రధానంగా నీటి కష్టాలు లేకుండా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ముఖ్య లక్ష్యమన్నారు. నీటి కష్టాలు తీర్చే క్రమంలో జగనన్న నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట వైకాపా మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు,గండివలస ఆనందరావు, కొత్తూరు సహకార సంఘం అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు,పెదకోట సాధుబాబు, ఎన్.వైకుంఠరావు, కుంచాల రత్నం, వైకాపా నేతలు పంకజ్‌దాస్, వై.హరిదాసు, నివగాం మాజీ ఎంపీటీసీ ప్రముఖ న్యాయవాది రాడ రాజు, వైకాపా కార్యకర్తలు, మహిళలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

## కక్ష సాధింపే లక్ష్యం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశంపార్టీ పైన కక్ష సాధింపే లక్ష్యంగా చేసుకుందని సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు, చాపర గణపతిరావులు అన్నారు. దాంట్లో భాగంగానే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని వారిరువురు దుయ్యబట్టారు. టీడీపీ నాయకులకు గృహనిర్భంధాలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. గత కొన్ని రోజులుగా ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ సామూహిక నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చినంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు. ప్రజల్లో ఇంకా చైతన్యంరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే స్వచ్ఛందంగా అన్ని వర్గాల ప్రజలు దీక్షల్లో పాల్గొంటున్నారని అన్నారు. పలువురు కార్యకర్తలు మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న ప్రదర్శన చేసి పలు నినాదాలు చేశారు. స్థానిక మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, కర్రి అప్పారావు, వెలమల విజయలక్ష్మి, దేవాది సింహాద్రి, బెండి అన్నపూర్ణ, నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, హనుమంతు అప్పలరాజు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, డి.సింహాచలం, తంగుడు సునీల్, తదితరులు ఉన్నారు.

## పాత పింఛను విధానమే అమలు చేయాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పాత పింఛను విధానం అమలు చేస్తే ఉద్యోగులకు ఆర్థిక భద్రత ఉంటుందని యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ గొండు నారాయణరావు అన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేస్తే ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఉద్యోగులకు ఆర్థికభద్రత లభిస్తుందని ఆయన అన్నారు. బుధవారం సాయంకాలం కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయకుండా దాని స్థానంలో బలవంతంగా జిపిఎస్ తేవడం దురదృష్టకరమన్నారు. ఓపిఎస్ కంటే జిపిఎస్ ఏ విధంగా మేలైనదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మెమో నెంబరు 57ను అనుసరించి 2004కుముందు నియామక ప్రక్రియ పూర్తయిన 11వేల మందిని పాత పింఛను అమలు చేయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలోని 3 లక్షల మంది ఉద్యోగుల ఆకాంక్షలు దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన మాటకు కట్టుబడి పాత పింఛను విధానం అమలు చేసి ముఖ్యమంత్రి తన విశ్వసనీయత నిరూపించుకోవాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో సిక్కిం లాంటి బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా సిపిఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయడానికి చర్యలు చేపడుతుందని అదే బాటలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపిఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్‌టిఆర్ భవన్ వద్ద రిలే నిరాహారదీక్షలు

టెక్కలి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

టీడీపీ జాతీపార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళిలోని ఎన్‌టిఆర్ భవన్ వద్ద బుధవారం శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ మాజీ పిసీసీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి నియోజకవర్గ రైతు కమిటీ అధ్యక్షులు అట్టాడ రవిప్రసాద్, బోయిన రమేష్, బగాది శేషగిరిరావు, వెలమల కామేశ్వరరావు విజయలక్ష్మి, రెడ్డి అప్పన్న, మల్ల బాలకృష్ణ, చాపర గణపతిరావు, మట్ట పురుషోత్తం, మామిడి రాము, పోలాకి షన్ముఖరావు,టెక్కలి నియోజకవర్గ రైతు కమిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల విజేతలు

మందస, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మందస మండలంలో గల చిన్న బాహడపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 10వ తరగతి జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో అదే మండలానికి చెందిన పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాల టీం ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సిరిపురం ఉన్నత పాఠశాల పేరును జిల్లా నలుమూలల వ్యాపింపజేయడంలో పాఠశాల హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు కృషి చేస్తున్నారని, ఆ పాఠశాల సిబ్బంది అనునిత్యం విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లే విధంగా బోధనా పద్ధతులు ఉంటున్నాయని పలువురు అభినందిస్తున్నారు.

## కళా క్రియేషన్స్ ఆధ్వర్యంలో అక్కినేనికి ఘన నివాళులు



రాజాం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావు జన్మదినం పురస్కరించుకుని రాజాంలో కళా క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కళా క్రియేషన్స్ అధ్యక్షులు కొత్త సాయి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు సినీ రంగంతో పాటు ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తృప్తి రిసార్ట్స్ అధినేత మురళీ మాస్టారు, అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘ అధ్యక్షులు సూర్యం మాస్టారు, చైతన్యకుమార్, నీలకంఠేశ్వరయాదవ్, సీతారామ థియేటర్ మేనేజర్ పాలవలస రమేష్, కళాకారులు పెంచికి గౌరీశ్వరరావు, వెంకటనాయుడు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

వంగర, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం చాలా సంతోషంగా ఉందని విజయనగరం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నంనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్రమోడీ మహిళా పక్షపాతి అని వారన్నారు. ఎన్నో దశాబ్దాల మహిళల కలలను నరేంద్రమోడీ సాకారం చేశారని కొనియాడారు. బుధవారం వంగరలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మోడీ పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా నాయకుడని వారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో మహిళలు రాజకీయంగా చట్టసభల్లో తమ వాణిని వినిపించే అవకాశం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా వంగరలో మహిళలతో కలిసి స్వీట్స్ పంచుకున్నారు. వంగర మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన తవిటినాయుడు మరియు రేగిడి మండల పార్టీ అధ్యక్షుడు వియ్యాప లక్ష్మీనాయుడులు పాల్గొన్నారు.



## అన్న సమారాధన

వంగర, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మండలంలో మెట్టమగ్గూరు, పట్టువర్ధనం గ్రామాల్లో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో గల వినాయక నిమజ్జనోత్సవానికి ముందుగా గ్రామాల్లో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుండడం ఆనవాయితీ. ప్రతి ఏడాది కూడా ఈ విధంగానే ఈ రెండు గ్రామాల్లోనే కాకుండా మండలంలో అనేక గ్రామాల్లో అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహిస్తుంటారు. దీంట్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం అన్నసంతర్పణ పెట్టారు. మెట్టమగ్గూరు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో మెట్టమగ్గూరు, ఓనేగ్రహారం, ఓనే మగ్గూరు గ్రామాల నుంచి సుమారు 2వేల మంది జనాలు భోజనాలు చేసినట్లు అంచనా. అంతే కాకుండా పట్టువర్ధనం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు.

21-9Pg10:Layout 1 1/1/02 6:40 AM Page 1






# వన్డే బౌలర్ నంబర్‌వన్ మహ్మద్ సిరాజ్

**న్యూఢిల్లీ:** హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంకతో జరిగిన ఆసియాకప్ ఫైనల్‌లో 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసిన సిరాజ్ ఏకంగా ఎనిమిదిస్థానాలు ఎగబాకాడు. ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు కూల్చిన సిరాజ్ శ్రీలంకను 50 పరుగులకే ఆలౌట్‌చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఆసియాకప్‌లో 12.2 సగటుతో 10 వికెట్లు తీసిన సిరాజ్ ఈ ఏడాదిమార్చి తర్వాత మళ్లీ నంబర్‌వన్ పొజిషన్‌కు చేరాడు. ఈక్రమంలో జోష్ హేజిల్‌వుడ్, ట్రెంట్‌బౌల్ట్, రషీద్‌ఖాన్,మిచెల్‌స్టార్క్ తదితర బౌలర్లను సిరాజ్ వెనక్కినెట్టేసాడు. ఆఫ్ఘన్ స్పిన్ ద్వయం ముజీబుర్‌రహ్మాన్, రషీద్‌ఖాన్ నాలుగు ఐదు స్థానాలకు చేరారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్‌మహారాజ్ ఏకంగా పది స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరాడు. ఆసీస్‌తోజరిగిన ఐదో వన్డేలో 33 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసిన కేశవ్ 16.87 సగటున 4.07 ఎకానమితో ఐదు వన్డేల సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసాడు. భారత స్పిన్నర్ కల్దీప్ యాదవ్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ పరంగాచూస్తే ఆసీస్‌తోజరిగిన నాలుగో వన్డేలో విధ్వంసం సృష్టించిన హెన్రిచ్‌క్లాసెన్ 20స్థానాలు ఎగబాకి తొమ్మిదోర్యాంకుసాధించాడు. 209.674 స్ట్రైక్‌రేట్‌తో 174 పరుగులుచేసిన క్లాసెన్ తొమ్మిదోర్యాంకుకు చేరడంతో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ తొమ్మిదినుంచి పదోస్థానానికి పడిపోయాడు. మరోవైపు విరాట్‌కోహ్లీ 8వ స్థానంలోనిలిచాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో 2776 పరుగులుచేసిన ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ వన్డే కెరీర్‌లో అత్యుత్తమంగా ఆడి 13వ స్థానానికి చేరాడు. గతంలోమలాన్ 3576 రోజులపాటు టి20 ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు.

# ఆసీస్‌తో తొలివన్డేకు సిద్ధం అవుతున్న టీమిండియా




**మొహాలి:** ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాతో 3 వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. శుక్రవారం జరిగే తొలి వన్డేలో ఇరుజట్లు పోటీపడుతున్నాయి. 3వన్డేల సిరీస్ ప్రపంచకప్‌కు ముందు తమకు సన్నాహక సిరీస్‌గా ఉపకరిస్తుందని ఇరుదేశాల జట్లు భావిస్తున్నాయి. మెగా టోర్నీల నేపథ్యంలో తమ బలాబలాలు, బలహీనతలు తెలుసుకునేందుకు ఈసిరీస్ వేదిక అవుతుందని చెపుతున్నారు. తొలిరెండు మ్యాచ్‌లకు సీనియర్లకు విశ్రాంతినిచ్చిన బిసిసిఐ మూడో మ్యాచ్‌లో కొందరికి ప్లేస్ ఇచ్చారు. ఈ రెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ సారథిగా ఉన్నాడు. మూడో వన్డేతో మళ్లీ సీనియర్లు వస్తారు. తొలి వన్డేలో ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు బరిలోకి దిగే అవకాశం ఉంది. తుదిజట్టులో శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్ రుతురాజ్‌గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు ఉన్నారు. తొలిరెండు వన్డేలకు కెప్టెన్‌గా రాహుల్, జడేజా వైస్‌కెప్టెన్‌గాను, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, ఎస్‌కె యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, వాషింగ్టన్‌సుందర్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలుంటారు. బెంచ్ ఆటగాళ్లందరికీ తొలి రెండు వన్డేల్లో సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. నాలుగోస్థానంలో తిలక్‌వర్మ, ఐదోస్థానంలో కెఎల్‌రాహుల్, ఆరోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌లు వస్తారని అంచనా. ఏడోస్థానంలో జడేజా, స్పెషలిస్టు స్పిన్నర్‌గా అశ్విన్ వస్తారు పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్‌ఠాకూర్ రావచ్చు. షమీకి ఛాన్స్ ఇస్తే ఠాకూర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లుగా సిరాజ్,బుమ్రాలు బరిలోకి దిగుతారు.

# వన్డే వరల్డ్‌కప్‌కు అడిడాస్ జెర్సీ




**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియాలోప్రముఖ సింగర్ రాప్తార్‌పాడిన తీన్‌కాడ్రీమ్ అనేపాటతో విడియోను విడుదలచేసిన ప్రముఖ క్రీడా షూ కంపెనీ అడిడాస్ భారత్ జట్టుకు రూపొందించిన కొత్త జెర్సీని విడుదలచేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో కూడా అడిడాస్ కంపెనీ జెర్సీతోనే టీమిండియా బరిలోకి దిగింది. ఈక్రమంలో వచ్చేనెలలో ప్రారంభం అయ్యే వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ధరించే కొత్తజెర్సీని అడిడాస్ విడుదలచేసింది. భారత జట్టుకు అందుతున్న అద్భుతమైన మద్దతుకు ఈ పాట అద్దంపడుతోంది. మూడోసారి భారత్‌ప్రపంచకప్ గెలవాలని కోరుకుంటున్నారు. దీన్నిప్రతిబింబించేలా పాటను తీర్చిదిద్దారు. కొత్తజెర్సీపై ఎడమవైపు అశోకచక్రంపైన రెండు నక్షత్రాలుమాత్రమే ఉండనున్నాయి. మామూలుజెర్సీపైమూడు నక్షత్రాలు ఉంటాయి. ఎందుకంటే భారత్ రెండు వన్డే వరల్డ్‌కప్‌లు, టి20 వరల్డ్‌కప్ నెగ్గిందనడానికి ఇవే నిదర్శనం. వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న నేపథ్యంలో టీమిండియా నెగ్గిన రెండు వరల్డ్‌కప్‌లకు గుర్తుగా కేవలం రెండునక్షత్రాలే ఉన్నాయి. భుజాలపై త్రివర్ణాలతోకూడిన ఈ జెర్సీకి పాటకూడా అదిరేలా సెట్ అయిందని ఫ్యాన్స్ చెపుతున్నారు.

# పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చిన జోరూట్

**లండన్:** వన్డే వరల్డ్‌కప్ మరో రెండువారాల్లోప్రారంభం అవుతున్న వేళ ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ మాజీ కెప్టెన్ జోరూట్ ఆసక్తికరమైన నిర్ణయాన్ని ప్రకటించాడుప. తనను జట్టులోకి ఎంపికచేయకపోయినా పట్టుబట్టిమరీ చోటుసాధించాడు. తనకు మ్యాచ్‌ప్రాక్టీస్ కావాలంటూ పంతం నెగ్గించుకున్నాడు. వన్డేవరల్డ్‌కప్‌కు ముందు ఇంగ్లండ్ ఐర్లాంట్ జట్లు మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్ ఆడుతున్నాయి. ఐర్లాండ్ జట్టు ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరింది. బుధ, గురువారాలతోపాటు ఈనెల 26వ తేదీల్లో ఈ మ్యాచ్‌లుంటాయి. ఇందుకోసం ఎంపికచేసిన జట్టులోజోరూట్‌లేడు. కానీ వన్డే వరల్డ్‌కప్‌జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కొన్నిరోజులుగా ఫామ్‌లేక ఇబ్బందులు పడుతున్న రూట్ తాను ఐర్లాండ్‌సిరీస్‌లో తొలి వన్డేలో ఆడతానని బోర్డుకు చెప్పాడు. ఈమ్యాచ్ తాను ఫామ్‌లోకి వచ్చేందుకు ఉపయోగించుకుంటానని చెప్పాడు. పట్టుబట్టి తనను ఐర్లాండ్‌తో ఆడేజట్టులో భాగంచేయాలని డిమాండ్‌చేసాడు. దీనితో ఆతడి డిమాండ్‌ను అర్థంచేసుకున్న ఈసీబీ ఆతడిని ఐర్లాండ్‌తో తొలివన్డే జట్టులోసభ్యుడిగా చేర్చింది. రూట్ తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు ఈమ్యాచ్ ఉపయోగపడుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకుంది. కీలకమైన మెగా టోర్నీకి ముందు ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి ఇవ్వాలనే వన్డే వరల్డ్‌కప్‌జట్టుసభ్యులు పలువురసీనియర్లను ఐర్లాండ్ సిరీస్‌కు పక్కనపెట్టింది. కానీ రూట్‌మాత్రం పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్‌లో జోరూట్ దారుణంగా విఫలం అయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 39 పరుగులేచేసాడు. దీనితో ఐర్లాండ్ సిరీస్‌తో మళ్లీ ఫామ్ అందుకోవాలన్న లక్ష్యంతోనే పట్టుబట్టి మరీ ఎంపికచేయించుకున్నట్లు తెలుస్తోంది.




# షాదాబ్ వ్యాఖ్యలు తెచ్చిన తంటా

## వన్డే వరల్డ్‌కప్‌లో స్థానం కోల్పోయిన క్రికెటర్

**కరాచి:** ఆసియాకప్‌ఫైనల్‌కు చేరకుండానే ఇంటిదారిపట్టినప్పటినుంచి పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరచూ వార్తల్లోకి వస్తోంది. ఆటగాళ్లమధ్య ఘర్షణలు, మాజీల విమర్శలు, నెటిజన్ల వ్యాఖ్యలతో జట్టు అట్టుడికిపోతోంది. కీలకప్లేయర్లకు గాయాలు కావడంకూడా జట్టును కలవరపెడుతోంది. అన్నింటికంటే ఆజట్టు వైస్‌కెప్టెన్ షాదాబ్‌ఖాన్‌చేసిన వ్యాఖ్యలు పాకిస్థాన్‌క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలే వన్డే జట్టులో స్థానం కోల్పోయేలా చేసాయి. వాగుడు కట్టిపెట్టాలని ఆతని ఫ్యాన్స్‌కూడా ఆతనికి వార్నింగ్ ఇస్తున్నారు. జట్టు వైస్ షాదాబద్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదంగా ఉన్నాయి. ఇటీవలే ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాకిస్థాన్‌డ్రెస్సింగ్‌రూమ్‌లో కెప్టెన్ బాబర్ స్టార్‌ప్లేయర్ షహీన్‌షా ఆఫ్రిది మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్లప్రదర్శనపై బాబర్ నిరాశ వ్యక్తంచేసాడని ఆజాబితాలో షాదాబ్‌కూడా ఉన్నట్లు తేలింది. దీనిపై షాదాబ్ స్పందిస్తూ మైదానంలో మేం బాబర్ కెప్టెన్సీని పెద్దగా ఎంజాయ్‌చేయలేం. మైదానంలోకి దిగితేచాలు ఆతడు పూర్తిగా మారిపోతాడు. మ్యాచ్ అయ్యేంతవరకూ అదేమూడ్‌లో ఉంటాడు. కానీ మైదానం బయట మాత్రం చాలా సరదా మణిసి అన్నాడు. ఆతడితో భలే సరదాగా ఉంటుందని అన్నాడు. ఈ వ్యాఖ్యలు క్రికెట్‌బోర్డువరకూ వెళ్లాయి. చీఫ్‌సెలక్టర్ ఇంజమామ్ ఉల్‌హక్‌ను కలిసాడు. ఇద్దరు వన్డేవరల్డ్‌కప్‌పై చర్చించారని సమాచారం. దీనితో షాదాబ్‌ఖాన్‌ను జట్టునుంచి తప్పించారు. ఆతని స్థానంలో యువ స్పిన్నర్ అగ్రర్ అహ్మద్‌ను తీసుకోవాలనినిర్ణయించారు. యువలెగ్‌స్పిన్నర్ గత ఏడాదే అబ్రర్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. ఆరు టెస్టుమ్యాచ్‌లు ఆడి 38 వికెట్లు తీసాడుప. దీనితో షాదాబ్‌కంటే అబ్రార్‌ను తీసుకోడం మేలన్న ఆలోచనలో బాబర్ ఆజమ్, సెలక్షన్‌కమిటీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# డబ్బుల్లేక ఇబ్బందిపడుతున్న నంబర్‌వన్ టెన్నిస్ స్టార్!

**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రీడాకారులకు ఆదరణ పెరుగుతున్నది. ఆర్థికంగా అండ లభిస్తుండటంతో రాణిస్తున్నారు. కానీ ప్రతిభ ఉన్నా పైకిరాలేని వారుకూడా ఉన్నారు. వీరిలో భారత్ నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ సమిత్ నగాల్ కూడా ఒకడు. జర్మనీలోనినాన్సెల్ టెన్నిస్ అకాడమీలో కొంతకాలంగడా శిక్షణ పొందుతున్నాడు. అక్కడ ఉండేందుకు కూడా డబ్బులు లేక ఇబ్బందిపడ్డాడు. మిత్రుల సాయంతో తన ఆటగాడి తప్పకుండా జాగ్రత్తపడి ఆ తర్వాత డబ్బులు సర్దుకుని జర్మనీలో తన శిక్షణ కొనసాగించాడు. ఏటీపీ టూర్ వెళ్లేందుకు ఒక్కకోచ్‌తోనే వెళ్లినా ఏడాదికి రూ.80 లక్షలనుంచి రూ.కోటివరకూ ఖర్చు అవుతోందని సుమిత్ చెప్పాడు.



దీనితో తనకు టోర్నమెంట్లలో వస్తున్న డబ్బులు మొత్తం ఖర్చయ్యాయని అన్నాడు. ప్రస్తుతం తన బ్యాంక్‌ఖాతాలో కేవలం 80వేలుమాత్రమే ఉన్నాయని వాపోయాడు. ఏడాది ఆరంభంలో ఉన్నట్లే 900యూరోలు ఉన్నాయి. కొందరుసాయంచేస్తున్నారు. మహా టెన్నిస్ ఫౌండేషన్‌తోప్రశాంత్ సుతర్ నాకు కొండంత అండగా ఉన్నారు. ఐఒసిఎల్‌నుంచి జీతం వస్తోంది. కానీ బడా స్పాన్సర్ ఎవ్వరూ లేరన్నాడు. సుమిత్ వాడే టెన్నిస్ రాకెట్, షూలు ఇతర వస్తువులు యానెక్స్,యాసిక్స్ కంపెనీలు ఇస్తాయి. సుమిత్ ఈ ఏడాది 24 టోర్నమెంట్లలో ఆడాడు. భారత్‌నుంచి గ్రాండ్‌స్లామ్స్ ఆడుతున్న ఏకైక సింగిల్స్ ప్లేయర్. తాజాగాయుఎస్ ఓపెన్ తొలిరౌండ్‌లోఓ డిన ఆతనికి 22వేల డాలర్ల ప్రైజ్‌మనీ వచ్చింది. భారత్‌లోనంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్‌గా ఉన్నా నాకు ఎలాంటి మద్దతు రావడంలేదనిపిస్తోందని, గ్రాండ్‌స్లామ్స్‌కు క్వాలిఫై అవుతున్న ఒకే ఒక్కప్లేయర్‌ను కాబట్టి తనకు కొంత మద్దతు సహకారం అవసరమని అన్నాడు.

# వాణిజ్యం


# రూ.2.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..

**ముంబై, సెప్టెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ పతనాన్ని నమోదు చేశాయి. బ్యాంక్స్, ఫైనాన్షియల్స్, టెక్నాలజీ, మెటల్స్ అండ్ ఎనర్జీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ప్రారంభమైన తర్వాత ఇంట్రాడేలో మార్కెట్ సూచీల పతనం కొనసాగడంతో ఇన్వెస్టర్ల సంపద 2.60 లక్షల కోట్లు ఆవిరైంది. సెన్సెక్స్ 796 పాయింట్లు క్షీణించి 66,800 పాయింట్ల వద్ద నిలువగా, నిఫ్టీ కూడా 223 పాయింట్లు క్షీణించి 19,901 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ బ్యాంకు సూచి 539 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 87 పాయింట్ల మేర నష్టపోయాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు దిగజారాయి. దీనికి తోడు బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల షేర్లు సూచీలను కిందకు లాగిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. యుఎస్ ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈక్విటీల విక్రయానికి దిగటంతో ఒత్తిడి ఏర్పడింది. మార్కెట్లు ముగిసే సమయంలో ఎన్ఎస్ఇలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, ఐషర్ మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బిపిసిఎల్, డాక్టర్ రెడ్డీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరోమోటో కార్ప్, హెచ్‌సిఎఫ్‌సి లైఫ్, మారుతి సుజుకి, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్, విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, యుపిఎల్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు నష్టాలతో నిలిచాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.08 వద్ద నిలిచింది.




# 'ఆకాశ'కు పెరుగుతున్న సంక్షోభం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** గాల్లోకి ఎగిరి విజయవంతంగా ముందుకు సాగుతున్న బడ్జెట్ ఎయిర్‌లైన్ సంస్థ ఆకాశ ఎయిర్ సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో కొన్ని రూట్లలో విమాన సర్వీసుల రద్దుకు కూడా ప్లాన్‌చేస్తోంది. ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీ నేతృత్వంలో కొత్తగా ప్రారంభించిన ఆకాశ ఎయిర్ సంక్షోభంలో ఉంది. 43 మంది పైలట్ల రాజీనామాల తర్వాత మూసివేయవలసి ఉంటుందని ఎయిర్‌లైన్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. పైలట్ల ఆకస్మిక రాజీనామా కారణంగా క్యారియర్ సెప్టెంబర్‌లో రోజుకు 24 విమాన సర్వీసులను రద్దు చేయవలసి వచ్చిందని వెల్లడైంది. పైలట్లు ఫస్ట్ ఆఫీసర్ నోటీసు వ్యవధి 6




నెలలు, కెప్టెన్ యేడాది పాటించకుండా కంపెనీని వీడడం ఆకాశను సంక్షోభంలోకి నెట్టిందని కోర్టుకు వెల్లడించింది. దీనివల్ల అనేక విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని ఎయిర్‌లైన్ న్యాయవాది తెలిపారు. వీరందరూ ప్రత్యర్థి సంస్థల్లో పనిచేసేందుకు చేరినట్లు సమాచారం. ఈ చర్య అనైతికమైనదని కంపెనీ ఇతర ఆపరేటర్లకు లేఖలు కూడా పంపింది. రోజూ 120 విమాన సేవలను నడుపుతున్న ఆకాశ, రాజీనామాలు కొనసాగితే ఈ నెలలో మొత్తంగా 600-700 సర్వీసులను రద్దు చేయాలని భావిస్తోంది. గత నెలలో ఇదే సమస్యతో 700 విమానాలను రద్దు చేసింది. తప్పనిసరి నోటీసు వ్యవధి నిబంధనలను అమలు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)కి అధికారం ఇవ్వాలని ఎయిర్‌లైన్ కోర్టును అభ్యర్థించింది. అలాగే పైలట్‌లపై జరిమానా చర్యలు తీసుకోవాలని ఎయిర్‌లైన్ కోరుతున్నట్లు తెలిసింది. విమానాల రద్దు, గ్రౌండింగ్ కారణంగా ఆదాయ నష్టానికి పరిహారంగా సుమారు 22 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తోంది.

# పసిడి ధరలు పైపైకి

**ముంబై, సెప్టెంబరు 20:** అమెరికా ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పసిడి ధరలు రెండు నెలల గరిష్టానికి చేరాయి. ఈ సమయంలో బంగారం కొనాలా లేక మరికొంత కాలం ఆగాలా అనే ఆలోచనలో చాలా మంది భారతీయులు ఉన్నారు. ఈ భయాల మధ్య బుధవారం కూడా స్వల్పంగా పెరుగుదలను నమోదుచేశాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు ర్యాలీని కొనసాగించాయి. దీనికి ముందు వరుస పతనాన్ని కొనసాగించిన గోల్డ్ తాజాగా అంతర్జాతీయ ఒడుదుడుకులకు లోనవుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర చెన్నైలో రూ.55,500, ముంబైలో రూ.55,200, ఢిల్లీలో రూ.55,350, కోల్‌కతాలో రూ.55,200, కేరళలో 55,200 రూపాయలు, వడోదరలో 55,250 రూపాయలు, మంగళూరులో 55,200 రూపాయలు, నాసిక్‌లో 55,230 రూపాయలు, గురుగావ్‌లో 55,350 రూపాయల వద్ద ఉన్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర స్వల్పంగా పెరిగింది. బంగారం ధరలు ఫెడ్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న వేళ దేశంలో వివిధ నగరాల్లో పరిశీలిస్తే, చెన్నైలో 60,550 రూపాయలు, ముంబైలో 60,230 రూపాయలు, ఢిల్లీలో 60,370 రూపాయలు, కోల్‌కతాలో 60,230 రూపాయలు, బెంగళూరులో 60,220 రూపాయలు, కేరళలో 60,230 రూపాయలు. వడోదరలో 60,270 రూపాయలు, జైపూర్‌లో 60,370 రూపాయలు, కోయంబత్తూరులో 60,550 రూపాయలు, నాగ్‌పూర్‌లో 60,230రూపాయలు, నాసిక్‌లో 60,260 రూపాయలుగా రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,200గా ఉండగా, 24 క్యారెట్ల ధర 60,230 రూపాయలుగా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా 22 క్యారెట్ల ధర రూ.55,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,230గా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలు కేజీకి రూ.300 తగ్గి 78వేల రూపాయల వద్ద రిటైల్ విక్రయాలు జరుగుతున్నాయి.



# సిఎన్‌జి బైకులు రావాల్సిందే: బజాజ్ ఆటో ఎండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** దేశీయ వాహన రంగంలో సిఎన్‌జి కార్లు, ఆటోల వాటా క్రమంగా పెరుగుతున్నాయి. సాంప్రదాయ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాలపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో సిఎన్‌బి విభాగంలో బైకులు తీసుకురావాల్సిన అవసరం ఉందని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సిఎన్‌జితో నడిచే స్కూటర్లు, బైకులు ఎందుకు ఉండకూడదు. గత కొన్నాళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలను ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. అయితే భద్రత, ఛార్జింగ్, బ్యాటరీ సహా వివిధ రకాల సవాళ్లు ఈవీ విభాగంలో ఉన్నాయి. దానికి ప్రత్యామ్నాయంగా సిఎన్‌జి బైకులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నుంచి సహకారం




లభిస్తే బజాజ్ ఆటో సిఎన్‌బి బైకులను తీసుకొచ్చే అవకాశం ఉందని రాజీవ్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో సిఎన్‌జి వాహనాలపై ఉన్న జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని ఆయన కోరారు. ప్రస్తుతం బజాజ్‌కు సిఎన్‌జి త్రీ-వీలర్ విభాగంలో 70శాతం వాటా ఉంది. రాజీవ్ బజాజ్ ఆలోచనల ప్రకారం సిఎన్‌జి బైకులు మార్కెట్లోకి వస్తే ద్విచక్ర వాహన రంగంలో పెను మార్పులు ఉండే అవకాశం ఉందని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు.


# ఆర్‌ఆర్ కాబెల్ ప్రీమియం ట్రేడింగ్

**ముంబై, సెప్టెంబరు 20:** ఆర్‌ఆర్ కాబెల్ కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లోకి అడుగుపెట్టడంతో ఇన్వెస్టర్లు తొలిరోజే ధనవంతులుగా మారారు. ఆర్‌ఆర్ కాబెల్ షేర్లపై పందెం వేసిన ఇన్వెస్టర్ల నిరీక్షణ ఫలించింది. కంపెనీ షేరు బిఎస్ఇలో రూ.1,179 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.1,180 వద్ద విజయవంతమైన లిస్టింగ్ పూర్తియింది. కంపెనీ షేర్లను రూ.983-1035 ధరకు ఇన్వెస్టర్లకు విక్రయించింది. అయితే లిస్టింగ్ తర్వాత పెట్టుబడిదారులు ప్రాఫిట్ బుకింగ్ కోసం ప్రయత్నించారు. కంపెనీ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, మూడవ రోజున 18.69 రెట్లు నమోదైంది. ఐపిఒకు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.585.62 కోట్ల స్పందన లభించింది. ఈ నెల 12న తెరవబడిన ఐపిఒ ఇష్యూ ముగిసిన రెండు రోజుల్లోనే ఎక్చేంజీల్లో అడుగుపెట్టిన తొలి కంపెనీగా నిలిచింది. యాంకర్ ఇన్వెస్టర్ల లాక్-ఇన్ పీరియడ్ ఫిబ్రవరి 1, 2023 వరకు ఉంది. కంపెనీ ఐపిఒలో లాట్ 14 షేర్లతో రూ.14,490 ధరగా నిర్ణయించింది. ఒక్కలాట్ అలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కరోజులోపే రూ.2వేల వరకు లాభం వచ్చింది. కంపెనీకి ప్రస్తుతం హావెల్స్ ఇండియా లిమిటెడ్, పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్, ఇ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ప్రత్యర్థి కంపెనీలుగా మార్కెట్లో ఉన్నాయి.




# భారత్ స్టాక్స్‌లో కెనడా భారీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 20:** ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాలు గ్లోబలైజేషన్ కారణంగా ఒకదానితో మరొకటి ఏదో ఒక రూపంలో ఆధారపడి ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడులు కూడా పెడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాద నేత హత్యతో ఇండియాకు సంబంధం ఉందంటూ ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇది కాస్త దౌత్య అధికారులను వెనక్కి పంపటం వరకూ వెళ్లింది. అయితే ఈ ఉద్రిక్తతలు పెట్టుబడులపై కూడా ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. కెనడియన్ పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ (సిపిపిఐబి) ఇండియాలో దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను కలిగి ఉంది. అనేక లిస్టెడ్, అన్‌లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే.



కెనడా పెన్షన్ ఫండ్ లాజిస్టిక్స్ స్టార్టప్ కంపెనీ ఢిల్లీవెరీలో 6 శాతం వాటాను కలిగి ఉంది. దీని పెట్టుబడి విలువ దాదాపు రూ.1,878 కోట్లుగా ఉంది. అలాగే ప్రైవేటు బ్యాంకింగ్ కంపెనీ కోటక్ మహీంద్రాలో 1.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 2.68 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. దీని ప్రస్తుత విలువ రూ.9,582 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటోలో రూ.2,078 కోట్ల విలువైన 2.37 శాతం వాటాను పెన్షన్ ఫండ్ కలిగి ఉంది. అలాగే దేశంలో విప్లవాత్మక పేమెంట్స్ ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లలో కెనడా పెన్షన్ ఫండ్ కూడా ఒకటి. కంపెనీలో ప్రస్తుతం 1.76 శాతం వాటాతో రూ.973 కోట్ల పెట్టుబడి కలిగి ఉంది. ఇక ఇండస్ టవర్స్ కంపెనీలో 1,085 కోట్ల రూపాయల విలువైన 2.18 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. చివరగా ఆన్‌లైన్ బ్యూటీ రిటైలర్ నైకాలో యాంకర్ ఇన్వెస్టర్‌గా 625 కోట్ల రూపాయల విలువైన వాటాలను హోల్డ్ చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.